RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

తెలంగాణ తల్లి

కరీంనగర్ | సపుటి:17 | సంచిక:71 | ఎడిటర్. బూర్ల. వెంకన్న | శుక్రవారం,జూన్27,2025 | పేజీలు:12 వెల: రూ.5/-

ఘోర రోడ్డు ప్రమాదం ఎస్సై, కానిస్టేబుల్ మృతి 2

వివరాలకు
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 8919586239

## ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మహిళా మావోల మృతి

**రాయ్‌పూర్, జూన్ 26 తెలంగాణ పత్రిక :** ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణపుర్ జిల్లాలో మావోయిస్టులు, భద్రతా దళాలకు మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఘటనలో ఇద్దరు మహిళా మావోయిస్టులు మృతి చెందారు. మావోయిస్టుల మాడ్ డివిజన్ సీనియర్ కేడర్ అబూజ్‌మడ్ అడవుల్లో ఉన్నారన్న సమాచారంతో డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ (డీఆర్జీ) నారాయణపుర్, కొండగావ్ ఎస్టీఎఫ్(స్టేట్ టాస్క్ ఫోర్స్) సంయుక్తంగా ఈ ఆపరేషన్‌ను చేపట్టాయి. బుధవారం సాయంత్రం నుంచి జరుగుతున్న ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మహిళా మావోయిస్టుల మృతదేహాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఒక ఇన్సాస్ రైఫిల్, ఆయుధంతో పాటు వైద్య పరికరాలు, ఇతర సామగ్రిని బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ప్రస్తుతం ఆ ప్రాంతంలో సెర్చింగ్ ఆపరేషన్ కొనసాగుతున్నట్లు పోలీసు ఉన్నతాధికారులు వెల్లడించారు.

## మాదక ద్రవ్యాలు లేని సమాజం కోసం కృషి

- యువతను ఆరోగ్యంగా ఉజ్వల భవిష్యత్ దిశగా నడిపించాలి
- డ్రగ్ ఫ్రీ తెలంగాణ సంకల్పానికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలి
- అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా సీఎం పిలుపు



**హైదరాబాద్,జూన్ 26 తెలంగాణ పత్రిక :** మాదక ద్రవ్య రహిత సురక్షితమైన సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. యువతను ఆరోగ్యకరమైన ఉజ్వల భవిష్యత్తు వైపు నడిపించడమే లక్ష్యంగా కలిసి పని చేద్దామని అన్నారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సిఎం పాల్గొన్నారు. డ్రగ్ ఫ్రీ తెలంగాణ సంకల్పానికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని సీఎం రేవంత్ విజ్ఞప్తి చేశారు. శిల్పకళా వేదికలో యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఆధ్వర్యంలో జరుగుతున్న అంతర్జాతీయ యాంటీ డ్రగ్ , ఇల్లీగల్ ట్రాఫికింగ్ డే అవగాహన కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సినీ నటులు రామ్ చరణ్, విజయ దేవరకొండ , నిర్మాత దిల్ రాజ్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, చేవెళ్ల బీజేపీ ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి, పోలీస్ ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి పలు రకాల స్టాళ్లను పరిశీలించారు. తెలంగాణను డ్రగ్స్ లేని రాష్ట్రంగా మార్చడానికి అందరూ కృషి చేయాలని ఎఫ్‌డీసీ ఛైర్మన్, సినీ నిర్మాత దిల్‌రాజు పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ మధ్యే మలయాళ చిత్ర పరిశ్రమలో ఓ నిర్ణయం తీసుకున్నారు. అక్కడ ఎవరైనా డ్రగ్స్ తీసుకున్నట్లు నిర్ధరణ అయితే, ఇండస్ట్రీ నుంచి బహిష్కరిస్తారు. అలాగే తెలంగాణ ఎఫ్‌డీసీ, తెలుగు చిత్ర పరిశ్రమ తరపున కోరుకునేది ఒక్కటే. అలాంటిది ఇక్కడ జరిగిందని

➤ మిగతా 2వ పేజీలో..

## నగరంలో ఆషాడ బోనాల సందడి

### గోల్కొండలో తొలిబోనం సమర్పించిన కవిత



**హైదరాబాద్, జూన్ 26 :** ఆషాఢ మాసం బోనాలు భాగ్యనగరంలో ప్రారంభమయ్యాయి. చారిత్రాత్మక గోల్కొండ కోటపై వెలిసిన జగదాంబిక ఎల్లమ్మ ఆలయంలో తొలి బోనంతో బోనాల సందడి ప్రారంభమైంది. తెలంగాణ సంస్కృతికి, అస్తిత్వానికి ప్రతీకగా నిలిచే బోనాల పండుగ సందర్భంగా నగరంలో సందడి మొదలయ్యింది. ఈ క్రమంలో గోల్కొండ జగదాంబిక మహంకాళి, ఎల్లమ్మ తల్లికి తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత బోనం సమర్పించారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండేలా దీవించాలని అమ్మవారిని ప్రార్థించినట్లు కవిత పేర్కొన్నారు.

## 29న బోర్డును ఆవిష్కరించనున్న హోంమంత్రి అమిత్ షా

### నిజామాబాద్ పర్యటనలో కిషన్ రెడ్డి వెల్లడి



**నిజామాబాద్, జూన్26 తెలంగాణ పత్రిక :** నిజామాబాద్ ప్రాంత రైతులకు పసుపు బోర్డు బహుమతి అని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. నిజామాబాద్‌లో పర్యటిస్తున్న ఆయన.. మీడియా సమావేశంలో మాట్లాడారు. పసుపు బోర్డు కార్యాలయాన్ని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రారంభిస్తారని చెప్పారు. ప్రారంభోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే ఫోన్‌ట్యాపింగ్ కేసును సీబీఐతో దర్యాప్తు చేయించాలని డిమాండ్ చేశారు. పసుపు బోర్డు ఏర్పాటు నిజామాబాద్ ప్రజలు గర్వించాల్సిన సమయం అని బిజెపి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పసుపు బోర్డు లోగోను ఆవిష్కరించారు. 29న పసుపు బోర్డు ఆఫీస్ ను హోం మంత్రి అమిత్ షా ప్రారంభిస్తారని, పలు రాష్ట్రాలు కోరినా కేంద్రం నిజామాబాద్ కే బోర్డు కేటాయించిందని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ పై సిబిఐతో విచారణ జరిపించాలని, ట్యాపింగ్ చేసింది పోలీసులే కాబట్టి సిబిఐ కి అప్పగించాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ తో సిఎం రేవంత్ రెడ్డి కుమ్మక్కు కాలేదని నిరూపించుకోవాలని సవాల్ విసిరారు. పోలీసులపై పోలీసులే దర్యాప్తు జరిపే పరిస్థితి వచ్చిందని కిషన్ రెడ్డి విమర్శించారు. ఈ సందర్భంగా అమిత్ షా రాక సందర్భంగా ఏర్పాట్లను పరిశీలించారు. ఎంపి ధర్మపురి అర్వింద్, స్థానిక నేతలతో కలసి ఏర్పాట్లను పరిశీలించారు. పలు సూచనలు చేశారు.

## మరోమూడేళ్లు సీఎం రేవంత్ రెడ్డే

- ఆ తరవాత ఛాన్స్ కోసం నేను ప్రయత్నిస్తా
- టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు



**హైదరాబాద్, జూన్26 తెలంగాణ పత్రిక :** మరోమూడేళ్లు రేవంత్‌రెడ్డే సీఎంగా ఉంటారని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ సీఎం పదవిపై టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. వచ్చే ఐదేళ్లు మళ్లీ ముఖ్యమంత్రి కావడానికి రేవంత్‌రెడ్డి ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. తొమ్మిదేళ్ల తర్వాత సీఎం కావడానికి తాను ప్రయత్నం చేస్తానని తెలిపారు. రేవంత్‌రెడ్డి సీఎంగా దిగిపోయాక తాను ముఖ్యమంత్రిని కావడానికి ప్రయత్నం చేస్తానని అన్నారు. ఆ క్రమంలో తన అప్లికేషన్ ప్రజల దగ్గర పెడుతానని చెప్పుకొచ్చారు. గురువారం గాంధీభవన్‌లో జగ్గారెడ్డి మీడియాతో మాట్లాడారు. ఇకపోతే బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకి జగ్గారెడ్డి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. కవిత ప్రతి విషయాన్ని రాద్ధాంతం చేస్తోందని మండిపడ్డారు. కవిత

➤ మిగతా 2వ పేజీలో..

## తెలంగాణ ఉద్యోగులలకు శుభవార్త

- రూ.180.38 కోట్ల మెడికల్ రియంబర్స్‌మెంట్ విడుదల
- దాదాపు 26,519 మంది ఉద్యోగులు, పెన్షనర్లకు ఊరట

**హైదరాబాద్, జూన్26 తెలంగాణ పత్రిక :** తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు భారీ ఊరట లభించింది. గత ప్రభుత్వ హయాంలో పెండింగ్‌గా ఉన్న మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లులను ప్రస్తుత ప్రభుత్వం క్లియర్ చేసింది. మొత్తంగా రూ. 180.38 కోట్ల బిల్లులు విడుదల చేయడం ద్వారా దాదాపు 26,519 మంది ఉద్యోగులు, పెన్షనర్లకు ఊపిరి పీల్చుకునే అవకాశం లభించింది. డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క ఈ నిర్ణయాన్ని తీసుకున్నారు. ప్రభుత్వంపై భారీ ఆర్థిక భారం ఉన్నప్పటికీ, సంక్షేమ పథకాల అమలు కొనసాగుతుండగానే, ఉద్యోగుల ఆరోగ్య ఖర్చులకు సంబంధించిన బిల్లులను ప్రాధాన్యతతో పరిష్కరించారు. 2023 మార్చి 4 నుండి 2025 జూన్ 20 వరకు పెండింగ్‌లో ఉన్న మెడికల్ బిల్లులను సమగ్రంగా పరిశీలించి ఈ మొత్తాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఉద్యోగ సంఘాలు, పింఛన్ హక్కుదారులు ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని అభినందించాయి. ప్రభుత్వ నిబద్ధతను ఈ చర్య ప్రతిబింబించిందని

➤ మిగతా 2వ పేజీలో..

## 345 గుర్తింపులేని రాజకీయ పార్టీలపై అనర్హత

### ఎన్నికల సంఘం సంచలన నిర్ణయం

**న్యూఢిల్లీ,జూన్ 26 తెలంగాణ పత్రిక :** రాజకీయ పార్టీగా నమోదై ఎన్నికల్లో పోటీ చేయని రాజకీయ పార్టీలపై ఎన్నికల సంఘం కొరడా ఝుళిపించింది. 2019 నుంచి ఇప్పటి వరకు గడిచిన ఆరేళ్లలో ఒక్క ఎన్నికల్లోనూ పోటీ చేయని 345 గుర్తింపులేని నమోదిత రాజకీయ పార్టీలను గుర్తించి వాటిని డీలిస్ట్ చేసే పక్రియను ప్రారంభించింది. ఆయా పార్టీల కార్యాలయాలు కూడా ఎక్కడా లేవని ఈసీ గుర్తించి ఈ నిర్ణయం తీసుకుంది. ఈ జాబితాలో వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన పార్టీలు ఉన్నాయని ఈసీ పేర్కొంది. ఎన్నికల సంఘం వద్ద సుమారు 2800కి పైగా గుర్తింపులేని నమోదిత రాజకీయ పార్టీలు ఉన్నాయి. సాధారణంగా ఒక పార్టీ గుర్తింపు పొందాలంటే సాధారణ ఎన్నికల్లో కనీసం 6? ఓట్లను లేదా నిర్దిష్ట సంఖ్యలో సీట్లను గెలుచుకోవాలి. మిగిలిన పార్టీలను నమోదిత గుర్తింపులేని పార్టీలుగానే పరిగణిస్తారు.

## షాంఘై సదస్సులో రాజ్‌నాథ్ సంచలన నిర్ణయం

- పహల్గామ్ ప్రస్తావన లేకపోవడంపై నిరసన
- జాయింట్ డాక్యుమెంట్‌పై సంతకానికి నిరాకరణ



**బీజింగ్,జూన్ 26 తెలంగాణ పత్రిక :** చైనా పర్యటనలో ఉన్న భారత రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ షాంఘై సహకార సంస్థ సదస్సులో సంచలన నిర్ణయం తీసుకున్నారు. ద్వైపాక్షిక ఒప్పందపై సంతకాన్ని తిరస్కరించారు. షాంఘై సమావేశంలో పహల్గాం ఉగ్రదాడి, సీమాంతర ఉగ్రవాదం గురించి ఆయన కీలక ప్రసంగం చేశారు. సమావేశం అనంతరం దీనిపై జాయింట్ డాక్యుమెంట్‌ను సిద్ధం చేశారు. అయితే, అందులో పహల్గాం ప్రస్తావన లేకపోవడంతో ఆ పత్రంపై సంతకం చేసేందుకు రాజ్‌నాథ్ నిరాకరించారు. దీంతో సంయుక్త ప్రకటనను రద్దు చేయాల్సి వచ్చింది. చైనాలోని క్వింగ్డావోలో షాంఘై సహకార సంస్థ సభ్య దేశాల రక్షణ మంత్రిత్వస్థాయి సదస్సు నిర్వహించారు. ఇందులో భారత్, చైనా, పాకిస్థాన్‌తో పాటు 10 సభ్య దేశాల రక్షణ మంత్రులు పాల్గొన్నారు. సదస్సు అనంతరం రూపొందించిన జాయింట్ డాక్యుమెంట్.. ఉగ్రవాదంపై భారత కఠిన వైఖరిని సుస్పష్టంగా ప్రతిబింబించలేకపోయింది. అంతేగాక, ఈ ఏడాది ఏప్రిల్‌లో జమ్మూకశ్మీర్‌లో చోటుచేసుకున్న పహల్గాం ఉగ్రదాడి ఘటనను అందులో ప్రస్తావించలేదు.

➤ మిగతా 2వ పేజీలో..

## పార్లమెంట్ ఎప్పటికీ సుప్రీం కాదు

- దేశంలో ప్రజాస్వామ్యం అత్యుతన్నదమైనది
- భారత సుప్రీం ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయ్ వ్యాఖ్య

**ముంబై,జూన్ 26 తెలంగాణ పత్రిక :** భారత్‌లో రాజ్యాంగమే అత్యున్నతమైందని.. ప్రజాస్వామ్యంలోని మూడు విభాగాలు దాని కిందే పనిచేస్తాయని సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బి.ఆర్.గవాయ్ వ్యాఖ్యానించారు. అందరూ అనుకుంటున్నట్లు లేదా భావిస్తున్నట్లు పార్లమెంట్ సుప్రీం కాదన్నారు. ప్రజాస్వామ్యం ఛత్రం కింద పార్లమెంట్ ఒకటని అభిప్రాయపడ్డారు. బేసిక్ స్ట్రక్చర్ డాక్ట్రిన్‌పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఉద్దేశించి మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రాజ్యాంగాన్ని సవరించేందుకు పార్లమెంట్‌కు అధికారాలు ఉన్నాయి.

## పిల్లల వరకు చేరుతున్న డ్రగ్స్

- చాక్లెట్లు, బిస్కట్ల రూపంలో సరఫరా
- ఆందోళన వ్యక్తం చేసిన మంత్రి సీతక్క

**ములుగు,జూన్26 తెలంగాణ పత్రిక :** తెలంగాణలో డ్రగ్స్ వ్యసనం రోజురోజుకూ పెరిగిపోతున్న నేపథ్యంలో, నేషనల్ ఆంటీ డ్రగ్స్ డే సందర్భంగా అవగాహన కార్యక్రమాన్ని జిల్లా పోలీస్ శాఖ చేపట్టింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సీతక్క కీలక వ్యాఖ్యలు చేశారు. డ్రగ్స్ అనే వ్యాధి యువతను భయంకరంగా పీడిస్తోందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. 'ఇది ఒకప్పుడు విదేశాల్లో మాత్రమే వినిపించే సమస్య. ఇప్పుడు మాత్రం స్కూళ్ల దాకా ప్రవేశించింది. చాక్లెట్లు, బిస్కెట్లు రూపంలో పిల్లలకు చేరుతోంది. ఇది అత్యంత భయంకరమైన పరిస్థితి,' అని సీతక్క అన్నారు. డ్రగ్స్‌ను వ్యాపారంగా మార్చిన కొంతమంది, లాభాల కోసం సమాజాన్ని మత్తులోకి లాగుతున్నారన్నారు.

## ఘోర రోడ్డు ప్రమాదం ఎస్సై, కానిస్టేబుల్ మృతి

**కోదాడ:జూన్26( తెలంగాణ పత్రిక)**





కోదాడ దుర్గాపురం స్టేజి వద్ద ఘోర రోడ్డు ప్రమాదంలో అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు ఎస్సైఅశోక్ మృతి. గురువారం గంజాయి కేసుకు సంబంధించి నిందితుల కోసం కానిస్టేబుల్ లతో కారులో హైదరాబాద్ వెళ్తుండగా కోదాడ సమీపంలోని నేషనల్ హైవే దుర్గాపురం స్టేజి వద్ద తెల్లవారుజామున ఆగి ఉన్న లారీ ని కారు వెనుక నుంచి ఢీకొనడంతో ఎస్సై అశోక్, కానిస్టేబుల్ బ్లెస్సన్ జీవన్ అక్కడికక్కడే మృతి చెందగా వారితోపాటు గాయాలతో ఉన్న కానిస్టేబుల్ లను స్థానిక పోలీసులు కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కానిస్టేబుల్ స్వామి, డ్రైవర్ రమేష్ ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిపారు.

# మాదక ద్రవ్యాలు లేని సమాజం కోసం కృషి

**మొదటిపేజీ తరువాయి..** తెలిస్తే, వారిని ఇండస్ట్రీలో అడుగు పెట్టకుండా నిషేధించాలి. అప్పుడే సమాజానికి సందేశం వెళ్తుంది. ఎఫ్‌డీసీ తరఫున చిత్ర పరిశ్రమ పెద్దలతో మాట్లాడి తెలుగు సినిమాలోనూ పాటించేలా చేస్తాం. ఇది మన కర్తవ్యం. డ్రగ్స్ లేని రాష్ట్రంగా మార్చడానికి మనమంతా ప్రతిజ్ఞ చేయాలి' అని దిల్‌రాజు అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నటుడు విజయ్ దేవరకొండ మాట్లాడుతూ.. 'నేనో చిన్న ప్రపంచంలో బతుకుతా. బయట ఏం జరుగుతుందో పెద్దగా తెలియదు. నేను విశాఖ పోర్ట్‌లో షూటింగ్ చేస్తున్నప్పుడు యాంటీ డ్రగ్ క్యాంపెయిన్ గురించి బైట్ ఇవ్వమని ఓ పోలీస్ ఆఫీసర్ అడిగారు. గౌరవం కొద్దీ ఇచ్చాను. కానీ, ఇప్పుడు ఇంటర్నేషనల్ డే ఉందని తెలిసిన తర్వాత కొంతమంది పోలీస్ ఆఫీసర్‌లను కలిశా. వారు చెప్పిన విషయాలు విని, కచ్చితంగా దీనిపై మాట్లాడాలనిపించింది. దీనిని ఒక బాధ్యతగా తీసుకుంటున్నా. ఒక దేశాన్ని నాశనం చేయాలంటే యుద్ధం అవసరం లేదు. యువతకు డ్రగ్స్ అలవాటు చేస్తే చాలు. కొన్ని దేశాలు యువతకు మత్తు అలవాటు చేసి దేశ భవిష్యత్‌ను నాశనం చేయాలని అనుకుంటున్నారు. డ్రగ్స్ మన జీవితాల్ని నాశనం చేస్తాయి. ఒక్కసారి వాటికి అలవాటు పడితే కోలుకోవడం చాలా కష్టం. మీ స్నేహితులు డ్రగ్స్ అలవాటు చేస్తే వారికి దూరంగా ఉండాలి. మనమంతా ఆరోగ్యంగా ఉండాలి. వ్యాయామం చేయాలి. మన తల్లిదండ్రులు గౌరవంగా ఉండేలా చూడాలి. విజయం, డబ్బు, గౌరవం లేని పని చేయటం అనవసరం'అని చెప్పుకొచ్చారు. అనంతరం రామ్‌చరణ్ మాట్లాడుతూ.. 'మీ వయసులో ఉన్నప్పుడు అవగాహన కార్యక్రమాలకు స్కూల్ తరఫున వెళ్లేవాడిని. ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్న తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, ఆయన ప్రభుత్వానికి కృతజ్ఞతలు. గతంలో కొన్ని స్కూల్స్ బయట డ్రగ్స్ అమ్ముతున్నారని తెలిసి బాధేసింది. అప్పుడు నేను తండ్రిని కాదు. ఇప్పుడు నేనూ ఒక తండ్రిని. ఒక విజయవంతమైన సినిమా చేసినప్పుడు ఎంతో గర్వంగా ఉంటుంది. పరీక్షల్లో ఎక్కువ మార్కులు తెచ్చుకుంటే గొప్పగా ఉంటుంది. స్నేహితులతో కలిసి సాయంత్రం ఆడుతుంటే ఎంతో ఉత్సాహంగా ఉంటుంది. రోజూ వ్యాయామం చేస్తూ నచ్చిన పని చేసుకుంటూ, కుటుంబంతో హ్యాపీగా ఉండండి. మన కుటుంబంతో మొదలు పెట్టి స్కూల్, సమాజం బాగుచేసుకుందాం. ఈ విషయంలో పోలీస్‌శాఖ కృషిని ప్రశంసిస్తున్నా. ప్రతి ఒక్కరూ ఒక్కో సైనికుడిలా మారదాం.. డ్రగ్స్‌ను నిర్మూలిద్దాం' అని అన్నారు.

## అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం

**- పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఆధ్వర్యంలో ర్యాలీ, అవగాహనా కార్యక్రమం**




**కరీంనగర్ టౌన్,జూన్ 26(తెలంగాణ పత్రిక)** అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని (ప్రపంచ మాదకద్రవ్యాల దినోత్సవం) పురస్కరించుకుని, కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఆధ్వర్యంలో ఈరోజు 2 కిలోమీటర్ల మేర ర్యాలీని నిర్వహించారు. మాదకద్రవ్యాల వినియోగానికి వ్యతిరేకంగా ప్రజల్లో అవగాహన కల్పించడమే ఈ ర్యాలీ ముఖ్య ఉద్దేశ్యం మని,ఈ ర్యాలీని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి జెండా ఊపి ప్రారంభించగా, కరీంనగర్ కలెక్టరేట్ నుండి ప్రారంభమై, ప్రతిమ మల్టీప్లెక్స్ జంక్షన్ నుండి తెలంగాణ చౌక్ మీదుగా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లోని పరేడ్ గ్రౌండ్ వద్ద ముగిసింది. ఈ ర్యాలీలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, మున్సిపల్ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా ఉన్నత అధికారులు, వివిధ కళాశాలల విద్యార్థులు,ఎన్‌సిసి క్యాడెట్లు, పోలీసులు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

ర్యాలీ అనంతరం, కమిషనరేట్ కేంద్రంలోని అస్త్ర కన్వెన్షన్ సెంటర్ నందు "సే నో టు డ్రగ్ – సే ఎస్ టు లైఫ్" అనే నినాదంతో ఒక అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ, ముఖ్యంగా యువత, విద్యార్థులలో మాదకద్రవ్య దుర్వినియోగానికి వ్యతిరేకంగా సందేశాన్ని వ్యాప్తి చేయడానికి, పోరాడటానికి ప్రభావవంతమైన అవగాహన కార్యక్రమాలు, ప్రజాభాగస్వామ్య కార్యకలాపాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. జూన్ 20, 2025 నుండి జూన్ 26, 2025 వరకు అవగాహన వారం నిర్వహిస్తున్నందున, కరీంనగర్ కమిషనరేట్‌లోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో అవగాహన ప్రచారం కార్యక్రమాలను చేపట్టామన్నారు.

ప్రతి సంవత్సరం జూన్ 26న ప్రపంచవ్యాప్తంగా మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని జరుపుకుంటారు. రాష్ట్రాన్ని మాదకద్రవ్య రహితంగా మార్చాలనే ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా, హైదరాబాద్‌లోని టిజిఎఎన్ బి డైరెక్టర్ రాష్ట్రవ్యాప్తంగా పలు సూచనలు చేశారు. ఈ సంవత్సరం ప్రపంచ మాదకద్రవ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని, టి జి ఎ ఎన్ బి విద్యా శాఖ, వికలాంగులు, సీనియర్ సిటిజన్లు %డ% ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల సాధికారత విభాగం తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ సహకారంతో "నషా ముక్త్ భారత్ అభియాన్ " కింద రాష్ట్రవ్యాప్త కార్యాచరణ ప్రణాళికను ప్రారంభించింది.కమీషనర్ తమ ప్రసంగంలో, విద్యార్థి దశలో వివిధ కారణాల వల్ల ఒత్తిడికి లోనై, చెడు స్నేహాల వలన మాదక ద్రవ్యాల వినియోగం వల్ల మానసికంగా మరియు శారీరకంగా తీవ్రంగా నష్టపోతారని, కొన్ని సందర్భాల్లో జీవితాలను సైతం కోల్పోతారని తెలిపారు. దీని నిర్మూలనకు విద్యార్థి దశలోనే మాదక ద్రవ్యాల దుష్పరిణామాలపై అవగాహనా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.

ఈ సందర్భంగా, మాదకద్రవ్యాల అక్రమ రవాణా, దుర్వినియోగంపై జరుగుతున్న పోరాటంలో భాగస్వామ్యులై, డ్రగ్ రహిత సమాజ నిర్మాణం కోసం పాటుపడతామని పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం తో పాటు ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు, అధికారులంతా ప్రతిజ్ఞ చేసారు.ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్, అడిషనల్ డీసీపీ వెంకటరమణ, రూరల్ ఏసీపీ ఏఎస్పీ శుభం ప్రకాష్ ఐపీఎస్, డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి పర్విన్, ఏసీపీలు వెంకటస్వామి (టౌన్), విజయ్ కుమార్ (సీసీఆర్బి), ఇన్స్పెక్టర్లు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన కలెక్టర్ కు పుష్పగుచ్చం అందించిన తెలంగాణ విశ్వబ్రాహ్మణ జిల్లా మహిళా అధ్యక్షురాలు గున్నోజు గోవిందమ్మ



**తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా జూన్ 26:–** జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి గారిని కలిసి పుష్పగుచ్చం ఇచ్చి సత్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు తెలంగాణ విశ్వబ్రాహ్మణ జిల్లా మహిళా జిల్లా అధ్యక్షురాలు గన్నోజు గోవిందమ్మ మరియు తాడోజు వెంకటాచారి 59వ డివిజన్ విశ్వబ్రాహ్మణ ఐక్యత సంఘం ఉపాధ్యక్షులు అనుముల సోమేశ్వర చారి ప్రధాన కార్యదర్శి ముమ్మిడి రాజయ్య ఆర్గనైజేషన్ సెక్రటరీ ఓలోజు రామాచారి మరియు అధ్యక్షులు తాటికొండ వెంకటాచారి కార్యదర్శులు చిట్టోజు రామ్ బ్రహ్మాచారి తదితరులు పాల్గొన్నారు.

# మరోమూడేళ్లు సిఎం రేవంత్ రెడ్డే

**మొదటిపేజీ తరువాయి..** బీఆర్ఎస్‌లో ఉంటే ఏంటి.. బయటకు వస్తే ఏంటని ప్రశ్నించారు. ఆమె మాటలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉన్నాయని ఎద్దేవా చేశారు. తండ్రి వారసత్వం కొడుకుకే ఉంటుందని.. ఒకవేళ కొడుకు లేకపోతే కూతురికి వచ్చే అవకాశం ఉంటుందని చెప్పారు. తాము స్పందించే అంతటి లీడర్ కవిత కాదనే తమ అభిప్రాయమని జగ్గారెడ్డి అన్నారు. కవిత పెద్ద పెద్ద మాటలు ఎందుకు మాట్లాడుతుందో అర్థం కావడం లేదని చెప్పారు. కేసీఆర్, రేవంత్‌రెడ్డి సమానమైన ప్రాధాన్యం ఉన్న నేతలని చెప్పుకొచ్చారు. రాజకీయంగా ఒకరిని మరొకరు విమర్శించుకుంటే అర్థముందని అన్నారు. కవిత ఎందుకు అనవసరంగా తమ గురించి మాట్లాడుతోందని ప్రశ్నించారు. హాయిగా బతుకమ్మ ఆడుకోకుండా కవితకి ఎందుకు ఈ పంచాయితీ అని నిలదీశారు. లిక్కర్ స్కాంలో పైసలు పెట్టడానికి కవితకి ఇన్ని వందల కోట్లు ఎక్కడి నుంచి వచ్చాయని జగ్గారెడ్డి ప్రశ్నల వర్షం కురిపించారు.

## తెలంగాణ ఉద్యోగులలకు శుభవార్త

**మొదటిపేజీ తరువాయి..** పేర్కొన్నారు. గతంలో ప్రభుత్వం మారిన సందర్భాల్లో ఈ విధంగా వెంటనే స్పందించిన ఉదాహరణలు తక్కువగా ఉన్నాయని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ వైఖరితో నష్టపోయిన వర్గాలకు న్యాయం జరుగుతుందని, భవిష్యత్తులో మరిన్ని సానుకూల చర్యలు కూడా ఆశించదగిన వాతావరణం ఏర్పడిందని ఉద్యోగులు, పింఛనర్లు తెలిపారు. బోనాలు పండగ ప్రారంభమైన వేళ ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు తెలంగాణ సర్కార్ గుడ్ న్యూస్ చెప్పింది. పెండింగ్‌లో ఉన్న రూ.180.30 కోట్ల మేర మెడికల్ బకాయిలను క్లియర్ చేసినట్లు తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. దీంతో 26,519 మంది ఉద్యోగులు, పెన్షనర్లకు ఊరట లభించనుందని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వంలోని పెండింగ్ బిల్లులనూ క్లియర్ చేసినట్లు ఉపముఖ్యమంత్రి తెలిపారు. తెలంగాణలో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ భారీఎత్తున సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని డిప్యూటీ సీఎం వివరించారు. అదే విధంగా ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్ల మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లులకూ ప్రాధాన్యత ఇస్తూ ఈ బకాయి నిధులు విడుదల చేసినట్లు భట్టి విక్రమార్క సోదాహరణగా విపులీకరించారు. కాగా, పెండింగ్ బకాయిలు విడుదల చేయడంపై ఉద్యోగ, పెన్షనర్ల సంఘాల నేతలు స్పందించారు. బోనాల వేళ శుభవార్త చెప్పారంటూ వారంతా హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## షాంఘై సదస్సులో రాజ్‌నాథ్ సంచలన నిర్ణయం

**మొదటిపేజీ తరువాయి..** అదే సమయంలో బలోచిస్థాన్ అంశాన్ని చేర్చి భారత్‌ను నిందించే ప్రయత్నం జరిగింది. దీంతో ఉగ్రవాదంపై భారత వైఖరిని నీరుగార్చేలా ఉన్న ఆ పత్రంపై సంతకం చేసేందుకు రాజ్‌నాథ్ సింగ్ నిరాకరించారు. ఉగ్రవాద అంశంపై సదస్సులో భిన్నాభిప్రాయాలు రావడంతో సమావేశం అనంతరం రక్షణ మంత్రుల సంయుక్త ప్రకటనను ఆర్గనైజేషన్ రద్దు చేసింది. పాకిస్థాన్ వల్లే ఈ జాయింట్ డాక్యుమెంట్ నుంచి పహల్గాం ప్రస్తావనను మినహాయించి ఉంటారనే సంకేతాలు కన్పిస్తున్నాయి. ఈ సదస్సుకు చైనా అధ్యక్షత వహిస్తోంది. అంతకుముందు ఈ సదస్సులో రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ.. కొన్ని దేశాలు సీమాంతర ఉగ్రవాద విధానాన్ని సాధనంగా వాడుకుంటున్నాయని పరోక్షంగా దాయాదిని దుయ్యబట్టారు. తమ స్వార్థ ప్రయోజనాల కోసం ఉగ్రవాదులను పెంచి పోషించే దేశాలు అందుకుతగ్గ పరిణామాలు ఎదుర్కోక తప్పవన్నారు.పహల్గాం దాడి, ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత్, పాకిస్థాన్ రక్షణమంత్రులు ఎదురుపడటం ఇదే తొలిసారి. అయితే, ఈ సదస్సులో వీరిద్దరి మధ్య ఎలాంటి పలకరింపులు జరగలేదని విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. ఇక, 2020లో గల్వార్ ఘర్షణ తర్వాత నుంచి భారత రక్షణ మంత్రి చైనాలో పర్యటించడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. ఈ ఆర్గనైజేషన్‌లో బెలారస్, చైనా, భారత్, ఇరాన్, కజకిస్థాన్, కిర్గిస్థాన్, పాకిస్థాన్, రష్యా, తజకిస్థాన్, ఉజ్బెకిస్థాన్ సభ్య దేశాలుగా ఉన్నాయి.

## లా సెట్ లో ఉత్తమ ర్యాంకర్లకు ఘన సన్మానం

**శాలువాతో సన్మానించిన టిపిటిఎల్ఏ ప్రెసిడెంట్...**



**హుజురాబాద్ జూన్ 26 (తెలంగాణ పత్రిక)** జమ్మికుంట బుధవారం ప్రకటించిన టీజీ లా సెట్ –2025 ఉస్మానియా యూనివర్సిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎంట్రన్స్ ఫలితాలలో జమ్మికుంట ప్రాంతానికి చెందిన గార్డియన్ స్కూల్ ప్రిన్సిపాల్ మహమ్మద్ అంకుష్, స్రవంతి కాలేజ్ లెక్చరర్ అన్నెబోయిన రాజేందర్ లు ఉత్తమ ర్యాంక్ లు సాధించినందుకు గాను గురువారం టిపిటిఎల్ఏ ప్రెసిడెంట్ ఎంఏ రహమాన్ వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రహమాన్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఉత్తమ లాయర్లుగా ఎదిగి పేద మధ్యతరగతి ప్రజలకి సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్వప్న, మమత, శ్రీవాణి, శ్రీలత, రేణుక, అనూష, మాలతి పాల్గొన్నారు.

## అప్పుల బాధతో యువకుడు మృతి

**జల్సాలకు అలవాటు పడి లోన్ ఆప్స్ లొ అప్పుచేసి ఇబ్బందులకు గురి..**



**హుజురాబాద్ జూన్ 26 (తెలంగాణ పత్రిక)** ఇల్లందకుంట మండలం శ్రీరాములపల్లి గ్రామానికి చెందిన గుత్తికొండ అఖిలేష్, తండ్రి గుత్తికొండ రాజయ్య 22స,, బీటెక్ పూర్తి చేసి ప్రస్తుతం ఇంట్లోనే ఉంటున్నాడు. తన తల్లితండ్రుల వివరాల ప్రకారం తమ కొడుకు కాలేజ్ కి సరిగా వెళ్లకుండా జల్సాలకు అలువాటుపడి గతం లో తన స్నేహితుల దగ్గర ఇష్టం వచ్చినట్లు డబ్బులు తీసుకున్నాడు. డబ్బులు తన తల్లితండ్రులే తీర్చినారు. కాగా మళ్లీ వారి మాట వినకుండా అలాగే స్నేహితుల దగ్గర డబ్బులు తీసుకోవడం, లోన్ ఆప్స్ లో కూడా డబ్బులు తీసుకున్నాడు. ఆ డబ్బులు తిరిగి చెల్లించడానికి మార్గం లేక ఇంట్లో వారిని డబ్బులు అడగలేక తీవ్ర ఒత్తిడి కి గురై తేది 26-06-2025 ఉదయం 5:00 గంటలకి ఇంట్లోని దూలానికి చీరతో ఉరివేసుకొని మరణించినాడు అని తన తండ్రి గుత్తికొండ రాజయ్య ఇల్లందకుంట పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయడం జరిగింది.

## జూలై9న హమాలి వర్కర్స్ సార్వత్రిక సమ్మె..

**హమాలి వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు పిల్లి రవి యాదవ్..**



**వీణవంక ప్రతినిధి, జూన్ 26( తెలంగాణ పత్రిక)** జులై 9తేదీన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె విజయవంతం కోసం హమాలి వర్కర్స్ యూనియన్ సంపూర్ణ మద్దతు తీసుకున్నట్లు గురువారం వీణవంక మండలం చల్లూరు లో సమ్మె బుక్లెట్స్ ఆవిష్కరణ చేశారు.హమాలి వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు పిల్లి రవి యాదవ్ మాట్లాడుతూ... హమాలి వర్కర్స్ కి వెల్ఫర్ బోర్డు ఏర్పాటు చేయాలని అనేక పోరాటాలు చేస్తుంటే కేంద్ర ప్రభుత్వం పట్టించుకోలేదు.శతాబ్ద కాలంగా కార్మికవర్గం అనేక త్యాగాలు,పోరాటాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్స్ లుగా తీసుకొచ్చి వాటి అమలుకు కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తోంది.దిన్ని నిరశిస్తూ జులై 9తేదీన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె చేయాలని జాతీయ కార్మిక సంఘాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ సంఘాలు స్వతంత్ర ఫెడరేషన్లు పిలుపు ఇచ్చాయి.కోడ్స్ అమలు జరిగితే కార్మిక సంఘాల ఏర్పాటు కష్టతరం అవుతుంది.కార్మికుల సమష్టి బేరసారాల శక్తి నిర్వీర్యం చేయబడుతుంది.ఉద్యోగ భద్రత,ఉపాధి భద్రత కోల్పోతారు.కార్మిక శాఖ కూడా నిర్వీర్యం చేయబడుతుంది.అందుకని 4 లేబర్ కోడ్స్ వెంటనే రద్దు చేయాలి.కనీస వేతనం రూ 26000 ఇవ్వాలి.ఔట్ సోర్సింగ్ , ఫిక్స్డ్ టర్మ్ ఎంప్లాయిమెంట్, అప్రెంటిస్,ట్రైనులు వంటి రూపాలతో వివిధ పథకాల కింద పని చేస్తున కార్మికులు ఎవరిని క్యాసువలైజ్ చేయరాదు.కాంట్రాక్ట్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలి.కనీస పెన్షన్ రూ. 9000 ఇవ్వాలని,సామాజిక భద్రత కల్పించాలని కోరారు.పాత పెన్షన్ పథకాన్ని పునరుద్ధరించాలి. ఎన్పీఎస్, యుపిఎస్ విధానం రద్దు చేయాలి.బోనస్,ప్రావిడెంట్ ఫండ్ చెల్లింపు,అర్హత పై సీలింగ్ లను తొలగించాలి.గ్రాట్యుటీ మొత్తాన్ని పెంచాలి.యూనియన్ రిజిస్ట్రేషన్ 45 రోజుల్లో పూర్తి చేయాలి. విద్యుత్ సవరణ బిల్లు రద్దు చేయాలి.ప్రభుత్వ రంగ సంస్థలు రైల్వే,విమాన సేవలు,బ్యాంక్స్,ఇన్సూరెన్సు,బొగ్గు గనులు ప్రైవేటీకరణ విరమించుకోవాలి.పని హక్కు ప్రాథమిక హక్కుగా గుర్తించాలి.ఖాళీ పోస్టులను భర్తీ చేయాలి.ఉచిత విద్య వైద్యం , నీరు అందరికీ పారిశుధ్యం అందుబాటులోకి తేవాలి.అందరికీ గృహ నిర్మాణ వసతి కల్పించడం తదితర అంశాలపై ఈ సమ్మె నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలియచేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు హమాలి యూనియన్ నాయకులు గుంపుల సంపత్, ఎండి కమ్రుద్దీన్, ఏ.సదయ్య, కుమార్,సల్ మోహన్, గుంపుల సంపత్,బండ రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ అధికారులు పొలంబాట



**తల్లాడ (తెలంగాణ పత్రిక) జూన్ 26**

తల్లాడ రైతుల సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుని పరిష్కరించేందుకు విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పొలంబాట నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లాడ మండలంలోని అన్నారుగూడెం. బిల్లుపాడు. గంగిదేవి పాడు గ్రామాల్లో తిరుగుతూ పొలం బాట కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో తల్లాడ ఏ డి ఈ సతీష్. ఏఈ ప్రసాద్. సిబ్బంది పాల్గొన్నారు. రైతుల యొక్క పొలాల్లో తిరుగుతూ రైతుల పొలాల్లోని మోటార్లకు కెపాసిటర్లు అమర్చుకోవాలని తద్వారా నాణ్యమైన విద్యుత్ అందుతుందని రైతులకు తెలిపారు. విద్యుత్ అంతరాయం తలెత్తడం. ట్రాన్స్ఫార్మర్లు కాలిపోవడం అటు కొన్ని ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి లూజ్ లైన్స్ వైర్లు కిందకు వచ్చి ప్రజలు చనిపోయిన ఘటనలు చాలా ఉన్నాయని రైతులతో ఏడిఈ మాట్లాడి రైతుల సమస్యలు తెలుసుకున్నారు. రైతుల యొక్క ట్రాన్స్ఫార్మర్స్ ఎత్తింగ్ మరియు లూజ్ లైన్స్. కెపాసిటర్. డామేజ్ పోల్స్ ను పరిశీలించడం జరిగింది.

## మాదక ద్రవ్యాలు అలవాటైతే బంగారు భవిష్యత్ నాశనం

**మహేశ్వరం జడ్పీఎస్ఎస్ హెచ్ఎమ్ స్వరూప**



**నర్సంపేట జూన్ 26 తెలంగాణ పత్రిక**

యువత మాదకద్రవ్యాలకు అలవాటుపడితే బంగారు భవిష్యత్‌తో పాటు దేశ భవిష్యత్ నాశనమవుతుందని హెచ్ఎమ్ స్వరూప అన్నారు. నర్సంపేట మండలంలోని మహేశ్వరం గ్రామంలో జడ్పీఎస్ఎస్ పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి,ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా స్వరూప మాట్లాడుతూ సరదా కోసం మాదకద్రవ్యాలు తీసుకుంటే నష్టం తప్పదని, ఇలాంటి సరదాలు వద్దని సూచించారు. మాదకద్రవ్యాలు సేవించినా, కలిగి ఉన్నా చట్ట ప్రకారం నేరం అని, విద్యార్థి దశలోనే క్రమశిక్షణతో విద్యనభ్యసించాలని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. కష్టపడి చదివిన వారు ఉన్నత శిఖరాలు అధిరోహించి వారి జీవిత కాలం సుఖసంతోషాలతో ఆనందంగా గడుపుతారన్నారు. చెడు వ్యసనాలకు బానిసలై చదవకుండా సంతోషంగా ఉన్నామని ఊహించుకుంటే జీవితమంతా కష్టాలు, శ్రమతో గడపాల్సి ఉంటుందన్నారు. ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎల్ కేజీ చదువుకు ....ఆస్తుల అమ్మాలి

**-ధనవర్జనే ధ్యేయంగా విద్యాసంస్థలు**

**-నిద్ర వ్యవస్థలో విద్యాశాఖ**



**తల్లాడ. (తెలంగాణ పత్రిక ) జూన్ 26**

ఒకప్పుడు ప్రభుత్వ పాఠశాలలో చదివి ఉద్యోగాలు సాధించిన చరిత్ర ఉంది .నేడు విద్య అందించాలంటే లక్షల్లోనే ఉంది సామాన్యులైతే తమ ఆస్తులు అమ్ముకొని తమ పిల్లలను చదివిస్తున్నారు. తల్లిదండ్రులు మోయలేని భారంగా పిల్లల చదువులు. ప్రతి ఏటా పెరిగిపోతున్న ఫీజులు. ఎల్ కేజీ చదువుకు ఆస్తులు అమ్మే పరిస్థితి.

**కార్పొరేట్ మాయలో విద్యావ్యవస్థ.**

తల్లిదండ్రులు ఒకప్పుడు చదువు అంటే ఎంతో గౌరవం పిల్లలు మాల కాకూడదు ఉన్నత చదువులు చదువుకోవాలంటే తల్లిదండ్రులు భయపడాల్సిన పరిస్థితి ఒకప్పుడు డిగ్రీ నుండి పీజీ చదివిన కనీసం 5000 వరకు ఖర్చు చేయని పరిస్థితి ఉంది కానీ ఇప్పుడు ఎల్కేజీ నుండి ఫస్ట్ క్లాస్ వరకు లక్ష ఖర్చు అవుతున్నది. కార్పొరేట్ రంగం అని రంగాల్లోకి చొరబడినట్టే విద్యారంగంలోకి కూడా అడుగుపెట్టి .చదువు అంటే ప్రభుత్వ బడిలో చెప్పేదికాదు తాము నిర్ణయించేది అన్నట్లు శాసిస్తున్న స్కూల్ యాజమాన్యం.

## విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసలు కావద్దు.






**సంగారెడ్డి జూన్ 26 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం.......**

విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని సంగారెడ్డి మండల విద్యాధికారి విద్యాసాగర్ తెలిపారు. సంగారెడ్డి లోని పోతిరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల చేత గురువారం ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మత్తు పదార్థాలకు ఎంత దూరంగా ఉంటే అంత భవిష్యత్తు మంచిగా ఉంటుందని ఆయన తెలిపారు. విద్యార్థి దశలో విద్యార్థులు క్రమశిక్షణతో విద్యాన్ అభ్యసించాలని చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. కష్టపడి చదివిన వారు ఉన్నత శిఖరాలు అధిరోహించి వారి జీవితకాలం సుఖసంతోషాలతో ఆనందంగా గడుపుతారని చెడు వ్యసనాలకు బానిసలై చదవకుండా సంతోషంగా ఉన్నామని ఊహించుకుంటే జీవితాంతం కష్టపడవలసి వస్తుందని ఆయన తెలిపారు. ప్రతి విద్యార్థులు మత్తు పదార్థాలను మేము ముట్టుకోము అని అందరి చేత ప్రమాణ స్వీకారం చేయించారు. మా ఇంట్లో కూడా అమ్మానాన్నలను అన్నలను మత్తు పదార్థాలకు దూరంగా ఉంచుతామని ప్రతిజ్ఞ చేయడం జరిగినది.

# రాష్ట్రంలో సంక్షేమ పథకాల జాతర

**సంతోషంలో పండుగ చేసుకుంటున్న ప్రజలు**

**జిల్లా కాంగ్రెస్ నాయకుడు సాయిలి. ప్రభాకర్**



**వరంగల్ జిల్లా జూన్ తెలంగాణ పత్రిక వరంగల్ జిల్లా గీసుకొండ మండలం.**

వ్యవసాయాన్ని పండుగగా మార్చిన ఘనత రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని జిల్లా కాంగ్రెస్ నాయకుడు సాయిలి. ప్రభాకర్ అన్నారు దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఒకవైపు 9 రోజుల్లో 9000 కోట్లు రైతు భరోసా నిధులు జమతో రైతులు సంబరాలు చేసుకుంటుంటే మరోవైపు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు పొందిన పేద ప్రజలు సొంత ఇల్లు కట్టుకుంటూ వారి కల నెరవేరుతున్న సంబరాలలో ఉన్నారు అదేవిధంగా ఆకలి తీర్చే అన్నదాతలకు ఆర్థిక ధైర్యం ఇచ్చే ప్రజాపాలన దేశ చరిత్రలోనే మొట్టమొదటిసారి గా రైతులకు ఏక కాలంలో రెండు లక్షల రుణమాఫీ చేయడం అదేవిధంగా రైతులకు ఒక క్వింటా వడ్లు ధాన్యానికి 500 బోనస్ ఇవ్వడం అంటే ఇది సామాన్యమైన విషయం కాదు ఒక ఎకరానికి 30 కింటల్లా వడ్లు దిగుబడి వస్తే ఒక ఎకరానికి 15000 వేల రూపాయలు ప్రభుత్వం ఇస్తుంది పేదవాడు ధనికుడు సరి అయిన ఒకే భోజనం చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం దేశంలో ఎక్కడ లేని విధంగా ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేయడం పలు రకాల చాలా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం నిజంగా ఇది ప్రజా రైతు ప్రభుత్వం అని రైతులు స్వచ్ఛందంగా ప్రజలు సంబరాలలు చేసుకుంటున్నారని అదేవిధంగా ప్రభుత్వం యువతీ యువకులకు రాజీవ్ యువ వికాసం లాంటి సంక్షేమ పథకాన్ని త్వరలో అమలు చేయబోతున్నారు దీనివల్ల యువకులకు ఆర్థికంగా సామాజికంగా ఉపాధి కల్పించబోతున్నారని జిల్లా కాంగ్రెస్ నాయకుడు సాయిలి. ప్రభాకర్ అన్నారు

## కొడిమ్యాలలో యాంటీ డ్రగ్స్ డే సందర్బంగా చిత్రలేఖన పోటీలు.....

**కొడిమ్యాల. జూన్ 26.తెలంగాణ పత్రిక.**

కొడిమ్యాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఏ. విజియేందిర ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా చిత్రలేఖన పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. కొడిమ్యాల మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో బుధవారం సాయంత్రం 4 గంటలకు మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం జూన్ 26,2025 సందర్భంగా పాఠశాల స్థాయిలో చిత్ర లేఖన పోటీలు బాలబాలికలకు నిర్వహించారు. ఈ పోటీలలో మాదకద్రవ్యాల వినియోగం వద్దంటూ నినాదాలతో కూడిన పోస్టర్లను రూపొందించారు. 30 మంది విద్యార్థులు పాల్గొన్న చిత్రలేఖన పోటీలలో టీ. రేఖ ప్రథమ, ఎం. పల్లవి ద్వితీయ బహుమతి సాధించారు. ఈ సందర్భంగా కొడిమ్యాల సబ్ ఇన్స్పెక్టర్ సందీప్ హాజరై చిత్రలేఖన పోటీలలో ప్రతిభ కనబరచిన విద్యార్థినులు రేఖ, పల్లవి లను అభినందించారు. విద్యార్థినులు గీసిన చిత్రాలను జిల్లా పోలీసుశాఖ వారి పరిశీలనకు పంపిస్తామనితెలిపారు. ఈ సందర్భంగా



ఎస్ఐ సందీప్ మాట్లాడుతూ విద్యార్థులందరూ విద్యార్థి దశలోనే మంచి ఆరోగ్యపు అలవాటులను అలవర్చుకోవాలని ఇందుకు ఉపాధ్యాయులు భోదించే మంచి విషయాలను గ్రహించాలని సూచించారు. రేపు కోడిమ్యాల మండల కేంద్రంలో నిర్వహించే అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ ర్యాలీని ప్రభుత్వ కళాశాల, పాఠశాల విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఏ. విజయేంద్ర, కొడిమ్యాల ఎస్.ఐ సందీప్ కుమార్, పిడి బూట్ల రాజమల్లయ్య, ఉపాధ్యాయులు హమీదుల్లా ఖాన్,తిరుపతిరెడ్డి,అంజయ్య, క్రాంతి కుమార్, గైడ్




టీచర్ రాజకుమార్, కానిస్టేబుల్ లు,పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలతో విలువైన జీవితాలు పాడు చేసుకోవద్దు.!

**- జిల్లా కలెక్టర్ కె.హైమావతి, సీపీ డాక్టర్ బి.అనురాధ**

**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జూన్ 26 (తెలంగాణ పత్రిక):**

మాదకద్రవ్యాలకు అలవాటు పడి విలువైన జీవితాలను పాడు చేసుకోవద్దని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అన్నారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక నిరోధక దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల నుండీ సిద్దిపేట పాత బస్టాండ్ అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మాదకద్రవ్యాలకు బానిసలుగా మారిన వారికి కౌన్సిలింగ్ ఇవ్వడంతో పాటు... బాదితులకు అవగాహన కల్పించే దిశగా 1987లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించుకోని, ప్రతి సంవత్సరం జూన్ 26న అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిరోధక దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. యువత మాదక ద్రవ్యాలకు బానిసలు కాకుండా వారి జీవితాన్ని ఉన్నత మార్గంలో పయనించేలా చేసుకోవాలని,




స్నేహితులు, శ్రేయోభిలాషులు కూడా సన్మార్గంలో పయనించేలా చేయాలని పిలుపునిచ్చారు. జిల్లాలో మాదకద్రవ్యాలకు లోనై ఇబ్బందులు పడకుండా జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో డ్రగ్ అడిక్షన్ సెంటర్ ద్వారా కౌన్సిలింగ్, వైద్య సేవలు అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. సిద్దిపేట పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.అనురాధ మాట్లాడుతూ జిలాలో మాదకద్రవ్యాల బారిన పడి జీవితాలను ఇబ్బందుల




పాలు చేసుకోకూడదని, అందులో భాగంగా నేడు వివిధ పాఠశాలల విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ద్వారా ర్యాలీని నిర్వహించటం జరిగిందన్నారు. ఎవరు డ్రగ్ ను వాడకూడదని, డ్రగ్ ఫ్రీ దేశంగా మారాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, పోలీసు శాఖ సిబ్బంది, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, విద్యార్థులు, యువత పాల్గొన్నారు.

## జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలి.

**ధరూర్ మండలంలో ఘనంగా రిజర్వేషన్స్ దినోత్సవం.**

**చత్రపతి సాహు మహారాజుకు నివాళి అర్పించిన బీఎస్పీ నాయకులు**

**గద్వాల్/ధరూర్ (తెలంగాణ పత్రిక) జూన్, 26**

జోగులాంబబీబీధరూర్. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లను అమలు చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా ధరూర్ మండల ప్రధాన కార్యదర్శి దేవన్న అన్నారు. ధరూర్ మండల పరిధిలోని సోంపురంలో గురువారం రిజర్వేషన్స్ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు రిజర్వేషన్ల



పితామహుడు ఛత్రపతి సాహు మహారాజ్ 151వ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారుఅనంతరం ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వము జనాభా లెక్కలను చేపట్టి జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లను కల్పించాలన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లను అమలు చేపట్టిన అనంతరం స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ లను విడుదల చేయాలన్నారు. రిజర్వేషన్లను పెంచకుండా కాలయాపన చేయడం తగదని అన్నారు. %జుఔ% రిజర్వేషన్లను 10 శాతానికి పెంచిన కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ.. బీసీలకు ఎందుకు రిజర్వేషన్లను పెంచడం లేదన్నారు. భారత రాజ్యాంగంలో ప్రవేశపెట్టిన రిజర్వేషన్లను పరోక్షంగా కేంద్ర ప్రభుత్వము రద్దు చేయాలని కుట్రలు పడుతుందన్నారు. దేశంలోని బహుజన సమాజం కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న కుట్రలను ఎప్పటికప్పుడు పసిగడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వీడిన సర్వేయర్ తేజేశ్వర్ హత్య కేసు

**గద్వాల్ (తెలంగాణ పత్రిక) జూన్, 26**





8 మంది నిందితులు అరెస్టు కారు, 2-ఎరుకలి కొడవల్లు,1 కత్తి, రూ 1,20,000 రూపాయల నగదు స్వాధీనం 10 మొబైల్ ఫోన్లు, జీపీఎస్ ట్రాకర్ స్వాధీనం తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టించిన నవ వరుడు తేజేశ్వర్ హత్య కేసు ను జోగుళాంబ గద్వాల జిల్లా పోలీసులు చేధించారు. తన అక్రమ సంబంధానికి అడ్డువస్తున్నాడని కట్టుకున్న భార్య ఐశ్వర్య, ప్రియుడు తిరుమల్ రావు కలిసి తేజేశ్వర్ ను సుఫారీ గ్యాంగ్ తో మర్డర్ చేయించినట్లు పోలీసులు దర్యాప్తులో తేలింది. దీంతో 8మంది నిందితులను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస్ రావు గురువారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వెల్లడించారు.

# అమరచింతలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మున్సిపల్ కమిషనర్ నాగరాజ్

వనపర్తి జిల్లా ఆత్మకూర్ తెలంగాణ పత్రిక జూన్ 26



అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలో గురువారం మున్సిపాలిటీ కమిషనర్ గా నాగరాజ్ పదవి బాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని ప్రజలు ప్రతి ఒక్కరు అభివృద్ధికై కృషి చేయాలని వారన్నారు నా విధి నిర్వహణలో మునిసిపాలిటీ అభివృద్ధి కోసం అహర్నిశలు పనిచేస్తానని కార్యాలకు సిబ్బంది కూడా నాకు సహకరించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో సిబ్బంది ప్రభాకర్ పుష్పమ్మ రాజులు వారిని పూలమాలవేసి శాలువలతో ఘనంగా ఆయనను సన్మానించారు

# ఇబ్రహీంపూర్ పాఠశాలలో మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ

మెదక్ జిల్లా చేగుంట మండల్ జూన్ 26

తెలంగాణ పత్రిక





చేగుంట మండల్ ఇబ్రహీంపూర్ గ్రామంలో నిర్వహించిన యువత మత్తు పదార్థాలకు బానిసై బంగారు భవిష్యత్తును పాడు చేసుకోవద్దని గురువారం అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక సందర్భంగా ఇబ్రహీంపూర్ పాఠశాలలో మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని నిర్వహించారు ఇట్టి ఈ కార్యక్రమంలో హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు ఉపాధ్యాయురాలు అంగన్వాడి టీచర్లు మంజుల బుజ్జమ్మ బాల్ లక్ష్మి విద్యార్థి విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు

# పాఠశాలలో మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ

మెదక్ జిల్లా చేగుంట మండల్ జూన్ 26 తెలంగాణ పత్రిక





అనంతసాగర్ గ్రామంలో నిర్వహించిన యువత మత్తు పదార్థాలకు బానిసై బంగారు భవిష్యత్తును పాడు చేసుకోవద్దని గురువారం అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక సందర్భంగా అనంతసాగర్ పాఠశాలలో మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని నిర్వహించారు ఇట్టి ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు ఉపాధ్యాయురాలు అంగన్వాడి టీచర్ చంద్రకళ విద్యార్థి విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు

# సాయి చందు విగ్రహావిష్కరణ ను జయప్రదం చేయండి

**రజిని సాయి చందు**

వనపర్తి జిల్లా ఆత్మకూర్ తెలంగాణ పత్రిక జూన్ 26



అమరచింత మండల కేంద్రంలో ఈ నెల 29వ తేదీన జరుగు సాయి చందు విగ్ర ప్రాతిస్థాపన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని తెలంగాణ మాజీ గిడ్డంగుల శాఖ చైర్మన్ రజిని సాయి చందు తెలిపారు ఈ సందర్భంగా అమరచింత బిఆర్ఎస్ నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి విగ్ర ప్రతిష్టాపనకు ప్రజల ఆహ్వానించారు ప్రజలందరూ కుటుంబ సమేతంగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు కోరారు వారితో పాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# సాయి గూడెం పాల సంఘం చైర్మన్ గా ఊదరి రాములు

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జూన్ 26 (తెలంగాణ పత్రిక)



ఆలేరు మండలంలోని సాయి గూడెం పాల సంఘం నూతన కమిటీని గురువారం ఎన్నుకున్నారు. చైర్మన్ గా ఊదరి రాములు ఎన్నిక కాగా డైరెక్టర్లుగా కొండ చంద్రారెడ్డి, గంగాధరి రాజులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారి భాస్కర్ రెడ్డి,డైరెక్టర్లు కొమ్మిడి లక్ష్మారెడ్డి, బీజని బాలరాజ్,బీజని సత్తయ్య, భేతి వెంకట్ రెడ్డి,బొడ్డు అయిలయ్య, బేతి నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి మెమో పోయినది

గరిడేపల్లి జూన్ 26 ( తెలంగాణ పత్రిక)

జీరాక్స్ తీయించడానికి వెళ్తుండగా పదవ తరగతి మెమో జారి పోయిన సంఘటన గత వారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల పరిధిలోని అబ్బిరెడ్డి గూడెం గ్రామంలో జరిగింది. బాధితురాలు చామకూరి శివాని తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 15వ తారీఖున పదవ తరగతి మెమో జీరాక్స్ తీపించడానికి మా నాన్న బైక్ కవర్ లో పెట్టి అబ్బిరెడ్డి నుంచి గరిడేపల్లి వెళ్ళే క్రమంలో ఎక్కడో జారిపోయినవి. కాగా తాను ఏపీఎస్ డబ్ల్యూ ఆర్ఈ బాలికల పాఠశాలలో 2013-14 వ సంవత్సరంలో పదవ తరగతి చదివానని, హాల్ టికెట్: 14261127399 అని తెలిపింది. సర్టిఫికెట్ లు దొరికినవారు 9966810821 నెంబర్ కి సమాచారం ఇవ్వగలరని కోరుకుంటున్నారు.

# ఆలేరు పట్టణంలోని ముడిగే ప్రాంతంలో చెక్ డాం నిర్మించాలి

**కల్లూరి మల్లేశం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు**

యాదాద్రి భువన జిల్లా ప్రతినిధి జూన్ 26 (తెలంగాణ పత్రిక)

సిపిఎం ఆధ్వర్యంలో ఆలేరు వాగులో కొలనుపాక రోడ్డు లోని ముడిగే ప్రాంతంలో వాగుని గురువారం రోజున పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం మాట్లాడుతూ ఆలేరు పట్టణం లోని ముడిగే ప్రాంతంలో చెక్ డాం నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు. గత సంవత్సరంలో నెలలకొద్ది వాగులో నీరు ప్రవహించినప్పటికీ వాగులో నీరు స్టోరేజ్ కాలేదని దీనివల్ల పట్టణంలోని రైతులకు నీటి సమస్య పరిష్కారం కాలేదని ఈ ప్రాంతంలో నీటిమట్టం పెరగకపోవడం వలన తాగు తాగునీటి సమస్య ఉందని అన్నారు. ప్రవహిస్తున్న నీరు వాగులో నిల్వ ఉండకపోవడం వలన యధావిధిగా కింది ప్రాంతానికి వెళ్లిపోయిందని ఈ ప్రాంతంలో స్టోరేజ్ కాలేదని ఆయన అన్నారు. గంధ మల్ల రిజర్వాయర్ నిర్మాణం చేపడుతున్నప్పటికీ ఈ ప్రాంతంలో రైతుల సమస్యను తక్షణ పరిష్కారం కోసం ఈ ప్రాంతంలో చెక్ డాం నిర్మించాలని ఈ ప్రాంతమంతా వ్యవసాయ భూములలో అనేక మంది రైతులు వివిధ రకాల పంటలు సాగు చేస్తున్నారని గత సంవత్సరం సాగునీరుకు అనేక అవస్థలు పడ్డారని ఆయన అన్నారు. ఈ విషయంలో స్థానిక ఎమ్మెల్యే వెంటనే కల్పించుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి ఈ ప్రాంతంలో చెక్ డాం నిర్మాణం కోసం ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. సిపిఎం ఆధ్వర్యంలో రైతులను సమీకరించి పోరాటాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా



ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు ఎంఏ ఇక్బాల్ సిపిఎం మండల కార్యదర్శి దూపటి వెంకటేష్ నాయకులు మోరిగాడి రమేష్ వడ్డేమాన్ బాలరాజు ఎంఏ మతిన్ బర్ల సిద్ధులు కొరూటూరి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల నిర్మూలనకై విద్యార్థుల ర్యాలీ ప్రారంభించిన ఎస్సై సందీప్

**కొడిమ్యాల అంగడి చౌరస్తాలో మానవహారం,యాంటీ డ్రగ్స్ ప్రతిజ్ఞలో ఎంఈఓ, ఎస్సైలు**

కొడిమ్యాల జూన్ 26.తెలంగాణ పత్రిక. .

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలో అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవం అవగాహన వారోత్సవాల పురస్కరించుకొని ముగింపు కార్యక్రమంలో భాగంగా గురువారం ఉదయం 10 గంటలకు విద్యార్థుల ర్యాలీని కొడిమ్యాల జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో కొడిమ్యాల ఎస్.ఐ.సౌదం సందీప్ కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. మాదకద్రవ్యాలు వినియోగించడం వల్ల కలిగే నష్టాలను వివరిస్తూ కొడిమ్యాల జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, ప్రభుత్వ కళాశాల, తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థులు ప్లకార్డులు చేతపట్టుకొని డ్రగ్స్ వాడొద్దంటూ నినదించారు. పురవీధుల గుండా ర్యాలీ పోలీసు శాఖ,విద్యాశాఖల సంయుక్త నిర్వహణలో చేపట్టారు. ఈ సందర్భంగా కొడిమ్యాల అంబేద్కర్ చౌరస్తా నుండి అంగడి బజార్ చౌరస్తా వరకు ర్యాలీగా చేరుకొని అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు, పోలీసు సిబ్బంది డ్రగ్స్ వాడమని వీటిని నిర్మూలించేందుకు తమ వంతు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై సందీప్,ఎంఈఓ.శ్రీనివాస్ లు మాటాడుతూ ప్రపంచ మాదగద్రవ్యాల నివారణ దినోత్సవం పురస్కరించుకొని డ్రగ్స్ కు యువత మత్తు పదార్థాలకు బానిస కావద్దని బంగారు భవిష్యత్తులో నాశనం చేసుకోవద్దని విద్యార్థులు డ్రగ్స్ వంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని వారు కోరారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని వారు సూచించారు. మాదకద్రవ్యాలు,మానవ అక్రమ రవాణా సంబంధించిన సమాచారాన్ని పోలీసులకు వెంటనే అందించాలని ఎస్సై సందీప్ కుమార్ సూచించారు. తల్లిదండ్రు లు



జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న ఎస్ఐ సందీప్



కొడిమ్యాల అంగడి చౌరస్తాలో విద్యార్థుల మానవహారం, ప్రతిజ్ఞ

ప్రవర్తన పై అనునిత్యం దృష్టి పెట్టాలని ప్రవర్తనలో మార్పులు ఎప్పటికప్పుడు గమనిస్తూ సరైన మార్గ నిర్దేశం చేయాలని మత్తు పదార్థాలు ఉపయోగించడం యువత తమ యొక్క ఉద్యోగ భవిష్యత్తుని కోల్పోతున్నారని యుక్త వయసులో తెలిసి తెలియక వివిధ ప్రభావాల వల్ల చెడు అలవాట్లకు ఆకర్షితులు అయ్యే అవకాశం ఉంటుందని



కొడిమ్యాల అంబేద్కర్ చౌరస్తాలోయాంటీ డ్రగ్స్ ర్యాలీ అధికారులు, ఉపాధ్యాయులు,

చెడు అలవాట్లను దూరం చేసుకొని మంచి అలవాట్ల ద్వారా మాత్రమే ఉన్నత స్థాయికి రాగలుగుతారని అన్నారు. విద్యార్థుల తమ తల్లిదండ్రులు చెడు వ్యసనాలను మాన్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై సందీప్, ఎంఈఓ ఏ.శ్రీనివాస్,గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు ఏ. విజయేంద్ర,పీడీ బూట్ల రాజ మల్లయ్య, గ్రామపంచాయతీ కార్యదర్శి వంశీవర్ధన్,ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ ప్రమోద్ కుమార్, యాంటీ డ్రగ్స్ కమిటీ సభ్యులు బండ్ల భాస్కర్,నర్సయ్య,ఎన్ ఎస్ ఎస్ డైరెక్టర్ పి.తిరుపతి అధ్యాపకులు సుమన్,అనిల్,జయశీల,బాలకృష్ణ రెడ్డి, శ్యామ్ కుమార్,దీక్షిత, ఉపాధ్యాయులు హమీదుల్ల ఖాన్, ప్రణీత,మన్మథ రెడ్డి, తిరుపతిరెడ్డి,అంజయ్య,సంపత్,క్రాంతి కుమార్,రమాదేవి,రాజేంద్రప్రసాద్,అఫ్రోజ్,విమల,రాజ్ కుమార్, కళ్యాణ్,దుర్గాప్రసాద్, పోలీస్ కానిస్టేబుల్స్ సౌందర్య,మహేష్,మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు శ్రీధర్, సత్యానందంతోపాటుగా ఆయా పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ కు దూరంగా ఉండాలి ఉన్నత స్థానాలకు ఎదగాలి

- భవిష్యత్తు తరాల కోసం డ్రగ్స్ రహిత సమాజం నిర్మించడమే అందరి లక్ష్యం
- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- యాంటీ డ్రగ్ డేలో భాగంగా విద్యార్థులతో కలిసి రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో అవగాహన ర్యాలీ.
- హాజరైన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి. గీతే, అధికారులు
- పోటీల్లో విజేతకు బహుమతుల పంపిణీ

రాజన్న సిరిసిల్ల జిల్లా తెలంగాణ పత్రిక జూన్ 26

విద్యార్థులు, యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలని, ఉన్నత స్థానాలకు ఎదగాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకాంక్షించారు. యాంటీ డ్రగ్ డే సందర్భంగా మత్తు పదార్థాల నిర్మూలన వారోత్సవాలలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గీతే, విద్యార్థులు, పోలీస్ అధికారులతో కలిసి గురువారం సిరిసిల్ల అంబేద్కర్ చౌక్ నుంచి పద్మనాయక ఫంక్షన్ హాల్ వరకు ర్యాలీ తీశారు. ప్రజలను ఆకట్టుకుంటూ ఆలోచింపచేసేలా ఉన్న గంజాయి రహిత సమాజం-మనందరిబాధ్యత)(డ్రగ్స్‌కి నో చెప్పండి) ఆరోగ్యమే అసలైన సంపద వంటి ప్లకార్డ్స్, నినాదాలు చేశారు. డ్రగ్స్, గంజాయిని నిర్మూలించేందుకు బాధ్యత గల పౌరులుగా వ్యవహరించి డ్రగ్స్,గంజాయి నిర్మూలనలో భాగస్వామ్యం కావాలని ప్రజలు,యువతకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...విద్యార్థులు, యువత డ్రగ్స్ కు దూరంగా ఉండి పక్కా ప్రణాళిక ప్రకారం చదువుకొని ఉన్నత ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షించారు. డ్రగ్స్ ను వినియోగించి సమాజానికి ఇబ్బంది కలిగించే పౌరులుగా మారవద్దని పేర్కొన్నారు. డ్రగ్స్ వినియోగంతో మెదడు, కిడ్నీలు, ఊపిరితిత్తులు దెబ్బతింటాయని రాను రాను ఆరోగ్యం క్షీణిస్తుందని వివరించారు. డ్రగ్స్ వినియోగంతో శారీరకంగానే కాకుండా మానసిక ఇబ్బందులు, సామాజిక రుగ్మతలు తలెత్తుతాయని తెలిపారు. విద్యార్థి దశ నుంచే ప్రతి ఒక్కరూ డ్రగ్స్ తో కలిగే నష్టాలపై అవగాహన ఉండి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. డ్రగ్స్ కు దూరంగా ఉంటూ ఉత్తమ సమాజ నిర్మాణానికి అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎస్పీ మహేష్ బి గితే మాట్లాడుతూ.. విద్యార్థులు, యువత తమ పరిసరాలు, విద్యాలయాలు ఇతర చోట్ల ఎక్కడైనా డ్రగ్స్ వినియోగించినా.. విక్రయించినా.. తరలించనా తమకు సమాచారం ఇవ్వాలని సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు. డ్రగ్స్ రహిత సమాజంతో మన రాష్ట్రం అలాగే దేశం ఉన్నతంగా ఉంటుందని పేర్కొన్నారు. విద్యార్థులు యువత డ్రగ్స్ కు దూరంగా ఉంటూ యాంటీ డ్రగ్ సోల్జర్ గా మారాలని ఆకాంక్షించారు. యాంటీ డ్రగ్ డే సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, చిత్రలేఖన ఇతర పోటీల్లో విజేతలకు ప్రశంసా పత్రాలు, పతకాలను కలెక్టర్, ఎస్పి తదితరులు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా అధికారులు విద్యార్థులు అంతా కలిసి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఫంక్షన్ హాల్ ఆవరణలో వివిధ పోలీస్ స్టేషన్ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాల్స్ ను పరిశీలించారు. విద్యార్థులు గీసిన చిత్రాలు,




తయారు చేసిన పెయింటింగ్ లను చూసి కలెక్టర్, ఎస్పీ వారిని అభినందించారు. అలాగే యాంటీ డ్రగ్ డే సందర్భంగా ఏర్పాటుచేసిన ఫ్లెక్సీ పై కలెక్టర్, ఎస్పీ, అధికారులు సంతకాలు చేశారు. ఇట్టి కార్యక్రమంలో వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి,అదనపు ఎస్పీ చంద్రయ్య, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, సి.ఐలు కృష్ణ, మొగిలి, శ్రీనివాస్, వీరప్రసాద్, శ్రీనివాస్, నతేష్,మధుకర్, నాగేశ్వరరావు, ఆర్.ఐ లు రమేష్, మధుకర్, యాదగిరి, ఎస్.ఐ లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియను పర్యవేక్షించిన హౌసింగ్ ఏఈ

గంగాధర జూన్ 26 (తెలంగాణ పత్రిక) :



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కార్యక్రమంలో బాగంగా ఇండ్లు లేని నిరు పేదలకు ఇండ్లను నిర్మించి వారి సొంతింటి కలను నెరవేర్చటంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి దృష్టి సారించింది. ఇందులో భాగంగా గంగాధర మండలం గట్టుబుత్కూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియను వాటి పురోగతిని హౌసింగ్ ఏఈ యశ్వంత్, పంచాయితీ కార్యదర్శి పవన్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా తను మాట్లాడుతూ గట్టుబుత్కూర్ గ్రామం లో ఇప్పటివరకు 24 మంది ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టారని వాటి నిర్మాణం త్వరగా పూర్తిచేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాల మేరకే ఇందిరమ్మ ఇల్లు నిర్మించాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి, చొప్పదండి నియోజకవర్గ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి రోమాల రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మొక్కలు పెంపకాన్ని సామాజిక బాధ్యతగా చేపట్టాలి

**- పినపాక ఎంపీడీ వెంకటేశ్వరరావు**



**పినపాక,, జూన్ 26(తెలంగాణ పత్రిక)**

మొక్కల పెంపకాన్ని సామాజిక బాధ్యత పినపాక ఎంపీఓ వెంకటే శ్వరరావు సూచించారు. గురు వారం పినపాక మండలం జా నంపేట గ్రామంలో స్థానిక సెక్ర టరీ హుస్సేన్ తో కలిసి గ్రామపంచాయతీ నర్సరీ లో పెంచిన పండ్లు, పూల మొ క్కల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పచ్చదనం పెంపొందించేందుకు ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న హరితహారం కార్యక్రమంలో భాగంగా గ్రామపంచాయతీ సెక్రటరీలతో కలిసి కార్యాచరణ రూపొందించినట్టు తెలిపారు. ప్రతి ఇంటికి 6 మొక్కలు పంపిణీ చేస్తున్నట్లుగా తెలిపారు. మొక్కలు నాటడంతోపాటు వాటి సంరక్షణ బాధ్యతపైన గ్రామస్తులకు అవగాహన కల్పించారు. కానుగ, నేరేడు, ఈత, ఉసిరి, దానిమ్మ, నిమ్మ, జామ,బొప్పాయి, సీతాఫల్ పండ్ల మొక్కలను, చెరువు కట్టలపై ఈత, కర్జూర, తుమ్మ మొక్కలను , అదేవిధంగా ఇళ్లల్లో పెంచుకునేందుకు పలు రకాల పూల మొక్కలను కూడా పంపిణీ చేస్తున్నట్లుగా తెలిపారు. వీటిలో గులాబీ, గన్నేరు, చామంతి, మల్లెపూలు, తదితర మొక్కలను పంపిణీ చేసి ప్రతి ఇంటివద్ద వీటిని నాటేందుకు అందజేస్తున్నట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు చదవడం పై నిత్యం అభ్యాసన చేయించాలి

**మండేపల్లిలోని విద్యాలయాల్లో ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



**తంగళ్ళపల్లి తెలంగాణ పత్రిక జూన్ 26**

విద్యార్థులతో చదవడం పై నిత్యం అభ్యాసన (ప్రాక్టీస్) చేయించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. గురువారం తంగళ్ళపల్లి మండలం మండేపల్లిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అంగన్వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంగన్వాడీలో చిన్నారులకు సంబంధించిన అన్ని వివరాల రిజిస్టర్ లు సక్రమంగా నిర్వహిస్తూ, పౌష్టికాహారం అందించాలని ఆదేశించారు.పాఠ్య పుస్తకాలను చదివించి, విద్యార్థుల సామర్థ్యాలను, విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వడ్డిస్తున్న తీరును , వంటకాలని పరిశీలించారు. తొమ్మిది, పదో తరగతి విద్యార్థులకు గణితం, భౌతిక శాస్త్రం బోధించి, ప్రశ్నలు సంధించి సమాధానాలు రాబట్టారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ...గ్యాస్ సిలిండర్ మీద వంట తయారు చేయాలని, మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం తయారు చేయాలని ఆదేశించారు. విద్యార్థులకు చదవడం బాగా ప్రాక్టీస్ చేయించాలని సూచించారు. పాఠశాలలోనే కాకుండా ఇంటి వద్ద కూడా చదవడం ప్రాక్టీస్ చేయాలని విద్యార్థులతో పేర్కొన్నారు. చదవడం, రాయడం పై ప్రత్యేకంగా దృష్టి సారించి, విద్యార్థులకు కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా మెరుగైన విద్యా బోధన అందించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. చిన్నతనంలోనే ఉన్నత లక్ష్యాన్ని ఏర్పరుచుకుని దానికి అనుగుణంగా చదువుకుని లక్ష్యాన్ని చేరుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో విద్యాలయం ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాల జోలికి వెళ్లొద్దు

**అంతర్జాతీయ డ్రగ్స్ వ్యతిరేక దినం సందర్భంగా**

**పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవేర్నెస్ ప్రోగ్రాం.**

**తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్**




**చిన్నశంకరంపేట: జూన్ 26 (తెలంగాణ పత్రిక)**

దేశాన్ని పట్టి పీడిస్తున్న డ్రగ్స్, మత్తు పదార్థాల జోలికి యువత వెళ్లొద్దని తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్ సూచించారు.. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గురువారం ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థులచే స్థానిక బస్టాండ్ నుండి పోలీస్ స్టేషన్ వరకు విద్యార్థులతో ర్యాలీ చేపట్టారు. డ్రగ్స్ రహిత సమాజంగా ఉండేందుకు కృషి చేస్తామని ఠాణాలో ప్రతిజ్ఞ చేయించారు ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ.. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఈనెల 20వ తేదీ నుంచి 26 వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించామన్నారు. మత్తు పదార్థాలకు బానిసలుగా మారి పలు కుటుంబాల బతుకులు నాశనం అవుతున్నాయన్నారు. మాదక ద్రవ్యాలపై విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో రామాయంపేట సిఐ వెంకట రాజా గౌడ్, ఎస్సై నారాయణ , కళాశాల లెక్చరర్ ఇందిరా రెడ్డి, తోపాటు పలువురు పాల్గొన్నారు

# చత్రపతి సాహు మారాజ్ 151 వ జయంతి

**పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- జూన్ 26. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-**

మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద, చత్రపతి సాహు మహారాజ్ 151వ, జయంతిని సామాజిక అధ్యయన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సామాజిక అధ్యయన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు పార్నంది రామయ్య హాజరై, పూలమాల అలంకరించి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. సాహూ మహారాజ్ 1874 జూన్ 26న జన్మించారు. మరాఠాల బోంస్లే రాజ్య వంశానికి చెందిన రాజు చత్రపతి రాజర్షి సాహు, నాలుగవ రాజర్షి సాహూ మహారాజ్ కొల్లాపూర్ సాహూ అని కూడా పిలుస్తారు. ఆయన భారత రాచరిక రాష్ట్రమైన కొల్లాపూర్ మొదటి మహారాజ్. (1900-1922) చత్రపతి సాహు మహారాజ్ ప్రజాస్వామ్యవాది అయిన, సంఘ సంస్కర్త అతని పాలనలో నిమ్న కులాలు, కులేతర సమూహాలకు రిజర్వేషన్ వ్యవస్థ కులం, మతంతో సంబంధం లేకుండా విద్యకు ప్రాప్యతను విస్తరించడం వంటి ప్రగతిశీల విధానాలను అమలు చేశారు. కళాకారులు దత్తోబ పవార్ డిక్టొభా దాల్వి ద్వారా సాహూ మారాజును డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు పరిచయం చేశారు. భీమ్రావు గొప్ప తెలివితేటలు అంటరానితనం గురించి అతని విప్లవాత్మక ఆలోచనలు మహారాజును ఆకట్టుకున్నాయి. ఇద్దరు అనేకసార్లు కలుసుకున్నారు కుల ఆధారిత రిజర్వేషన్ అందించడం ద్వారా, కుల విభజన ప్రతికూలతను తొలగించడానికి సాధ్యమైన మార్గాలను పరిశీలించారు. వారి అనుబంధం 1922 సాహు మరణించే వరకు కొనసాగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక అధ్యయన వేదిక జిల్లా ఉపాధ్యక్షుడు మోకాళ్ళ వెంకన్న, మండల అధ్యక్షుడు చుంచా బాలయ్య, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొమ్మాలు నాయక్,



గోర్ బంజారా రాష్ట్ర అధ్యక్షుడు భానోత్ మంగీలాల్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాదాసు రమేష్, బీరం శ్రీపాల్ రెడ్డి, పేరాల సురేందర్, అంబేద్కర్ యువజన సంఘం మండల నాయకుడు సింగుడాల వీరస్వామి, ఈసం పాపారావు కళాకారుల సంఘం నాయకుడు, తదితరులు పాల్గొన్నారు.

# చదివిన పాఠశాలపై మమకారంతో..తన కుమారునికి అదే పాఠశాలలో అడ్మిషన్ ఇప్పించి అందరికీ ఆదర్శంగా నిలిచిన తల్లి

**-తల్లిని సన్మానించిన ఉపాధ్యాయ బృందం**

**జయ శంకర్ భూ పాలపల్లి జిల్లా ప్రతినిధి**

**జూన్, 26 (తెలంగాణ పత్రిక):**

తాను పేదింటి కుటుంబంలో పుట్టినప్పటికీ..ప్రైవేట్ చదువులను చదివించలేని తల్లిదండ్రుల ఆర్థిక పరిస్థితిని అర్థం చేసుకుని, ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించిన విద్యా కుసుమం మిరిపూరి నాగరాణి అందరికీ ఆదర్శంగా నిలిచిన సంఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని మొట్లపల్లి గ్రామానికి చెందిన మిరిపూరి మంజుల-సమ్మయ్య దంపతుల కుమార్తె నాగరాణి నిరుపేద కుటుంబంలో




పుట్టింది. పేదరికం చదువుకు అడ్డం కాదనే విషయాన్ని ప్రపంచానికి చాటింది. చిన్నప్పటినుండి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి ఉన్నత విద్యనభ్యసించింది. ఉమెన్ అండ్ చిల్డ్రన్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ లో ఉద్యోగం పొందింది. ప్రస్తుతం తాను చిన్నప్పుడు చదువుకున్న ప్రభుత్వ పాఠశాలలో తన కుమారునికి అడ్మిషన్ ఇప్పించి అందరికీ ఆదర్శంగా నిలిచింది. ప్రైవేట్ పాఠశాలల కన్నా ప్రభుత్వ పాఠశాలలే క్రమశిక్షణకు నిలయాలని, మనం కష్టపడి చదివితే సాధించలేనిదంటూ ఏదీ ఉండదని మిరిపూరి నాగరాణి నిరూపించింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం మిరిపూరి నాగరాణిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు తోటపల్లి మహేష్, ఉపాధ్యాయులు నాగేందర్, సురేందర్, శ్రీధర్, సునీతా దేవి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గడ్డం కేశవమూర్తికి ఎన్టీఆర్ అవార్డు

**-రాష్ట్రమంత్రి సీతక్క చేతుల మీదుగా అవార్డు ప్రధానం**

**-గడ్డం కేశవామూర్తికి ఎన్టీఆర్ అవార్డు రావడం హర్షనీయం**

**-సీనియర్ జర్నలిస్ట్ వేముల మహేందర్ గౌడ్**

**జయ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, జూన్, 26 (తెలంగాణ పత్రిక):**

సీనియర్ జర్నలిస్ట్, ప్రముఖ రచయిత గడ్డం కేశవమూర్తికి మరో అత్యున్నత పురస్కారం లభించింది. విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు, సంచలన రాజకీయవేత్త, మాజీ ముఖ్యమంత్రి పద్మశ్రీ ఎన్టీ రామారావు స్మారక అవార్డును ఆయన పొందారు. విజయవాడకు చెందిన ఎక్స్ రే సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ స్వర్గీయ ఎన్టీఆర్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని ప్రముఖ సినీ నటుడు డాక్టర్ రాజేంద్రప్రసాద్ తో పాటు గడ్డం కేశవమూర్తికి ఈ అవార్డును ప్రధానం చేసింది. గురువారం రోజు ములుగు జిల్లా కేంద్రంలో రాష్ట్ర పంచాయతి రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి దనసరి సీతక్క చేతుల మీదుగా కేశవమూర్తి ఈ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను మంత్రి సీతక్క శాలువాతో సత్కరించి మెమొంటోతో పాటు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. గత మూడున్నర దశాబ్దాలుగా వివిధ దినపత్రికల్లో జర్నలిస్టుగా పనిచేస్తున్న కేశవమూర్తి ఇప్పటి వరకు అరడజన్ పుస్తకాలను స్వయంగా రచించి ప్రచురించారు. అలాగే 100 మంది ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల సక్సెస్ స్టోరీలను రాసి జనసారథులు పేరిట పుస్తకాన్ని ఆవిష్కరించారు. రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ లలో కూడా ప్రధాన భూమిక పోషించారు. మూడేళ్లపాటు వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా విశిష్ట సేవలు అందించారు. తెలంగాణ ప్రభుత్వ విశిష్ట పురస్కారంతో పాటు జాతీయస్థాయిలో అనేక అవార్డులను కేశవమూర్తి పొందారు. పేదల పెన్నిధి మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ అవార్డు ప్రధానంతో జర్నలిస్టు రంగానికి కేశవమూర్తి మరింత గౌరవం తీసుకువచ్చారని పలువురు సాహితీవేత్తలు, కవులు, కళాకారులు, పాత్రికేయులు వ్యాఖ్యానించారు. వరంగల్ వాయిస్ ఎడిటర్ కేశవమూర్తికి ఈ



అవార్డు లభించడం పట్ల వివిధ జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు, రాజకీయ వేత్తలు, అధికారులతోపాటు గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ బాధ్యులు సంతోషం వ్యక్తం చేశారు. గడ్డం కేశవామూర్తి అన్నకు ఈ అవార్డు రావడం హర్షనీయమని, జర్నలిస్టులకు ఎంతో గర్వకారణమని, ప్రస్తుతం రాణిస్తున్న జర్నలిస్టులకు ఆయన స్ఫూర్తిదాయకమని సీనియర్ జర్నలిస్ట్ వేముల మహేందర్ గౌడ్ ఆయన సేవలను కొనియాడారు.

# అంతర్జాతీయ మాదకద్రవ్య దుర్వినియోగం కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ పాల్గొన్నారు.

**సంగారెడ్డి జూన్ 26 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి టీ .మాణిక్యం.**

సంగారెడ్డి జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ, పోలీస్ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాదకద్రవ్య దుర్వినియోగం అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి ఐ బికార్యాలయం వరకు ఈ ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య. జిల్లా ఎస్పీ పరతోష్ పంకాజ్. జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ భవిష్యత్తు తరాల కోసం డ్రగస్ రైతా సమాజం నిర్మించడమే అందరి లక్ష్యమని ఆమె తెలిపారు. విద్యార్థులు పోలీసులు అందరు కలిసి మాదకద్రవ్యాలను దుర్వినియోగం కార్యక్రమం చేపట్టడంలో అందరి చేత ఉండాలని ఆమె తెలిపారు. యాంటీ డ్రెస్ విభాగంలో విద్యార్థులతో కలిసి జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎస్పీ అదనబిఎస్పి సంజీవరావు ర్యాలీలో పాల్గొన్నారు. మాదకద్రవ్యాలు అలవాటైతే భవిష్యత్ తరాలకు దేశ భవిష్యత్తు నాశనం అవుతుందని కలెక్టర్ తెలిపారు. ప్రతి ఒక్క విద్యార్థి ప్రతి ఒక్క ఉద్యోగస్తులు అందరు కలిసి డ్రెస్ ను వాడకుండా వ్యతిరేక ంగా ఉండాలని ఆమె తెలిపారు. మనమందరం కలిసి డ్రెస్ లత అంతర్జాతీయ దేశంగా మార్చాలని ఆమె తెలిపారు. ఎస్పీ మాట్లాడుతూ మత్తు పదార్థాలు ఎవరి దగ్గర ఉన్న విద్యార్థులు గాని పెద్దవారు గాని తెలియజేయాలని ఆయన తెలపడం జరిగినది. విద్యార్థులు మత్తు పదార్థాలు ఎక్కువ





వాడుతున్నారని తెలిసింది కాబట్టి ఇలాంటి వారైనా మత్తు పదార్థాలు ఉన్నాయని తెలిస్తే వారిని వదిలిపెట్టేది లేదని ఆయన తెలిసి చెప్పారు. దొరికిన వ్యక్తికి కఠినంగా శిక్షలు ఉంటాయని ఎట్టి పరిస్థితిలో విడిచిపెట్టే పని ఉండదని సమాజంలో బతికేటటువంటి ప్రతి మనిషికి భావితరాలకు మంచి పేరు తెచ్చుకొని ఉండాలని ఆయన తెలిపారు. ఇలాంటి సరదాల కోసం మత్తు పదార్థాలను వాడితే మారకద్రవ్యాలు సేవించిన కలిగి ఉన్న చట్ట ప్రకారం





నేరమని విద్యార్థి దశ నుంచి మంచి ఆలోచన నేర్చుకొని క్రమశిక్షణతో ఉండాలని ఆయన తెలపడం జరిగినది. సంగారెడ్డిలో మహా ర్యాలీ సందర్భంగా అందరూ పాల్గొనడం విశేషమని ఆయన తెలిపారు. మాదకద్రవ్యాలతో విలువైన జీవితాలను నాశనం చేసుకోరాదని అంతర్జాతీయ మార్గ ద్రవ్యాల వ్యతిరేక నిరోధక దినోత్సవం పురస్కరించుకొని గురువారం జిల్లా కేంద్రంలోని మాట్లాడారు. ఎవరు కూడా డ్రగ్స్ రైతా సమాజంగా భావించాలని వార్త తెలపడం జరిగినది. చిన్న పెద్ద లేకుండా అందరూ ర్యాలీలో పాల్గొనడం గర్వంగా ఉందని జిల్లా కలెక్టర్ తెలిపారు.

# ఆగస్టు 15 వరకు భూభారతి సమస్యలను పరిష్కరిస్తాం

### మెదక్ ఆర్డీవో రమాదేవి



**చిన్నశంకరంపేట: జూన్ 26 (తెలంగాణ పత్రిక)**

భూ భారతి రెవెన్యూ సదస్సులలో స్వీకరించిన దరఖాస్తులు అన్నింటిని పరిష్కరించేందుకు పటిష్ట కార్యాచరణ ద్వారా చర్యలు చేపట్టనున్నట్లు మెదక్ ఆర్డీవో రమాదేవి తెలిపారు. గురువారం చిన్న శంకరంపేట తహసిల్దార్ కార్యాలయానికి ఆకస్మికంగా విచ్చేసి భూభారతి దరఖాస్తులను పరిశీలించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ భూభారతి రెవెన్యూ సదస్సులో సేకరించిన దరఖాస్తులు సంబంధించి చేపట్టవలసిన చర్యలపై కార్యచరణ ప్రణాళికను ఆర్డీవో తాసిల్దారుకు డిప్యూటీ తాసిల్దారులకు ఆదేశించారని తెలిపారు. దీంతో గురువారం మధ్యాహ్నం చిన్నశంకరంపేట తాసిల్దార్ కార్యాలయంలో భూభారతి ద్వారా వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ఆమె మాట్లాడుతూ, చిన్నశంకరంపేట మండలంలో జూన్ 3 నుంచి 20 వరకు నిర్వహించిన భూభారతి రెవెన్యూ సభల్లో 2842 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఇప్పటివరకు 1188 దరఖాస్తులను, డాటా ఎంట్రీ ఆపరేటర్ల ద్వారా చేయడం జరిగిందని తెలిపారు. కేటగిరి వారిగా తీసుకున్న దరఖాస్తులపై పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తాసిల్దార్లను ఆమె ఆదేశించారు. ఆగస్టు 15 వరకు దరఖాస్తుల డాటా ఎంట్రీ చేసి పరిష్కారం చేపడతామని ఆమె పేర్కొన్నారు. 2842 దరఖాస్తులను పరిష్కారం చేయడం కోసం క్షేత్రస్థాయిలో పరిశీలన నిమిత్తం సర్వే చేయడం జరుగుతుందని తెలిపారు. భూభారతి లో సమస్యలను తీర్చేందుకు కృషి చేస్తున్నట్లు దరఖాస్తులను వేగవంతంగా పరిశీలించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ డిప్యూటీ తాసిల్దార్ రెవిన్యూ ఇన్స్పెక్టర్ సిబ్బంది పాల్గొన్నారు

# జీజీహెచ్, మెడికల్ కళాశాలలను సందర్శించిన కలెక్టర్, హెల్త్ డైరెక్టర్

### అందుబాటులో ఉన్న సదుపాయాల పరిశీలన

### వైద్య విభాగాల అధిపతులతో సమీక్ష

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూన్ 26:**

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, వైద్య కళాశాలలను కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, రాష్ట్ర వైద్యారోగ్య శాఖ సంచాలకులు డాక్టర్ రవీందర్ నాయక్ గురువారం సందర్శించారు. వివిధ విభాగాలను సందర్శించి అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించారు. ఆసుపత్రిలో ఐ.సీ.యు, ఆర్.ఐ.సీ.యు, ల్యాబ్, బ్లడ్ బ్యాంకు, టీ.హబ్ తదితర వాటిని తనిఖీ చేశారు. వైద్య కళాశాలలో ఫిజియాలజి, అనాటమీ, హెమటాలజి ల్యాబులు, లైబ్రరీ, లెక్చర్ హాల్ ఇతర విభాగాలను సందర్శించారు. అనంతరం జీజీహెచ్ సూపరింటెండెంట్ ఛాంబర్లో ఆయా విభాగాల అధిపతులతో సమావేశమై అన్ని అంశాలపై కూలంకషంగా చర్చించారు. ఒక్కో విభాగం వారీగా రోగులకు అందిస్తున్న వైద్య సేవలు, డాక్టర్లు, సిబ్బంది ఖాళీలు, అందుబాటులో ఉన్న సౌకర్యాలు, ఇంకనూ కొత్తగా సమకూర్చాల్సిన సదుపాయాలు తదితర వాటి గురించి కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. జాతీయ మెడికల్ కౌన్సిల్ (ఎన్ఎంసీ) మార్గదర్శకాలకు అనుగుణంగా సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని అధికారులకు



సూచించారు. ఈ మేరకు కొత్తగా ఏయే సదుపాయాలు, వైద్య పరికరాలు, యంత్రాలు అవసరం అన్నది గుర్తిస్తూ సమగ్ర నివేదిక సమర్పించాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్, మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ శివప్రసాద్ లను ఆదేశించారు. ఈ నివేదికను అనుసరిస్తూ సదుపాయాల మెరుగుదల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతామని తెలిపారు. ఆసుపత్రి, మెడికల్ కాలేజీల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు ఉన్నా, తమ దృష్టికి తేవాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలనే సంకల్పంతో ప్రభుత్వం అవసరమైన అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా కృషి చేస్తోందని అన్నారు. ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా ప్రజలకు సంతృప్తికరంగా వైద్య సేవలు అందించాలని, ఎక్కడైనా లోటుపాట్లు ఉంటే వాటిని సరిదిద్దుకోవాలని సూచించారు. అన్ని విభాగాల పనితీరు మరింతగా మెరుగుపడేలా అంకితభావంతో విధులు నిర్వర్తించాలని, వైద్య సేవల్లో జిల్లాకు మంచి పేరు తేవాలని అన్నారు. తాను క్రమం తప్పకుండా ఆసుపత్రిని తనిఖీ చేస్తానని, వైద్య సేవల్లో నిర్లక్ష్యానికి తావు లేకుండా ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని అన్నారు. జీజీహెచ్ ఆధ్వర్యంలో అందిస్తున్న అధునాతన వైద్య సేవల గురించి ప్రజలకు తెలిసేలా చూడాలని, తద్వారా ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరు పట్ల ప్రజల్లో నమ్మకం పెంపొందుతుందని సూచించారు. వైద్య కళాశాలలో జాతీయ మెడికల్ కౌన్సిల్ నిబంధనలు, మార్గదర్శకాలకు అనుగుణంగా అవసరమైన అన్ని వసతులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, తద్వారా ఎన్ఎంసీ అనుమతుల మంజూరీలో ఇబ్బందులకు ఆస్కారం ఉండదని కలెక్టర్ సూచించారు. వైద్య విద్యార్థులు సంఖ్యకు అనుగుణంగా ప్రొఫెసర్ లు, అసిస్టెంట్, అసోసియేట్ ప్రొఫెసర్లు, బోధనేతర సిబ్బంది ఉండాలన్నారు. ఆయా విభాగాలలో ఖాళీలు ఉంటే, వాటి వివరాలను సమర్పించాలని కళాశాల ప్రిన్సిపాల్ కు సూచించారు. వీరి వెంట డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ, వైద్య విభాగాల అధిపతులు ఉన్నారు.

# ఎస్ కె ఎన్ ఆర్ కళాశాల లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



**జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక)**

**జూన్ 26**

జగిత్యాల పట్టణ 15వ వార్డు ఎస్ కె ఎన్ ఆర్ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో అమృత్ 2.0 పథకం లో భాగంగా 2 కోట్ల 50 లక్షలతో 15 లక్షల లీటర్ల సామర్థ్యం గల వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్.అంతకుముందు ఎన్ సి సి గౌరవ వందనం స్వీకరించారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ స్పందన,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,ప్రిన్సిపాల్ అశోక్,మాజీ కౌన్సిలర్ తోట మల్లికార్జున్,అడువాల లక్ష్మణ్ జ్యోతి, ఎ ఓ శ్రీనివాస్, డి ఇ వరుణ్,మాజీ మున్సిపల్ కౌన్సిలర్ లు,నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# దేవాదాయ భూమి జోలికి వస్తే బీజేపీ ఉపేక్షించదు

### గజ్వేల్ పట్టణ బీజేపీ అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్

**గజ్వేల్ టౌన్, జూన్ 26,(తెలంగాణ పత్రిక)**

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని సర్వే నంబర్ 338 స్థానిక శివాలయానికి సంబంధించిన భూమిని ప్రభుత్వం మాకు కేటాయించిందని గజ్వేల్ కి చెందిన కొందరు వ్యక్తులు భూమిని కబ్జా చేసే ప్రయత్నం చేస్తున్నారని గురువారం గజ్వేల్ ఆర్డిఓ, ఎమ్మార్వోలకు వినతి పత్రం అందించిన గజ్వేల్ బిజెపి నాయకులు.ఈ సందర్భంగా గజ్వేల్ పట్టణ బిజెపి అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్, బిజెపి నాయకులు నాగు ముదిరాజ్ లు మాట్లాడుతూ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని సంగాపూర్ రోడ్ లో గల సర్వే నంబర్ 338 స్థానిక శివాలయం దేవస్థానానికి సంబంధించిన భూమిని గత ప్రభుత్వం కొంతమేర ఆ భూమిలో ప్రస్తుతం ఐఓసి ప్రభుత్వ కార్యాలయాన్ని నిర్మించింది, మిగిలిన భూమి ప్రస్తుతం ఆ కార్యాలయం వెనకాల ఖాళీగా ఉంది, ఆ భూమిని మాకు నష్టపరిహారం కింద కేటాయించిందని గజ్వేల్ కి చెందిన కొందరు వ్యక్తులు భూమిని కబ్జా చేసే ప్రయత్నం చేస్తున్నారు దానిని కాపాడాలని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పరిధిలో గతంలో జరిగిన అభివృద్ధి సందర్భంగా చాలామంది భూములు నివాసాలను



కోల్పోయారు దానికి తగిన నష్ట పరిహారం నగదు రూపంలో ఇవ్వడం జరిగింది, ఎవరికి భూమికి బదులు భూమి అని ఎక్కడ ఇవ్వలేదు, ప్రస్తుతం కోర్టు పరిధిలో దేవాదాయ శాఖ ఆధీనంలో ఉన్న కొన్ని కోట్లు విలువ చేసే దేవాలయ భూమిని మాకు ఇచ్చారని కొంతమంది కాగితాలు చూపించి కబ్జా చేసే ప్రయత్నం చేస్తున్నారు అని భారతీయ జనతా పార్టీ దృష్టికి రావడంతోనే భూమిని కాపాడాలి అని డిమాండ్ చేస్తున్నాం, గతంలో ప్రభుత్వం మారగానే కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారుల కన్ను పడిందని తెలియగానే భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పోరాటానికి దిగుతామని తెలియజేయగానే వెనుకడుగేశారన్నారు. ఇప్పుడు కూడా భారతీయ జనతా పార్టీ దేవాదాయ భూమి పరిరక్షణ కోసం ఎట్టి పరిస్థితుల్లో వెనుకడుగు వేయదని, ప్రైవేట్ వ్యక్తులకు ఎటువంటి కేటాయిం



పులు చేసిన గజ్వేల్ ప్రజలందరినీ హిందువులందరినీ ఏకం చేసి పోరాటం చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో గజ్వేల్ బిజెపి సీనియర్ నాయకులు ఉప్పల మధుసూదన్, మన్నేం శశిధర్ రెడ్డి, నత్తి శివకుమార్, సిల్వేరు జనార్ధన్ , చేప్యాల వెంకట్ రెడ్డి, నాగు ముదిరాజ్, భాస్కర్ రెడ్డి, పెండ్యాల శ్రీనివాస్, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ బిజెపి ప్రధాన కార్యదర్శిలు నాయిని సందీప్ కుమార్, మాద్దురి నరసింహ ముదిరాజ్, గజ్వేల్ మండల ప్రధాన కార్యదర్శులు బార్ అరవింద్, ఇప్పా స్వామి, గజ్వేల్ పట్టణ కోశాధికారి హరి కుమార్, శక్తి కేంద్ర సహ ప్రముఖ్ బాల రాజు, బిజెపి పోలింగ్ బూత్ అధ్యక్షులు కాల్ల సాయి కుమార్, గడియారం రాజేశ్వర్ చారి, ఎలేశ్వరం ఎల్లం, తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో పలు ప్రైవేట్ పాఠశాలలో పుస్తకాల పేరుతో నిలువు దోపిడీ మరియు అధిక ఫీజుల వసూళ్ళు,

### పట్టించుకోని మండల ,జిల్లా విద్యాశాఖ అధికారులు

**వాంకిడి (తెలంగాణ పత్రిక):- జూన్ 26**

వాంకిడి ప్రైవేట్ పాఠశాలల్లో పుస్తకాల మరియు ఇతర సామగ్రి పేరుతో వ్యాపారం జరుగుతున్నది...వాస్తవం గా ప్రభుత్వం ముద్రించే పుస్తకాలను మాత్రమె అన్ని పాఠశాలలో ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలలో బోధించాలి. కానీ ప్రైవేట్ పాఠశాలలో ఒక్కో పాఠశాల ఒక్కో పబ్లికేషన్ సంస్థ ముద్రించిన పుస్తకాలను మరియు టై,బెల్ట్,ఏకరూప దుస్తులు, బూట్లు మరియు నోట్ బుక్ లు అధిక ధరలకు తల్లిదండ్రులు తీసుకొని వచ్చి పాఠశాలలో అమ్ముతున్నారు.. ఈ పుస్తకాలను మరియు సామగ్రిని తప్పక మా పాఠశాల లోనే కొనల్సింది గా నిబంధన విధిస్తుండటంతోవి తమకు భారమైన తమ పిల్లల కోసం కొనుగోలు చేస్తున్నారు...మరియు ఫీజుల విషయం లో కూడా ప్రైవేట్ పాఠశాలలు నర్సరీ నుండి 10 వ తరగతి వరకు ఇష్టం వచ్చినట్టు ఫీజులు వసూలు చేస్తున్నాయి. కావున ఈ రెండు అంశాలను మండల మరియు విద్యాశాఖ అధికారులు దృష్టి సారించి, మండల కేంద్రంలో అన్ని పాఠశాలను తనిఖి చేసి ,పాఠశాలలో పుస్తకాలు ,ఇతర సామగ్రి ని అమ్మకుండా మరియు అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాల లపై తగిన చర్యలు తీసుకోవాలని తల్లి దండ్రులు కోరుకుంటున్నారు...

# నిబంధనలకు విరుద్ధంగా మురికి కాల్వపై సీసీ నిర్మాణం..

### పంచాయతీ కార్యాలయం ఎదుటే అయిన పట్టించుకోని పంచాయతీ కార్యదర్శి

### పలు మార్లు ఫిర్యాదులు వెళ్లిన స్పందన కరువు

**గజ్వేల్, జూన్ 26,(తెలంగాణ పత్రిక):**

గజ్వేల్ నియోజకవర్గం కుకునూరుపల్లి మండల కేంద్రంలో పంచాయతీ నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ మురికి కాల్వపై ఒక ప్రయివేట్ దుకాణ యజమాని సీసీ తో ర్యాంపు నిర్మాణం చేసుకున్న అధికారులు పట్టించు కోవడం లేదు. ప్రభుత్వ, పంచాయతీ రాజ్ శాఖ నిబంధనల ప్రకారం రాజీవ్ రహదారికి 50ఫీట్ల లోపల ఉండవల్సిన నిర్మాణం రాజీవ్ రహదారికి ఆనుకొని చేయడం పట్ల పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. మండల కేంద్రం, మేజర్ గ్రామ పంచాయతీలో, గ్రామ పంచాయతీ కార్యాలయం



ఎదుటే నిర్మాణం చేపట్టడం పట్ల అధికారుల అండదండలతోనే ఇదంతా జరిగిందని ప్రజలు చర్చించుకుంటున్నారు. పలు మార్లు ఈ విషయం పట్ల కుకునూరుపల్లి పంచాయతీ కార్యదర్శికి ఫిర్యాదు చేసిన పట్టించ్చుకోకపోవడం, నిర్లక్ష్య సమాధానం ఇవ్వడం పట్ల పంచాయతీ కార్యదర్శి ఆశీస్సులతోనే ఆ దుకాణ యజమాని రోడ్డుపైనే తన హార్డ్ వేర్ కు సంబందించిన అన్ని వస్తువులు రోడ్డుపైనే పెట్టి అమ్మకాలు చేయడం, గతంలో కొంతమంది ద్విచక్ర వాహనదారులు కూడా అదుపు తప్పి కింద పడి స్వల్ప గాయల పాలైన, అధికారులు మాత్రం చూసి చూడనట్టు వదిలేస్తున్నారు. ఆ యజమానికి నోటీసులు పంపి, నిర్మాణం తొలగించే ప్రయత్నం ఇసుమంతా కూడా చేయడం లేదు. గ్రామ పంచాయతీ నిబంధనల ప్రకారం రెండు అంతస్తుల వరకే నూతన గృహాలు నిర్మాణం చేసుకోవాలన్న నిబంధనలు ఉన్న, ఎలాంటి అనుమతులు లేకుండా నాలుగు అంతస్తులు నిర్మాణం చేసుకోవడం, ప్రస్తుతం సీసీ ర్యాంపు ఉన్న నిర్మాణం కొంత ప్రభుత్వ భూమిలో కూడా ఉందని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆ నిర్మాణం తొలగించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ.

**కోదాడ : జూన్ 26(తెలంగాణ పత్రిక)**



వాసవి క్లబ్ కోదాడ ఆధ్వర్యంలో డాన్ టు డెస్క్ కార్యక్రమంలో భాగంగా వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ వి 104 ఏ సూచన మేరకు గురువారం కోదాడ పటట్ణ శ్రీనగర్ కాలనీలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలను వాసవి క్లబ్ అధ్యక్షులు సేకు శ్రీనివాసరావు అందజేశారు.ఈ సందర్భంగా యస్ యస్ రావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలు అందజేయడం అభినందనీయం అని అన్నారు.ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ సెక్రెటరీ పత్తి నరేందర్ కోశాధికారి వెంపటి ప్రసాద్ ఆర్ సి బెలిదే భరత్ కుమార్, ఐపిసి చల్లా విజయ శేఖర్, జడ్ సి వంగవీటి నాగరాజు, డిపిఓ ఇమ్మడి సతీష్ బాబు,ఉపాధ్యక్షులు చిత్తలూరి భాస్కర్, గుడుగుంట్ల సాయి,పాఠశాల హెడ్ మాస్టర్ డి. భూపాల్ రెడ్డి,ఉపాధ్యాయులు సింధు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలను అందజేసిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

**పరకాల నియోజకవర్గం జూన్ 26**

**తెలంగాణ పత్రిక**





పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం యందు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు అధికారులతో కలిసి ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని, అలాగే పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.ప్రభుత్వం సూచించిన నిబంధనల మేరకు ఇండ్లను నిర్మించుకోవాలని,ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు త్వరితగతిన ఇంటి నిర్మాణ పనులు చేపట్టాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఉచిత ఇసుక పంపిణీ చేస్తామని, 450రూ టన్ను కంకర అందజేస్తామని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్యం వలన ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని అన్నారు.అలాగే 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూ గ్యాస్ సిలిండర్,ఏక కాలంలో రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, తదితర సంక్షేమ పథకాలను అందిస్తున్నామని అన్నారు

# గాజర్ల రవన్న కుటుంబాన్ని పరామర్శించిన ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి

**తెలంగాణ పత్రిక ,చిట్యాల:**



టేకుమట్ల మండలంవెలిశాల గ్రామానికి చెందిన మావోయిస్టు నేత గాజర్ల రవి అలియాస్ గణేష్ ఇటీవల ఎన్కౌంటర్లో మృతి చెందాగా గురువారం తొమ్మిదవ రోజు కార్యక్రమంలో పాల్గొని ఆయ న కుటుంబ సభ్యులను ప్రొఫెసర్ జయ శంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి పరామర్శించారు. అనంతరం రవన్న చిత్రప టానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో ఫౌండేషన్ చిట్యాల మండల్ ప్రెసిడెంట్ లావుడియా రాజు నాయక్, ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షులు దుగ్యాల స్వామి, చంద్రగిరి శ్రీకాంత్ ,తదితర సభ్యులు పాల్గొన్నారు

# బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

**తెలంగాణ పత్రిక ,చిట్యాల:**



మండలం కేంద్రంలోని ఏలేటిరామయ్య పల్లి గ్రామ శివారులో బుధవారం సాయంత్రం ద్విచక్రవాహనం, డీసీఎం వ్యాన్ ఢీకొని ఇద్దరు యువకులు మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ విషయం తెలుసుకున్న భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి చిట్యాల సివిల్ దవాఖానాలో బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ గొర్రె సాగర్, అల్లం రవీందర్ ఉన్నారు.

# అక్రమ లింగనిర్ధారణ చేస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేసిన టాస్క్ ఫోర్స్ పోలీసులు



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా జూన్ 26)
గత కొంతకాలంగా స్థానిక పంపింగ్ వెల్ రోడ్డులో ప్రయివేటు ఎలెక్ట్రిషియన్ గా పని చేస్తున్న అన్నవరపు అంజిరెడ్డి తన ఇంట్లో అక్రమ లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహణ స్కానింగ్ పరికరాలను స్వాధీనం చేసుకుని త్రీ టౌన్ పోలీసు స్టేషన్లో అప్పగించిన టాస్క్ ఫోర్స్ పోలీసులు నిందిత్యునిపై పిఎన్డీటీ 1994 చట్ట ప్రకారం పలు సెక్షన్లతో కేసు నమోదు ఈ ఆపరేషన్ సమర్ధవంతంగా నడిపించి నిందితున్ని అరెస్ట్ చేసి చట్టానికి అప్పగించిన టాస్క్ ఫోర్స్ ఏసీపీ రవి,ఇతర సిబ్బందిని ప్రజలు అభినందిస్తున్నారు

# రైతు భరోసా సంబరాలలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అనుదీప్ దూరిశెట్టి పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ





(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా జూన్ 26)
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతన్నలకు ఇచ్చిన మాట ప్రకారం సుమారు 70 లక్షల తెలంగాణ రైతులకు దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్ల రూపాయలు పైగా రైతు ఖాతాలో జమ చేసిన సందర్భంగా కూసుమంచిలోనీ రైతు వేదికలో మంగళవారం రైతు భరోసా విజయోత్సవ సంబరాలలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అనుదీప్ దూరిశెట్టి పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ ఏ డి ఏ సరిత ఇతర అధికారులు కాంగ్రెస్ మండల నాయకులు మరియు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## మారకద్రవ్యాల నిర్మూలన మనందరి బాధ్యత

- యాంటీ డ్రగ్స్ అవేర్నెస్ వారోత్సవాల సందర్భంగా నిజామాబాదు పోలీస్ కమీషనర్ శ్రీ పి. సాయి చైతన్య, స్కూల్ విద్యార్థిని విద్యార్థులతో పాత కలెక్టర్ కార్యాలయం నుండి రాజీవ్ గాంధీ ఆడిటరియం వరకు ర్యాలీ నిర్వహించి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల వాడకం వల్ల కలిగే అనర్థాల గురించి అవగాహన కల్పించారు
- గంజాయి ఇతర మత్తు పదార్థాల రహిత జిల్లాకు ప్రతి ఒక్కరూ సహకరించాలి
- మారకద్రవ్యాల నిర్మూలన మనందరి బాధ్యత
- డ్రగ్స్ మహమారిని తరిమేద్దాం డ్రగ్స్ రహిత సమాజాన్ని భావితరాలకు అందిద్దాం
- మత్తు చేస్తుంది జీవితాన్ని చిత్తు
- ముఖ్యంగా యువత ఆనందం కొరకు అలవాటు చేసుకుని జీవితాలు నాశనం చేసుకోవద్దు





నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూన్ 26:
నిజామాబాదు పోలీస్ కమీషనర్ సాయి చైతన్య, మాట్లాడుతూ యాంటీ డ్రగ్స్ అవేర్నెస్ వారోత్సవాల సందర్భంగా నిజామాబాదు విద్యార్థిని విద్యార్థులకు, ప్రజలకు యువకులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు .పిల్లలు ఏం చేస్తున్నారో తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు గమనిస్తూ ఉండాలని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో 2015 సంవత్సరం వరకు దాదాపు 15 లక్షల మంది ఈ డ్రగ్స్ కు బానిసలు అయినట్టు రికార్డులో ప్రకారంగా చేయుచున్నది. ఈ డ్రగ్స్ నియంత్రణ కోసం కష్టపడే వారు ప్రతి ఒక్కరూ ఒక సైనికుడిలా పనిచేయాలని , యువత ఎంతో బంగారు భవిష్యత్తు కలిగి ఉండవలసిన వారు కొంతమంది చెడు మార్గాల వైపు ఆకర్షితులవుతున్నారని మత్తుకు అలవాటు పడి గంజాయి అలవాటు చేసుకుని జీవితాలు నాశనం చేసుకుంటున్నారని వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలు సేవించేవారు వారి మానసిక స్థితిని కోల్పోయి నేరాలు చేసే అవకాశం ఉంటుందన్నారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు మానవుల ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం చూపుతాయని ప్రధాన అవయవాలు దెబ్బతినే అవకాశం ఉన్నదని తెలిపారు. డ్రగ్స్ రహిత తెలంగాణ సమాజం కొరకు అందరూ కృషి చేయాలని సూచించారు. ప్రతి ఒక్కరము డ్రగ్స్ కు దూరంగాఉందాం బంగారు తెలంగాణ సాకారం చేసుకుందాం అని తెలియజేశారు.ఇట్టి డ్రగ్స్ ర్యాలీ పోలీస్ కమీషనర్ గారు జండా ఊపి ప్రారంభించిన తదుపరి పాత కలెక్టర్ కార్యాలయం నుండి ప్రారంభమై జిల్లా ఫైర్ స్టేషన్ , రాష్ట్రపతి రోడ్డు , ఖలీల్ వాడి, రాజీవ్ గాంధీ ఆడిటరియం వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ కరోలినా ఛాంగ్ ఎన్.మావీ , నిజామాబాదు అదనపు పోలీస్ కమీషనర్ ( అడ్మిన్ ) శ్రీ బస్వా రెడ్డి, డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీమతి రసూల్ బి , ఎక్సైజ్ సూపరెండెంట్ శ్రీ మల్లారెడ్డి, డిప్యూటీ కమిషనర్ శ్రీ సోమిరెడ్డి, నిజామాబాదు ఏ సీ పీ రాజా వెంకట్ రెడ్డి, మరియు విద్యార్థులు, ఎన్సీసీ క్యాడేట్స్, అంగన్వాడీ టీచర్స్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి అవినీతి చక్రవర్తి-కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు

- రూ.2 లక్షల కోట్లు అప్పులు తెచ్చి కమీషన్లు మెక్కిండు
- తెచ్చిన అప్పులు ఎందుకు ఖర్చు చేశారో శ్వేతపత్రం విడుదల చేయాలి
- తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం దివాళా తీయిస్తోంది
- అప్పులు రీ పేమెంట్ చేయక డిఫాల్ట్ అయ్యే పరిస్థితిని తెచ్చింది
- పోలవరం - బనకచర్ల ప్రాజెక్టుకు ఒప్పుకున్నదే రేవంత్ రెడ్డి
- పూణే మెట్రోకు నిధులిచ్చి.. హైదరాబాద్ మెట్రోకు కేంద్రం మొండిచేయి చూపింది
- ఇద్దరు కేంద్ర మంత్రులు, ఎనిమిది మంది ఎంపీలుండి ఏం లాభం

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూన్ 26:
సీఎం రేవంత్ రెడ్డి అవినీతి చక్రవర్తి అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతిపై త్వరలోనే పుస్తకం ప్రచురించి రాష్ట్రమంతా పంచుతామన్నారు. గురువారం ఉదయం తన నివాసంలో మీడియాతో మాట్లాడారు. గతంలో ఒక నాయకుడి కరప్షన్ పై పుస్తకం వేశారని.. రేవంత్ రెడ్డి.. అవినీతిలో చక్రవర్తి కాబట్టి ఆయన అవినీతిపై పుస్తకంలో సమగ్రంగా వివరిస్తామన్నారు. కేవలం 18 నెలల్లోనే రూ.2 లక్షల కోట్ల అప్పులు తెచ్చి కాంట్రాక్టర్లకు బిల్లులు ఇచ్చి రేవంత్ రెడ్డి కమీషన్లు మెక్కాడని ఆరోపించారు. కొత్తగా ఒక్క పథకం అమలు చేయకుండా, ఒక్క పింఛన్ మంజూరు చేయకుండా, పింఛన్లు పెంచకుండా, మహిళలకు నెలకు రూ.2,500 ఇవ్వకుండా అప్పు తెచ్చిన రూ.2 లక్షల కోట్లు ఏం చేశారని ప్రశ్నించారు. తెచ్చిన అప్పులపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ పాలనలో క్రమశిక్షణతో లోన్లు రీ పేమెంట్ చేసి ఏ గ్రేడ్ రేటింగ్ లో ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని రేవంత్ రెడ్డి డిఫాల్ట్ స్టేట్ స్థితికి దిగజార్చారని మండిపడ్డారు.రాష్ట్రంలో ఇరిగేషన్ ప్రాజెక్టుల కోసం రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్ (ఆర్ఈసీ) నుంచి తెచ్చిన లోన్లను రేవంత్ రెడ్డి ప్రభుత్వం సరైన సమయానికి తిరిగి చెల్లించడం లేదన్నారు. ఇన్ స్టాల్ మెంట్ల పేమెంట్ లో డిఫాల్ట్ స్టేజీకి రాష్ట్రాన్ని తీసుకువచ్చారని.. అందుకు ఆర్ఈసీ రాసిన లేఖనే సాక్షమని అన్నారు. తాను ఆధారాలు లేకుండా ఒక్క మాట మాట్లాడనని.. పూర్తి ఆధారాలతోనే ఈ విషయాలు బయట పెడుతున్నానని చెప్పారు. ముఖ్యమంత్రి మాటకు ముందు కేసీఆర్ గారి చేసిన అప్పులు తిరిగి చెల్లించడానికే అప్పులు చేస్తున్నామని చెప్తున్నారని.. ఆయన చెప్పేవన్ని శుద్ధ అబద్ధాలని ఆర్ఈసీ లేఖతో తేలిపోయిందన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అత్యంత ఆర్థిక క్రమశిక్షణతో వ్యవహరించారని తెలిపారు. ప్రాజెక్టులు, ఇతర మౌలిక సదుపాయాల కోసం తెచ్చిన అప్పులను క్రమం తప్పకుండా రీ పేమెంట్ చేశారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్ఈసీకి చెల్లించాల్సిన రూ.1,320 కోట్లను ఈనెల 28వ తేదీలోపు చెల్లించాలని లేఖ రాసిందని.. సమయానికి రీపేమెంట్ చేయకపోతే దివాళాగా పరిగణించాల్సి వస్తుందని కూడా హెచ్చరించిందని అన్నారు. కేసీఆర్ హయాంలో ఎన్ని ప్రాజెక్టులు నిర్మించినా ఏ ఒక్క కాంట్రాక్టర్ కు మొబిలైజేషన్ అడ్వాన్సులు ఇవ్వలేదని.. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మళ్లీ మొబిలైజేషన్ అడ్వాన్స్ ల సంస్కృతి మొదలైందన్నారు. కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం అనే ప్రాజెక్టు కోసం మేఘా ఇంజనీరింగ్ సంస్థకు రూ.600 కోట్లు, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి చెందిన రాఘవ కన్ స్ట్రక్షన్స్ కు మరో రూ.600 కోట్ల అడ్వాన్స్ ఇచ్చారని తెలిపారు. చెంచా మట్టి కూడా తీయకుండా ఒక్క ప్రాజెక్టుకే రూ.1,200 కోట్ల ముందస్తు చెల్లింపులు చేయడంలో ఆంతర్యమేమిటో చెప్పాలని డిమాండ్ చేశారు.2024 జూలై 6వ తేదీన ప్రజాభవన్ లో రేవంత్ రెడ్డితో సమావేశమైన తర్వాతే చంద్రబాబు నాయుడు పోలవరం - బనకచర్ల లింక్ ప్రాజెక్టును తెరపైకి తెచ్చారని అన్నారు. 2016లో పోలవరం నుంచి బనకచర్ల లింక్ అనే ప్రాజెక్టు ప్రస్తావనే లేదన్నారు. రేవంత్ రెడ్డి తప్పుడు ప్రచారంతో కేసీఆర్ పై బురద చల్లాలని చూస్తున్నారని అన్నారు. కేసీఆర్ కలలో కూడా తెలంగాణకు నష్టం చేయరని అన్నారు. బనకచర్ల ప్రాజెక్టుతో ఒక్క ఎకరం కూడా కొత్త ఆయకట్టు లేదని ఆంధ్రా మేధావులు సైతం చెప్తున్నారని.. మేఘా



ఇంజనీరింగ్ సంస్థకు లాభం చేయడానికే ఈ ప్రాజెక్టు చేపట్టారని అన్నారు. రేవంత్ రెడ్డి ఇప్పటికి కూడా పోలవరం - బనకచర్లపై అపెక్స్ కౌన్సిల్ మీటింగ్ పెట్టాలని డిమాండ్ చేయడం లేదన్నారు. చంద్రబాబుకు వ్యతిరేకంగా మాట్లాడాలంటేనే రేవంత్ రెడ్డి భయపడుతున్నారని అన్నారు. చంద్రబాబుకు రేవంత్ రెడ్డి హైదరాబాద్ బిర్యానీ తినిపించి గోదావరి నీళ్లను గిఫ్ట్ ప్యాక్ గా ఇచ్చారని అన్నారు. ఆంధ్రా బిర్యానీ ఎట్లా ఉంటుందో గతంలోనే కేసీఆర్ చెప్పారని అన్నారు.పోలవరం ముంపు సమస్యను చర్చించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రగతి ఎజెండాలో చేర్చి చివరి నిమిషంలో చర్చను ఎత్తివేసిందని మండిపడ్డారు. భద్రాచల రాముడు పోలవరంలో మునుగుతున్నా తెలంగాణ నుంచి ఎన్నికైన 8 మంది బీజేపీ ఎంపీలు ఎందుకు నోరెత్తడం లేదని ప్రశ్నించారు. భద్రాచలం పట్టణాన్ని ఆనుకుని ఉన్న ఐదు గ్రామాలు వెంటనే తెలంగాణలో విలీనం చేయాలని డిమాండ్ చేశారు. పూణే మెట్రో రైల్ కు కేంద్ర కేబినెట్ లో రూ.3,500 కోట్లు ఇస్తూ నిర్ణయం తీసుకున్నారని.. హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్టుకు ఎందుకు నిధులు ఇవ్వలేదని నిలదీశారు. రాష్ట్రం నుంచి ఎన్నికైన బీజేపీ ఎంపీలకు నిధులు తెచ్చే సత్తా లేదని మండిపడ్డారు.

# కమలాపూర్ మండలంలో రైతు భరోసా సంబరాలు

**సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం**

**9 రోజులలో 9వేల కోట్ల రూపాయలను విడుదల చేసిన ఘనత సీఎందే**

కమలాపూర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (జూన్ 26)
హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలో రైతు భరోసా సంబరాల్లో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ గారి చిత్రపటానికి పాలాభిషేకం , స్వీట్స్ పంపిణీ చేసిన నాయకులు రైతులు రాష్ట టీపీసీసీ ఓబీసీ నాయకులు తౌటం రవీందర్ మరియు మండల కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పోడేటి భిక్షపతి విలేకరుల సమావేశంలోఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రైతు భరోసా



తొమ్మిది రోజులలో 9 వేలకోట్ల రూపాయలు రైతుల ఖాతాలలో జమ చేయడం గొప్ప విషయం అన్నారు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన 6 గ్యారంటీలో ఒకటైన రైతు భరోసా పథకంలో రైతులకు నేరుగా వారి అకౌంట్లో 9000 వేయిల కోట్లు రూపాయలు జమ చేయడం జరిగింది, ఈ పథకం 16వ తేదీ నుడి నిధుల విడుదల ప్రారంభించి ఈరోజుకి 100 శాతం వ్యవసాయ భూముల కు రైతు భరోసా నిధులు విడుదల చేయడం జరిగింది, రాష్ట్రవ్యాప్తంగా తొమ్మిది రోజులలో 9,000 కోట్లు రూపాయలు రైతు భరోసాగా నిధులు విడుదల చేసి ఇప్పటివరకు 1 కోటి49 లక్షల 39వేల 111 ఎకరాల కు రైతు భరోసా అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందన్నారు, కాంగ్రెస్ రైతులకు రైతు కుటుంబాల పక్షపాతి అని అన్నారు మండల కాంగ్రెస్ నాయకులుపుల్లూరి శ్రీనివాస రావ్ మాజీ ఎంపీపీ మాట్ల రమేష్ తడక రాణి శ్రీకాంత్ ఇల్లంతకుంట దేవస్థానం డైరెక్టర్ నారాయణరెడ్డినాయకులు వాసాల శ్రీనివాస్ బొల్లం రాజిరెడ్డి పర్షారములు మౌతం రమేష్ బాలాజీ చిలువేరు రవి జూపాక ఈస్టర్ పుల్ల శోభన్ శనిగరపు రమేష్ పుల్ల రామస్వామి తాళ్లపల్లి గణేష్ పెర్క చక్రపాణి గోపాల్పూర్ రమేష్ యూత్ కాంగ్రెస్ నాయకులు చేరాల రోహిత్ శ్రీకాంత్ నవీన్ శ్రీనివాస్ రాజేష్ ఎన్ ఎస్ యూ ఐ వంశీ తదితర నాయకుల పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**జిల్లా కలెక్టర్ హనుమంతరావు**

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జూన్ 26 (తెలంగాణ పత్రిక)
వివిధ సమస్యలతో ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే పేషెంట్లకు మెరుగైన వైద్య చికిత్స అందించే విధంగా డాక్టర్లు,సిబ్బంది అందుబాటులో ఉండాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.గురువారం రోజున రామన్న పేట లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఆసుపత్రిలోని పరిసరాలను పరిశీలించి అక్కడ ఉన్న పరిస్థితులను,రోగులకు అందిస్తున్న వైద్య సేవలను క్షుణంగా పరిశీలించారు.అటెండెన్స్ రిజిస్టర్ ను పరిశీలించి,వైద్య సిబ్బంది ఎంత మంది ఉన్నారని,ఎంత మంది విధులు నిర్వహిస్తున్నారని ఆరా తీశారు.ఐదుగురు డాక్టర్ లకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు.విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉంటే ఎందుకు సస్పెండ్ చేయకూడదో తెలియజేయ వచ్చాన్నారు.విధులకు హాజరు కానీ డాక్టర్స్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు.ఐదుగురు డాక్టర్ లు విధులకు హాజరు కాకపోవడం డాక్టర్ ల పై ఆగ్రహం వ్యక్తం చేశారు.డాక్టర్స్ సమయ పాలన పాటించాలని సమయ పాలన పాటించని వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.సిబ్బంది సూపరిండెంట్ దగ్గర లీవ్ మంజూరీ కాకముందే ఎలా లీవ్ తీసుకుంటారని సూపరిండెంట్ పై





ఆగ్రహం వ్యక్తంచేశారు.అందరూ సిబ్బంది సెలవు పై వెళితే హాస్పిటల్ కి వచ్చే పేషెంట్లను ఎవరు పట్టించుకుంటారని ప్రశ్నించారు. సిబ్బంది లీవ్ లెటర్స్ ని పరిశీలించడం జరిగింది.అత్యవసర విభాగం సిబ్బంది అందరూ అందుబాటులో ఉండాలని ఆదేశించారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఎన్ని సాధారణ ప్రసవాలు జరుగుతున్నాయని, ఎంత మంది పేషంట్లు వస్తారని పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు.గర్భిణీ స్త్రీలు ప్రసవం కోసం వచ్చే వారితో ప్రేమగా మాట్లాడి వారిని డెలివరీ అయినా తర్వాత సురక్షతంగా ఇంటికి పంపాలని సూచించారు.వచ్చిన రోగులకు వెయిటింగ్ హాల్ లో వసతులు మరియు అన్ని సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. శానిటేషన్ సిబ్బంది హాస్పిటల్ ని శుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. ఆసుపత్రికి వచ్చిన రోగులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఓపి ని తనిఖీ చేశారు. రోజుకి ఎంత మంది పేషెంట్లు వస్తున్నారని అడిగి తెలుసుకున్నారు.అవుట్,ఇన్ పేషెంట్ల రిజిస్టర్ ను పరిశీలించారు. ఎమర్జెన్సీ వార్డ్ ని కలియ తిరిగారు.ఆసుపత్రి కి వచ్చిన వారిని పరీక్షల కోసం ప్రవేట్ ల్యాబ్ కి పంపిస్తే చర్యలుతీసుకుంటామని హెచ్చరిం చారు.హాస్పిటల్ డైట్ చాట్ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని కాంట్రాక్టర్ కు చెప్పారు.పనితీరు మారకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు.మందుల కొరత లేకుండా చూడాలని, మందుల కొరత ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు.ఆసుపత్రి పరిసరాల ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# నల్ల పోచమ్మ దేవాలయానికి బోరు మోటర్ బహుకరించిన స్థానిక కావేరి పరిశ్రమ

చిన్న శంకరంపేట జూన్ 26 (తెలంగాణ పత్రిక)
చిన్న శంకరంపేట మండలం ఖాజాపూర్ గ్రామంలో నల్ల పోచమ్మ దేవాలయానికి స్థానికంగా ఉన్న కావేరి ఐరన్ పరిశ్రమ బోరు మోటర్ బహుకరించారు కంపెనీ యాజమాన్యం మాట్లాడుతూ గ్రామంలో ఏం సమస్యలున్న అన్నింటిని తమ దృష్టికి తెస్తే పరిష్కరిస్తామని తెలిపారు. నల్ల పోచమ్మ ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ మేము అడగాగానే బోరు మోటర్ ఇచ్చిన యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు ముఖ్యంగా కావేరి పరిశ్రమ యజమాని అశోక్ గుప్త గారికి ఆ దేవత ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్పియం రాములు. బాచుపల్లి రాములు కర్రె శ్రీనివాస్. కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు రూపుల నర్సింలు. సాగర్. శ్యామ్ కర్రే రాజు. స్వామి పాల్గొన్నారు



# గోశాల నూతన సిబ్బందికి నియామక పత్రాల అందజేత



**- నేటి నుంచి విధుల్లోకి రావాలని ఆదేశం.**
**- కోడెల కోసం పచ్చిగడ్డి పెంపకం స్థలాలు పరిశీలిన.**
**- జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి.**

వేములవాడ, జూన్,26, తెలంగాణ పత్రిక.వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయానికి సంబంధించిన గోశాలలో పనిచేయుట కోసం నియమించిన సిబ్బందికి నియామక పత్రాలను పంపిణీ చేశారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో 40 మందికి గాను ఈ రోజు 38 మంది సిబ్బందికి గురువారం జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి నియామక పత్రాలు అందజేశారు. శుక్రవారం (నేటి) నుంచి విధులకు హాజరు కావాలని సూచించారు. వేములవాడ పరిధిలోని హన్మక్కపల్లిలో 25 ఎకరాలు, మర్రిపల్లిలో 40 ఎకరాలు ప్రభుత్వ భూమి కేటాయించారు. దానిలో కోడెల కోసం పచ్చిగడ్డి పెంచాలని జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డికి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించగా.జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, తహసీల్దార్లతో జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి గురువారం హన్మక్కపల్లి, మర్రిపల్లిలో కేటాయించిన స్థలాలను పరిశీలించారు.

# హెచ్చరిక బోర్డు పాతినా రెవెన్యూ అధికారులు



తెలంగాణ పత్రిక రామడుగు మండలం జూన్ 26:కరీంనగర్ జిల్లా రామడుగు మండలం దేశారాజు పల్లి గ్రామ రెవెన్యూ శివారులోని సర్వే నెంబర్ 407/2 లోని విస్తీర్ణం: 71 గుంటల సిలింగ్ భూమి గూర్చి గ్రామస్థులు భూ భారతి రెవెన్యూ సదస్సు లో సిలింగ్ భూమిలో కొందరు భూ అక్రమార్కులు సిలింగ్ భూమిని పట్టాగా మార్చుకొని స్వేచ్ఛ గా రిజిస్ట్రేషన్లు చేసుకుంటున్నారని. అలాగే సంబంధిత రిజిస్ట్రేషన్ కార్యాలయానికి భూమికి సంబందించిన సిలింగ్ నోటీసులు అందలేదు అని ఫిర్యాదు చేయగా.గురువారం రోజున రామడుగు రెవెన్యూ ఇన్స్పెక్టర్ కమలేష్, సర్వేయర్ కరుణాకర్ దేశారాజు పల్లి గ్రామ సర్వే నెంబర్ 407/2 లోని 71 గుంటల సిలింగ్ భూమిలో ఎలాంటి క్రయ విక్రయలు గాని కట్టడాలు గాని జరుపకూడదు అని హెచ్చరిక బోర్డు పత్తినట్టు గ్రామ ప్రజలు తెలిపినారు.ఈదు వారికి జరిగిన 50 పైగ రిజిస్ట్రేషన్ డాకుమెంట్స్ కూడా రద్దు చెయ్యాలి .అని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.ఇదువరకు పాతినా హెచ్చరిక బోర్డు మాయమైనట్టు ఇది కాకుండా తగు చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు

# రైతును రాజు గా చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం



గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూన్ 26 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యండి హమీద్ ఆధ్వర్యంలో పంట పెట్టుబడి సహాయంలొ బాగంగా రేవంత్ రెడ్డి గారి చిత్ర పటానికి క్షిరాభిశేఖం చేసి స్వీట్లు పంచుకుని రైతు విజయోత్సవ సంబరాలు నిర్వహించుకున్నారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీసీ సంక్షేమ రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మండ్లు జిల్లా ఉపాధ్యక్షులు కొమిరిశెట్టి తిరుపతి మండల యూత్ అధ్యక్షులు గంగి స్వామి హాజరయ్యారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల జీవితాల్లో వెలుగులు నింపడం కోసం రైతులు పండించె ప్రతి గుంటకు రైతు భరోసా కల్పిస్తూరైతుల జీవితాల్లో ఆనందం నింపడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమన్నారు,తొమ్మిది రోజుల్లోనే 9 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా గా నిధులు విడుదల చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందని ఆయన అన్నారు, రైతుల సంక్షేమం కోసం నిత్యం శ్రమిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతుల దీవెనలు ఎప్పుడూ ఉండాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో వివిధ హొదాలో ఉన్న పార్టీ నాయకులు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఫ్యాక్స్ డైరెక్టర్లు యువ నాయకులు బీసీ ఎస్సీ మైనార్టీల అద్యక్షులు యువ నాయకులు పార్టీ ఉన్నత అధికారులు పలు గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు కమిటీ పెద్దలు ఇందిరమ్మ కమిటీ సభ్యులు మాజీ సర్పంచులు ఎంపిటిసిలు వార్డు మెంబర్లు, రైతులు మహిళలు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# యువత మత్తుకు బానిసలుగా మరొద్దు...

**- వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**

వరంగల్ జిల్లా జూన్ 26 తెలంగాణ పత్రిక యువత మత్తు పదార్ధాలకు బానిసలుగా మరొద్దని వరంగల్ పోలీస్ కమిషనర్ యువతకు పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగ వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని హనుమకొండ డివిజినల్ పోలీసుల ఆధ్వర్యంలో భీమారంలోని ఎస్. వీ. ఎస్ కళాశాలో ఏర్పాటు చేసిన కార్యక్రమనికి ముఖ్య అతిదులుగా హాజరైన వరంగల్ పోలీస్ కమిషనర్, వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద, జిడబ్ల్యూఎంసి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ ముందుగా కాలేజీ ఆవరణలో ముందుగా మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా మొక్కలను నాటారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ వరంగల్ పోలీస్ కమిషరేట్ మాదక ద్రవ్యాలను తరిమికొట్టాల్సిన భాధ్యత మనందరి పై వుందని. మత్తు పదార్ధాలకు యువత దూరంగా వుండాలని, డ్రగ్స్ కారణంగా యువత భవిష్యత్తు అంధకారంగా మారుతుందని. యువత డ్రగ్స్ పై పోరాటం చేయాలని. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఎవరైనా మత్తు పదార్ధాలు విక్రయించిన, వినియోగించిన పోలీసులకు సమాచారం అందించాలని పోలీస్ కమిషనర్ తెలిపారు. వరంగల్



కలెక్టర్ మాట్లాడుతూ మత్తు పదార్థాలను అరికట్టేందుకు ప్రజలు యువత విద్యార్థులు కలసికట్టుగా ముందడుగు వేసి వరంగల్ ను డ్రగ్స్ రహిత జిల్లాగా మారుద్దామని అన్నారు. సమాజంపై మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.జిడబ్ల్యూఎంసి కమిషనర్మత్తు పదార్ధాల బారిన పడకుండా తల్లిదండ్రులు జాగ్రత్తపడాలన్నారు. యువత మత్తు



పదార్థాల జోలికి వెళ్లొద్దన్నారుఅనంతరం మాదక ద్రవ్యాలకు వ్యతిరేకం సంఘటితం అవుతామని, సమాజం నుండి మాదక ద్రవ్యాలను తరిమి వేద్దామని విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా, ఏసీపీలు నర్సింహా రావు, కాజీపేట్ ఏసీపీ ప్రశాంత్ రెడ్డి, ఇన్స్ స్పెక్టర్లు రవికుమార్, శివకుమార్, రంజిత్ కుమార్, కేంద్ర సాహిత్య అవార్డు అంపశయ్య నవీన్, ఆచార్య రవికుమార్, అనిత ఇతర పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# అతిసార వ్యాధి నిర్మూలన పై అవగాహన సదస్సు..

**- వీణవంక పి హెచ్ సి వైద్యులు డాక్టర్ వరుణ..**

వీణవంక ప్రతినిధి, జూన్ 26( తెలంగాణ పత్రిక)వీణవంక మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం అతిసార వ్యాధిపై అవగాహన కార్యక్రమం వీణవంక పిహెచ్సి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీణవంక పి హెచ్ సి వైద్యులు వరుణ మాట్లాడుతూ.. వర్షాకాలంలో అతిసార వ్యాధి ఎక్కువగా ప్రబలే అవకాశం ఉందని, కావున ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత, సూచి శుభ్రత కలిగి ఉండాలని, స్వచ్ఛమైన నీటిని త్రాగునీటిగా వినియోగించుకోవాలని, కలుషితమైన ఆహారాన్ని, నీటిని తీసుకోకూడదని, పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలు ఆహారం తయారు చేసే సమయంలో పరిసరాల పరిశుభ్రతతో పాటు, కూరగాయలు నీటితో శుభ్రపరిచి, శుభ్రమైన పాత్రలో విద్యార్థులకు ఆహారం అందించాలని, విద్యార్థులకు వర్షాకాలంలో ఈగలతో,దోమలతో వచ్చే వ్యాధులపై అవగాహన కలిగించాలని, వేడివేడిగా ఆహారపదార్థాలు తీసుకోవాలని, నిల్వ ఉంచిన ఆహార పదార్థాలను, పచ్చళ్లను తీసుకోకూడదని, ఆరోగ్యమే మహాభాగ్యమని, ఎల్లప్పుడూ వర్షాకాలంలో బయట దొరికే తినుబండారాలను, గప్పుపులు, కట్లీస్ లాంటి, బ్రేకరీ ఫుడ్ ను, జంక్ ఫుడ్ ను అవాయిడ్ చేయాలని, ప్రభుత్వ అధికారులకు,పల్లె దావఖాన డాక్టర్లకు,ఆరోగ్య సిబ్బందికి, అంగన్వాడి టీచర్లకు, ఆశ వర్కర్లకు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీధర్, ఎంఈఓ శోభారాణి, వీణవంక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ వరుణ , చల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ సుచిత్ర , ఎంపీఓ సురేందర్ , ఎంఆర్సి పర్సన్ నాగిరెడ్డి, పల్లె దవాఖాన డాక్టర్లు, ఎం ఎల్ హెచ్ పి , ఇంపాక్ట్ ఇండియా డిస్ట్రిక్ట్ లీడ్ ప్రభాకర్ , టీబీ సూపర్వైజర్ దేవేందర్ రెడ్డి , హెచ్ ఈ ఓ , హెచ్ వి , వైద్య ఆరోగ్య సూపర్వైజర్ లు, అంగన్వాడీ సూపర్వైజర్, వైద్య ఆరోగ్య క్షేత్ర సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# జిల్లా సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే అనిల్ జాధవ్

**- బోథ్ నియోజకవర్గంలో ఇంకా సగం మంది రైతులకి రుణమాఫీ జరగలేదు.**
**- ఇందిరమ్మ ఇండ్లకు ఉచిత ఇసుక అని ప్రభుత్వం చెబుతుంది కానీ అధికారులు లబ్ధిదారులకు ఇబ్బందులు పేడుతున్నారు.**
**- పొలంబాట రోడ్లు మంజూరు చేసిన మొరం తీసుకెళ్తే అడ్డుకుంటున్నారు. మొరం లేకుండా పొలంబాట రోడ్లు ఎలా వేస్తారు**
**- ఏజెన్సీ ప్రాంతాల్లో డాక్టర్లు పనిచేయడమే గొప్ప వారిని ట్రన్స్ఫర్లు చేయడం సరికాదు**
**- బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్**

బోథ్, జూన్ 26,తెలంగాణ పత్రికఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధి కార్యక్రమాలపై ఉమ్మడి జిల్లా ప్రజాప్రతినిధులు అధికారులకు మంత్రి జూపల్లి కృష్ణారావు, గడ్డం వివేక్ ల అధ్యక్షతన ఆదిలాబాద్ జడ్పీ హాలులో జరిగిన ఉమ్మడి జిల్లా సమీక్ష సమావేశంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనిల్ జాధవ్ మాట్లాడుతూ, ముందుగా రైతు రుణమాఫీ పూర్తయిందని ఒక పక్క ప్రభుత్వం సంబురాలు చేస్తుంది కానీ తన నియోజకవర్గంలో 64 వేల మంది రైతులలో కేవలం 32 వేల మందికే రుణమాఫీ జరిగింది. ఇంకా 32 వేల మంది రైతులకు రుణమాఫీ జరగలేదని అన్నారు. అదేవిధంగా పోడు భూములు సాగు చేస్తున్న ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనార్టీ రైతులకు భూ భారతిలో గల కాస్తూకాలంలో చేర్చితే బాగుంటదన్నారు. బోథ్ నియోజకవర్గంలో కేవలం గిరిజనులే కాకుండా గిరిజనేతరులు సైతం అనేక ఇబ్బందుల్లో ఉన్నారని వారిని సైతం ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక ఉచితంగా తీసుకోవచ్చని ప్రభుత్వం ప్రకటించిన కూడా అధికారులు మాత్రం ఎక్కడికక్కడ వాహనాలను ఆపేసి లబ్ధిదారులకు ఇబ్బందులు పెడుతున్నారని వాటిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గిరిజన ప్రాంతాల్లో డాక్టర్లు పని చేయడమే గొప్ప విషయమని అలాంటి సందర్భంలో



బోథ్ ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న స్పెషలిస్ట్ సర్జన్ డాక్టర్ ట్రాన్స్ఫర్ సరికాదని అలాగే జిల్లా డాక్టర్ల పూర్తి అధికారం జిల్లా కలెక్టర్లకె ఇవ్వాలని అన్నారు. పొలంబాట కొరకు రోడ్లు మంజూరు చేస్తున్నారు మళ్ళీ మొరం తీసుకెళ్తే అడ్డుకుంటున్నారు. మొరం లేనిది పొలం బాట రోడ్లు ఎలా వేయాలని మండిపడ్డారు. వాటిపై వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు.

# యువత చెడు మార్గాల పట్ల ఆకర్షితం కాకుండా తల్లిదండ్రుల పర్యవేక్షించాలి






**- జిల్లా కలెక్టర్ హనుమంత రావు**

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జూన్ 26 (తెలంగాణ పత్రిక)మాదక ద్రవ్యాల నియంత్రణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని,యువత చెడు మార్గాల పట్ల ఆకర్షితం కాకుండా తల్లిదండ్రుల పర్యవేక్షించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు.గురువారం జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవం సందర్భంగా భువనగిరి జూనియర్ కాలేజీ నుండి ర్యాలీని ప్రారంభించారు.యువత చెడు అలవాట్ల వైపు ఆకర్షితులైతే వచ్చే నష్టాలు,కుటుంబంలో మన తల్లిదండ్రులు, మన కుటుంబీకులు పొందే దుఃఖం అధికంగా ఉంటుందని, చెడు అలవాట్లకు మొదటి నుంచి దూరంగా ఉండాలని తెలిపారు.యువత గంజాయి బారిన పడకుండా ఉండేందుకు విద్యార్థులకి అవగాహన కల్పించారు.ప్రతి విద్యార్థి చెడు అలవాట్లకు బానిస కాకుండా చదువు పై దృష్టి సారించి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలి అప్పుడే మంచి భవిష్యత్తు ఉంటుంది అని అన్నారు.యువత డ్రగ్స్ కి అలవాటుగా మారితే సమాజం భ్రష్టు పట్టిపోతుందని, యువత పెడ ద్రోవన పడుతుందని ప్రతి ఒక్కరూ గ్రహించాలన్నారు.ఎక్సైజ్ సూపరింటేడెంట్ విష్ణు మాట్లాడుతూ నేటి యువత రేపటి భావి భారత పౌరులని, వీరిలో కొంతమంది డ్రగ్స్ కు ఆకర్షితులైతే దేశ భవిష్యత్తు నాశనం అవుతుందని, దీనిని గుర్తించి డ్రగ్స్ వల్ల కలిగే విపరీత పరిణామాలపై అవగాహన పెంచుకొని దూరంగా ఉండాలని సూచించారు.అడిషనల్ డీసీపీ లక్ష్మీ నారాయణ మాట్లడుతూ డ్రగ్స్ తో పాటు,గుట్కా,గంజాయి,మాదక ద్రవ్యాలు, సిగరెట్ మొదలగు చెడు అలవాట్లకు సైతం దూరంగా ఉండాలని,చెడు అలవాట్ల వల్ల ఆరోగ్యం దెబ్బతింటుందని,ఆలోచనా విధానం ఆలోచన శక్తి నశిస్తాయని అన్నారు.జిల్లా సంక్షేమ అధికారి నరసింహ రావు మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు సంస్కారం,క్రమశిక్షణ చాలా ఆకీలకమని, వీటిని ఎట్టి పరిస్థితులలో కోల్పోవద్దని ఆయన పేర్కొన్నారు.తల్లిదండ్రులు పిల్లలు జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకునేందుకు తాము కష్టాలు పడుతూ పిల్లలకు మంచి సౌకర్యాలు కల్పిస్తారని,వాటిని ఎట్టి పరిస్థితుల్లో దుర్వినియోగం చేసుకోవద్దని అన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ లక్ష్మీ నారాయణ.ఎక్సైజ్ సూపరింటెండెంట్ విష్ణుమూర్తి,డిప్యూటీ డీఎంఎండ్ ఎచ్ ఓ శిల్పిణి. మున్సిపల్ కమీషనర్ ఏ సి పి శ్రీనివాస్ నాయుడు.సీడీపీవో లు,జిల్లా సంక్షేమ అధికారి సిబ్బంది,అంగన్వాడి టీచర్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

# సింగరేణి లాభాలు ప్రకటించాలి

**- టీబీజీకేఎస్ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి**

తెలంగాణ పత్రిక (కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి):సింగరేణిలో 2024- 25 ఆర్థిక సంవత్సరంలో వచ్చిన నికర లాభాలను వెంటనే ప్రకటించాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ప్రెసిడెంట్ శ్రీ మిర్యాల రాజిరెడ్డి గారు డిమాండ్ చేశారు .గురువారం నాడు బెల్లంపల్లి ఏరియా కైరిగూడ ఓపెన్ కాస్ట్ లో టీబీజీకేఎస్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ మల్రాజు శ్రీనివాసరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన ద్వార సమావేశంలో ఆయన మాట్లాడుతూ సింగరేణిలో 2024 25 ఆర్థిక సంవత్సరంలో లాభాలు ఎన్ని కోట్లు వచ్చాయో వెంటనే ప్రకటించి వచ్చిన లాభాలలో ఎలాంటి మినహాయింపులు లేకుండా 35% సింగరేణి కార్మికులకు వాటాగా చెల్లించాలని డిమాండ్ చేశారు .గత సంవత్సరం సుమారు 2300 కోట్ల రూపాయలు సింగరేణి అభివృద్ధి కోసం అని పక్కకు పెట్టడం జరిగిందని ఈసారి అలా చేయకుండా వచ్చిన మొత్తం నికర లాభాల నుండి 35 శాతాన్ని ఉద్యోగులకు నేరుగా చెల్లించాలని డిమాండ్ చేశారు.సింగరేణి యాజమాన్యం విజిలెన్స్ పేరిట కార్మికులను వేధించడాన్ని మానుకోవాలని సూచించారు. బదిలీలను నియంత్రిస్తూ



సర్కులర్ జారీ చేయడాన్ని ఖండించారు. మెడికల్ బోర్డును వెంటనే నిర్వహించాలని డిమాండ్ చేశారు. జులై 9వ తేదీన జరిగే సార్వత్రిక సమ్మెలో కార్మికులు పాల్గొనాలని కోరారు .ఎన్నికల సమయంలో ఏఐటీయూసీ ఇచ్చిన హామీలు అయినా ఇన్కమ్ టాక్స్ రద్దు, 250 గజాల భూమి, 30 లక్షల వడ్డీ లేని రుణం చెల్లించే విధంగా చూడాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో టీబీజీకేఎస్ ఫిట్ కార్యదర్శి బొంగు వెంకటేష్ సెంట్రల్ కమిటీ వైస్ ప్రెసిడెంట్



ధరావత్ మంగీలాల్ ఏరియా కార్యదర్శి మారిన వెంకటేష్ అలవేణి సంపత్ సెంట్రల్ కమిటీ నాయకులు గజల్లి చంద్రశేఖర్ ఓరం కిరణ్ కారణాధం వెంకన్న సిహెచ్పి ఫిట్ కార్యదర్శి మెరుగు రమేష్ నాయకులు జూనియర్ తిరుపతి రవి అజీమ్ రాజేశం దుంపల బాపు ఎస్ రమేష్ రాజమౌళి రాజేశం చంద్రశేఖర్ పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో యాంటీ డ్రగ్స్ పై అవగాహన



గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూన్ 26 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలో పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల లో యాంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు ఇట్టి కార్యక్రమంలో భాగంగా మాదకద్రవ్యాల నిర్మూలన అనే అంశంపై నిర్వహించిన పోటీలో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థులు ఎం రవితేజ, కె సృజన్, 9వ తరగతి విద్యార్థి బి రాకేష్ పాల్గొని జిల్లా స్థాయిలో ఎంపిక అయ్యారు వారు కలెక్టర్ చేతుల మీదుగా మెడల్, సర్టిఫికెట్ పొందడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సై ప్రేమానందం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. శ్రీనివాస్,పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## చేతివాటం ప్రదర్శిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రుల ఆవేదన వ్యక్తం.



కోదాడ,జూన్26( తెలంగాణ పత్రిక) అసలే పేద విద్యార్థులు ఆర్థిక సోమత లేక ప్రభుత్వ పాఠశాలలో తల్లిదండ్రులు పిల్లలను చేర్పిస్తే ఇక్కడ కూడా డబ్బులు డిమాండ్ చేస్తున్నారు. కోదాడ పట్టణంలోని ఆజాద్ నగర్ ఏరియాలో గల పీఎం శ్రీ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులు టీసీ కోసం వస్తే 200 రూపాయలు వసూలు చేస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. డబ్బులు ఇవ్వని ఎడల ఏదో కారణం చెప్పి మళ్లీ రమ్మని పాఠశాల సిబ్బంది వేధిస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా ఉన్నత సంబంధిత అధికారులు విషయంపై విచారించి ఉపాధ్యాయులపై తగిన చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. ఎం

# బీఆర్ఎస్ మహాధర్నాపై మహిళల మండిపాటు

**- అవకతవకల ఆరోపణలపై లబ్ధిదారుల ఆందోళన**

**- మహిళలతో సహా కాంగ్రెస్ నేతల అరెస్ట్**

కరీంనగర్ టౌన్, జూన్26(తెలంగాణ పత్రిక) ఇందిరమ్మ ఇళ్లను కాంగ్రెస్ పార్టీకి చెందిన వారికే కట్టబెట్టారని ఆరోపిస్తూ బీఆర్ఎస్ పార్టీ నేతలు మహాధర్నాకు పూనుకోవడంపై ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులైన మహిళల్లో ఆగ్రహం కట్టలు తెంచుకుంది. కోపోద్రిక్తులైన మహిళలు గురువారం మానకొండూర్ మండల కేంద్రానికి తరలి వచ్చి ఆందోళన చేపట్టడం ఉద్రిక్తతలకు దారితీసింది. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో అకవకతవకలు జరిగాయని, కాంగ్రెస్ పార్టీ వాళ్లకే ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశారంటూ బీఆర్ఎస్ పార్టీ వాళ్లు మహాధర్నా చేపట్టడాన్ని నిరసిస్తూ మహిళలు ప్రధాన రహదారిపై ఇందిరమ్మ ఇళ్ల నమూనా బొమ్మలతో రోడ్డుపై ధర్నా అనంతరం రాస్తారోకో నిర్వహించారు. ఇందిరమ్మ ఇళ్లపై తప్పుడు ఆరోపణలు చేయడంపై ఆగ్రహిస్తూ మహిళలు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ కు వ్యతిరేకంగా మహిళలు పెద్ద పెట్టున నినాదాలు చేశారు.ఈ సందర్భంగా పలువురు మహిళలు మాట్లాడుతూ గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో తమకు ఒక్క ఇల్లు కూడా మంజూరు కాలేదని, చాలా ఏళ్లుగా ఎదురుచూస్తున్న సొంతింటి కలను కాంగ్రెస్ ప్రభుత్వం సాకారం చేస్తుంటే గిట్టని బీఆర్ఎస్ పార్టీ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని దుమ్మెత్తి పోశారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలుతో కాంగ్రెస్ ప్రభుత్వానికి మంచి పేరు రావడం బీఆర్ఎస్ పార్టీ నేతలు జీర్ణించుకోలేకపోతున్నారని, అందుకే ఇందిరమ్మ ఇళ్ల మంజూరు విషయంలో తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని వారు విమర్శించారు. పదేళ్లలో ఒక్క ఇల్లు కట్టించి ఇవ్వని బీఆర్ఎస్ నాయకులకు ఇప్పుడు ఇందిరమ్మ ఇళ్ల గురించి మాట్లాడే నైతిక అర్హత లేదని వారు నిలదీశారు.అధికారంలోకి వచ్చిన 18 నెలలకే ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద నియోజకవర్గానికి 3500 ఇళ్లు ఇస్తుంటే బీఆర్ఎస్ నేతలకు కంటగింపు ఉందని వారు విమర్శించారు. నిరుపేదలకు ప్రభుత్వ పథకాలు దక్కకుండా చేసే గులాబీ నేతల కుతగిన శాస్తి చేస్తామని వారు హెచ్చరించారు.ఇదిలా ఉండగా, రాస్తారోకోతో ప్రధాన రహదారిపై వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి,



పోలీసులు జోక్యం చేసుకొని ఆందోళనకారులను రోడ్డుపై నుంచి చెదరగొట్టారు.అనంతరం వాహనాల రాకపోకలను పునరుద్ధరించారు.అయినప్పటికీ మహిళలు ఇంకా వస్తూనే ఉండటంతో ఆ ప్రాంతం మహిళలతో నిండిపోయింది.దీంతో మహిళలు మరింత ఉత్సాహంతో రసమయి బాలకిషన్ కు వ్యతిరేకంగా మరోమారు ఆందోళనకు ఉపక్రమించారు. ఒక వైపు బీఆర్ఎస్ వాళ్ల ధర్నా, మరో వైపు ఆ ధర్నాకు వ్యతిరేకంగా మహిళలు ధర్నా చేస్తుండటంతో వాతావరణం వేడెక్కిపోయింది. పోలీసులు అప్రమత్తమై ఆందోళన చేస్తున్న మహిళలను, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలను అరెస్టు చేసి వాహనాల్లో పోలీసు స్టేషన్ కు తరలించారు. పరుగు తీస్తున్న వారి వెంటబడి పట్టుకొని వాహనాల్లోకి ఎక్కించారు. మహిళలను అరెస్టు చేసే విషయంలో పోలీసులు అత్యుత్సాహాన్ని ప్రదర్శిస్తూ హంగామా చేశారు. మహిళల ఆందోళనపై పోలీసులు ఆంక్షలు విధించడం, శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న మహిళను బలవంతంగా లాక్కెళ్లి పోలీసు వాహనాల్లో ఎక్కించడం విమర్శలకు తావిస్తోంది. అరెస్టు చేసిన వారినంతా వివిధ పోలీసు స్టేషన్లకు తరలించారుఇదిలా ఉండగా, మానకొండూర్ మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులైన మహిళలు చేపట్టిన ధర్నాకు పోలీసులు అడ్డుచెప్పడం, ఆందోళనకారులను లాక్కెళ్లి వ్యాన్లలో ఎక్కించడంపై మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ లో ఉన్న ఎమ్మెల్యే పోలీసుల నిర్వాకాన్ని డీజీపీ దృష్టకి తీసుకు వెళ్లారు. అంతేకాకుండా ఈ విషయంలో ఆయన తీవ్ర



అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో అవకతవకలు జరిగాయని, కాంగ్రెస్ పార్టీ వాళ్లకే ఇళ్లు మంజూరు చేస్తున్నారని ఆరోపిస్తూ గురువారం బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన మహా ధర్నాకు ఆదరణ లభించలేదు. ఈ మహాధర్నాకు ప్రజలు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులుగా ఎంపిక కాని వారంతా భారీగా తరలి రావాలని పిలుపు ఇచ్చినప్పటికీ ప్రజల నుంచి స్పందన కరువైంది. జనం లేక వెలవెలబోయింది. దీనికితోడు పోలీసుల హెచ్చరికలతో బీఆర్ఎస్ నాయకులు మహాధర్నాను త్వరగానే ముగించారు.ఆ పార్టీ నాయకుల ప్రసంగాలు జరుగుతుండగానే టెంట్ ను తొలగిస్తుండటం గమనార్హం. అరెస్టయిన వారిలోమానకొండూర్,తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు నందగిరి రవీంద్రచారి, బండారి రమేశ్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దూలం దేవేంద్ర, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మద్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి, పార్టీ నాయకులు సుధగోని లక్ష్మినారాయణగౌడ్, తాళ్లపల్లి సంపత్ గౌడ్, గోపు మల్లారెడ్డి, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, మోరపల్లి రమణారెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, కుంట రాజేందర్ రెడ్డి, బుధారపు శ్రీనివాస్, కొత్త తిరుపతిరెడ్డి,చింతల లక్ష్మారెడ్డి, గొట్టిముక్కుల సంపత్ రెడ్డి, పోలు రాము,రమేశ్, రామిడి తిరుపతి, బండి మల్లేశం, కోంద్ర సురేష్,మడుపు ప్రేమ్ కుమార్, కనకం అశోక్, శ్రీనివాస్ రెడ్డి, కనకం లక్ష్మణ్,సాయిరి దేవేందర్, మల్లికార్జున్, సహదేవ్, రామకష్ణ,పోతుగంటి శ్రీనివాస్,బి.శ్రీధర్,ఎం.తిరుపతిరెడ్డి,భోళ్ల మురళీధర్,చిరంజీవి తదితరులు ఉన్నారు.

## రైతుల సమస్యలను పరిష్కరించండి



**- చేనేత పద్మ సమైక్య రాష్ట్ర ఉపాధ్యక్షుడు సిలివేరు శ్రీకాంత్..**

వీణవంక ప్రతినిధి, జూన్ 26( తెలంగాణ పత్రిక)రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన భూభారతి కార్యక్రమంలో భాగంగా రైతులు ఇచ్చిన దరఖాస్తులను పరిశీలించి వారి సమస్యలు పరిష్కరించాలని చేనేత పద్మ సమైక్య రాష్ట్ర ఉపాధ్యక్షుడు సిలివేరు శ్రీకాంత్ వీణవంక తహసిల్దార్ అంబటి రజితను కోరారు. గురువారం వీణవంక తహసిల్దార్ కార్యాలయంలో ఆమెను కలిసి పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మండల వ్యాప్తంగా రైతులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను తహసిల్దార్ దృష్టికి తీసుకెళ్లగా, ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు నియమ నిబంధనలు పాటిస్తూ రైతుల సమస్యలను పరిష్కరిస్తారని హామీ ఇచ్చినట్లు శ్రీకాంత్ పేర్కొన్నారు. శ్రీకాంత్ వెంట సగర సంఘం జిల్లా అధ్యక్షుడు దేవునూరు శ్రీనివాస్ ఉన్నారు

## కాలనీవాసుల నీటి సమస్యను తీర్చిన

**– మాజీ వార్డ్ మెంబర్ ఇసుగారి శ్రీనివాస్**

శివ్వంపేట/తెలంగాణ పత్రిక 26శివ్వంపేట మండల కేంద్రంలోని12వ వార్డు కాలనీవాసులకు నీళ్లు సరిగ్గా రాక ఇబ్బందులు పడుతున్నారని గమనించిన మాజీ వార్డ్ మెంబర్ ఇసుగారి శ్రీనివాస్ తన సొంత నిధుల నుండి 20000 రూపాయలు తో కొత్త బోర్ మోటర్ బిగించారు,కాలనీవాసుల నీటి సమస్యలు తీర్చారు,ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా,కాంగ్రెస్ నాయకులు వారాల గణేష్, నాయకులు దావూద్ , సీనియర్ రిపోర్టర్ రవి,వడ్రె మల్లేష్,యువ నాయకులు ఇసుగారిఅరుణ్,కాలనీ వాసులు వజ్జ శ్రీను ఇసుగారి భూమేష్,భిక్షపతి,వెంకటేష్ ,మధు కమలయ్య గారి వెంకటేష్,ఈసారపు శ్రీనివాస్ గౌడ్, ఈసారపు రాజు గౌడ్,మెతుకు మల్లేష్, ఆంజనేయులు,ఆనందరావు, సోనూ ,మాస ఆంజనేయులు,సద్దం తదితరులు పాల్గొన్నారు

# డ్రగ్స్ నిర్మూలించాలి..

**-బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్-**

మందమర్రి టౌన్ జూన్ 26 (తెలంగాణ పత్రిక)ప్రజల భాగస్వామ్యంతోనే డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం సాధ్యం అవుతుందని, డ్రగ్స్ నిర్మూలనకు ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా సహకరించి భాగస్వామ్యం కావాలని బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్ కోరారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం సర్కిల్ పోలీస్ ఆధ్వర్యంలో పట్టణంలో మాదకద్రవ్యాల నిర్మూలన అవగాహన ర్యాలీ" నిర్వహించారు. ఈ ర్యాలీని ఏసీపీ రవి కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. పట్టణంలోని సింగరేణి హై స్కూల్ గ్రౌండ్ నుండి మార్కెట్ వరకు ర్యాలీ కొనసాగింది, "మత్తుకు బానిసలై బంగారు భవిష్యత్తును అంధకారం చేసుకోకండి" వంటి నినాదాలతో విద్యార్థులు ప్లకార్డులు ప్రదర్శించి ప్రజలలో చైతన్యం నింపారు. అనంతరం మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా విద్యార్థులు, యువత ప్రతిజ్ఞ చేసి, "యాంటీ డ్రగ్ సోల్జర్స్"గా సంతకాలు చేశారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్ మాట్లాడుతూ, దేశ భవిష్యత్తు యువత చేతుల్లో ఉందని, యువత గంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిసలై వారి ఉజ్వల భవిష్యత్తుకు ఆవరోధాలు సృష్టించుకోవద్దని సూచించారు. సమాజం నుండి మాదకద్రవ్యాలను సమూలంగా నిర్మూలించేందు కు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలనీ కోరారు. పోలీస్ శాఖ గంజాయి వంటి మత్తు పదార్థాల అమ్మకం వాడకంపై కఠినంగా వ్యవహతీస్తుందని ఆయన హెచ్చరించారు. అనంతరం సింగరేణి జీఎం దేవేందర్ మాట్లాడుతూ చెడు వ్యసనాల వల్ల యువత ఆరోగ్యాన్ని, భవిష్యత్తును నాశనం చేసుకోవడమే కాకుండా, చట్టవ్యతిరేక కార్యకలాపాలలో చిక్కుకుంటు న్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మత్తు అనే మహమ్మారి నుండి యువత ను కాపాడుకోవాల్సినబాధ్యత మనందరిపై ఉందిని ఆయన స్పష్టం చేశారు. సీఐ శ్రీ శశిధర్ రెడ్డి మాట్లాడుతూ, "సరదాగా




మొదలయ్యే అలవాటే వ్యసనంగా మారి జీవితాలను నాశనం చేస్తుందని, తల్లిదండ్రులు ఇచ్చిన స్వేచ్ఛను విద్యార్థులు తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలి. గంజాయి వంటి మాదకద్రవ్యాల నిర్మూలనలో యువత భాగస్వామ్యం కావాలని కోరారు.మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం తెలిస్తే వెంటనే ఉపాధ్యాయులకు, యాంటీ-డ్రగ్ కమిటీలకు లేదా డయల్ 100, 1908 నంబర్లకు ఫోన్ చేసి పోలీసులకు తెలియ జేయాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సర్కిల్ పరిధిలోని ఎస్ఐ లు, సింగరేణి అధికారులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, యువకులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శులకు సమీక్ష సమావేశం...

**- పంచాయతీ డివిజనల్ అధికారి కె రాజీవ్ కుమార**

నర్సంపేట జూన్ 26 తెలంగాణ పత్రిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం రోజు పంచాయతీ డివిజనల్ అధికారి కే రాజీవ్ కుమార్ పంచాయతీ కార్యదర్శులకు సమీక్ష సమావేశం నిర్వహించి ట్రేడ్ లైసెన్సులు సెల్ టవర్లు ఇంటి పన్నులు నల్ల పన్నులు 100% వసూలు చేయాలి గ్రామపంచాయతీ రికార్డులు అన్నీ కూడా అప్డేట్ చేయాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి శ్రీధర్ గౌడ్ పంచాయతీ కార్యదర్శులు కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు



# ప్రైవేట్ పాఠశాలలో ఫిజు బోర్డులను ఏర్పాటుచేసేలా చర్యలు తీసుకోవాలి బి ఆర్ ఎస్వి

**- బుక్స్ ,అధిక ఫిజులతో తల్లిదండ్రులను వేదిస్తున్న పాఠశాలలు. పోతు అనిల్.**

వేములవాడ, జూన్,26, తెలంగాణ పత్రిక.వేములవాడలోని బి ఆర్ ఎస్వి నియోజకవర్గ నాయకులు పోతు అనిల్ మాట్లాడుతు ప్రైవేట్ పాఠశాలలు బుక్స్ పేరుతో అధిక ఫిజులు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను దోచుకుంటున్నాయిని పర్మిషన్ లేకుండ ఆట స్థలం పార్కింగ్ వంటి ఇతర మౌలిక సదుపాయాలు లేకుండా నిబంధనలకు విరుదంగా పాఠశాలలు నడుస్తూన్నాయిని ఇప్పటి వరకు ఒక్క పాఠశాల కూడా ఫిజ్ బోర్డు ఉపాధ్యాయయుల విద్యా అరహతల బోర్డు ను కూడా ఏర్పాటు చేయకుండా విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్నారుని కొన్ని పాఠశాలలు తోక పేర్లతో అధిక ఫిజులు దండుకుంటున్నారుని ఎంఈఓ పర్మిషన్ లేని పాఠశాలలు సిజ్ చేయని పక్షంలో కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తాము



అని అన్నారు. ఈ కార్యక్రమంలో తుమ్మల దిలీప్. పర్వేజ్. శివ. సాయి. కుమార్. సహిద్ లు పాల్గొన్నారు.

# కాలనీవాసుల నీటి సమస్యను తీర్చిన మాజీ వార్డ్ మెంబర్ ఇసుగారి శ్రీనివాస్

శివ్వంపేట/తెలంగాణ పత్రిక 26శివ్వంపేట మండల కేంద్రంలోని12వ వార్డు కాలనీవాసులకు నీళ్లు సరిగ్గా రాక ఇబ్బందులు పడుతున్నారని గమనించిన మాజీ వార్డ్ మెంబర్ ఇసుగారి శ్రీనివాస్ తన సొంత నిధుల నుండి 20000 రూపాయలు తో కొత్త బోర్ మోటర్ బిగించారు,కాలనీవాసుల నీటి సమస్యలు తీర్చారు,ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా,కాంగ్రెస్ నాయకులు వారాల గణేష్, నాయకులు దావూద్ , సీనియర్ రిపోర్టర్ రవి,వర్రె మల్లేష్,యువ నాయకులు ఇసుగారిఅరుణ్,కాలనీ వాసులు వజ్జ శ్రీను ఇసుగారి భూమేష్,భిక్షపతి,వెంకటేష్ ,మధు కమలయ్య గారి వెంకటేష్,ఈసారపు శ్రీనివాస్ గౌడ్, ఈసారపు రాజు గౌడ్,మెతుకు



మల్లేష్, ఆంజనేయులు,ఆనందరావు, సోనూ ,మాస ఆంజనేయులు,సద్దం తదితరులు పాల్గొన్నారు

# కేంద్ర హెూంమంత్రి పర్యటన ఏర్పాట్లపై కలెక్టర్, సీ.పీ సమీక్ష

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూన్ 26: నిజామాబాద్ జిల్లా కేంద్రంలో నూతనంగా నెలకొల్పిన జాతీయ పసుపు బోర్డు కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఈ నెల 29 కేంద్ర హెూంమంత్రి అమిత్ షా విచ్చేస్తున్న సందర్భంగా ఆయన పర్యటన ఏర్పాట్లపై గురువారం ఐ.డీ.ఓ.సీ కాన్ఫరెన్స్ హాల్ లో కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య జిల్లా అధికారులతో సమీక్ష జరిపారు. ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా కేంద్ర మంత్రి అమిత్ షా హాజరు అవుతుండడంతో, సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని హెలిప్యాడ్ ను సిద్ధం చేయాలని కలెక్టర్ ఆర్ అండ్ బీ అధికారులకు సూచించారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా కేంద్ర హెూం మంత్రి పర్యటనకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. భద్రతా పరంగా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా జాగ్రత్తలు చేపట్టాలని సీ.పీ సాయి చైతన్య పోలీసు




అధికారులకు సూచించారు. సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ లు అంకిత్, కిరణ్ కుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశాలలో మాదకద్రవ్యాల నివారణ ప్రతిజ్ఞ

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూన్ 26 గంభీరావుపేట మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ఈరోజు తెలంగాణ ప్రభుత్వం డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించాలని సంకల్పంతో తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో తరపున, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ విజయలక్ష్మి అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించాలనే సంకల్పం లో భాగంగా ప్రతి ఒక్కరు మాదకద్రవ్యాలను వాడకూడదని, ఎవరైనా ఒకవేళ వాడితే టోల్ ఫ్రీ నెంబర్1908 కు కాల్ చేసి, డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ఉండాలని, విద్యార్థిని విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఇట్టి కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎం. ప్రభాకర్, ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ వై ఆంజనేయులు, ఎన్ ఎస్ ఎస్ పి



ఓ ధర్మపురి,టాస్క్ కోఆర్డినేటర్ డాక్టర్. జె. శ్రావణ్ కుమార్, డాక్టర్ ఆదివిష్ణువు డాక్టర్. కె. వి. బిక్షమయ్య, మనోహర్, సుచరణ్, కృష్ణ ప్రసాద్, శ్రీనివాస్, జగన్నాథం మహేష్, శైలజ భార్గవి అధ్యాపకులు అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే మన కర్తవ్యం కావాలి



-ఎస్.శంకర్మండల విద్యాధికారి,సదాశివపేట మండలం, సంగారెడ్డి కాంసెన్సీ ( తెలంగాణ పత్రిక )జూన్ 26 జిల్లా కలెక్టర్ గారి ఆదేశం మేరకు సదాశివపేట మండలంలోని ప్రధానోపాధ్యాయులకు సెయింట్ ఆంథోనీ హై స్కూల్ లో సమావేశం నిర్వహించడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.ప్రతి పాఠశాలలోని ఉపాధ్యాయులు బోధించే తరగతి వారీగా వార్షిక విద్యా ప్రణాళిక తయారుచేసి, ప్రదర్శించాలని, మండలంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెరిగిందని, కృషి చేసిన ప్రతి ఒక్క టీచర్స్ కు పేరు, పేరునా అభినందనలు తెలుపడం జరిగిందని, పాఠశాలలో మన ఊరు-మనబడి మరియు అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా ఇప్పటివరకు అసంపూర్తిగా ఉన్న పనుల వివరాలను వెంటనే తెలుపాలని, అక్షయపాత్ర ద్వారా లేదా వండి వడ్డించే మధ్యాహ్న భోజనం పాఠశాలలో తప్పకుండా విద్యార్థులకు మెన్యు ప్రకారం గుడ్లు మరియు రాగిజావను అందించాలని,విద్యార్థుల హాజరును ఆన్ లైన్ లో ప్రతిరోజు పంపాలని,పాఠశాలలకు తీసుకొని వెళ్లిన పాఠ్యపుస్తకాలు,వర్క్ బుక్ మరియు యూనిఫాం వివరాలను ఆన్ లైన్ లో పూర్తి చేయాలని,బడి మధ్యలో మానివేసిన బాలికలను దగ్గరలో ఉన్న పాఠశాలలో, కేజీబీవీ లేదా రెసిడెన్షియల్ పాఠశాలలో చేరే విధంగా కృషి చేయాలని తెలుపడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు. ఈకార్యక్రమంలో వివిధ పాఠశాలల హెచ్.ఎంలు, టీచర్స్,ఎంఆర్సి స్టాఫ్ మరియు సిఆర్పిలు పాల్గొన్నారని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.



# అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం



**- పునస్కరించుకొని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిజ్ఞ**
**- మండల విద్య అధికారి యాదగిరి**

వెల్దుర్తిమండల ప్రతినిధి, జూన్, 26 (తెలంగాణ పత్రిక):యువత మదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని వెల్దుర్తి మండల విద్యాధికారి ఏ యాదగిరి సూచించారు. వెల్దుర్తి మండల కేంద్రంలో గురువారం అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని



ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా పనిచేస్తామంటూ విద్యార్థులు మానవహారం నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. మాదక ద్రవ్యాల వల్ల జరిగే అనర్థాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సాంబయ్య, ఉపాధ్యాయులు వెంకటస్వామి, నరసింహారెడ్డి, చార్లెస్, జయసుధ, శైలజ, అర్చన, నవనీత, సునీత, పద్మజ, అంగన్వాడి ఉపాధ్యాయులు మంగేశ్వరి, దేవరద, గౌస్య బేగం, దుర్గ, నాగమణి, తదితరులు పాల్గొన్నారు

# వీణవంక లో రోడ్డు ప్రమాదంలో ఇరువురికి తీవ్ర గాయాలు...

**- సకాలంలో అందని 108 సర్వీస్.. కారులో ఆసుపత్రికి తరలింపు..**

వీణవంక ప్రతినిధి, జూన్ 26( తెలంగాణ పత్రిక).వీణవంక నుండి కల్వల కు వెళ్ళు రోడ్డు మార్గంలో గురువారం మధ్యాహ్నం 12:15 పీఎం సమయంలో ద్విచక్ర వాహనంపై బేతిగల్ గ్రామ మాజీ సర్పంచ్ మొరే స్వామి,అదే గ్రామానికి చెందిన శ్రీరాం సంపత్ వీణవంక కు ద్విచక్ర వాహనంపై వస్తున్న సమయంలో బులెరో వాహనం వారిని ఢీ కొట్టింది. ద్విచక్ర వాహనంపై ఉన్న ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలు అయ్యాయి. 108 సకాలంలో అందకపోవడంతో కారు ద్వారా హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అందించి, వరంగల్ లోని ఆజార ఆసుపత్రికి తరలించి వైద్యం అందిస్తున్నారు.





# మాధాకద్రవ్యల దుర్వినియోగం,అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవ అవగాహనా ర్యాలీ







వెల్గటూర్ జూన్ 26(తెలంగాణ పత్రిక)జగిత్యాల గౌరవ ఎస్పీ అశోక్ కుమార్(ఐపీఎస్) ఆదేశాల మేరకు అంతర్జాతీయ మాదకద్రవ్య దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని వెల్గటూర్ పోలీస్ వారి ఆధ్వర్యంలో మాడల్ స్కూల్ కుమ్మరిపల్లి విద్యార్థులతో కలసి స్కూల్ నుండి వెల్గటూర్ అంబేద్కర్ విగ్రహం అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగినది ,ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిధి గా ధర్మపురి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏ.రాం నరసింహ రెడ్డి పాల్గొన్నారు, విద్యార్థులతో కలసి అవగాహన కలిపించే ప్లకార్డ్స్ ప్రదర్శించినారు. తర్వాత సిఐ మాట్లాడుతూ డ్రగ్స్,గంజాయి,మత్తు పదార్థాలు సేవించడం వలన జరిగే అనర్థాల గురించి వివరించడం జరిగింది. మరియు ట్రాఫిక్ నియమాలు, సైబర్ క్రైమ్ లాంటి వాటి పై అవగాహన కల్పించడం జరిగింది.. ఇట్టి కార్యక్రమంలో వెల్గటూర్ ఇంచార్జి సబ్ ఇన్స్పెక్టర్ ఎం.శ్రీధర్ రెడ్డి, ప్రొహిబిషనరి సబ్ ఇన్స్పెక్టర్ సతీశ్,వెల్గటూర్ పోలీస్ సిబ్బంది, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయిలు ,మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యుత్ వైర్లతో పొంచి ఉన్న ప్రమాదం..పై తెలంగాణ పత్రికలోవచ్చినవార్తకు స్పందించిన: విద్యుత్ శాఖ ఏఈ మౌనిక



తెలంగాణ పత్రిక

విద్యుత్ వైర్లతో పొంచి ఉన్న ప్రమాదం...

- బోయిన్ పల్లి విద్యుత్ అధికారులు నిర్లక్ష్యం....!!

-వర్షాకాలం ప్రజలకు తప్పదా..పెనుముప్పు..??




**- విద్యుత్ శాఖ అధికారులుకు ధన్యవాదాలు తెలిపిన బోయిన్ పల్లి స్థానిక ప్రజలు**

సికింద్రాబాద్/కంటోన్మెంట్ జూన్26 తెలంగాణ పత్రిక : తెలంగాణ పత్రిక లో వచ్చిన వార్తకు బోయిన్ పల్లి విద్యుత్ శాఖ ఏఈ మౌనిక స్పందించారు..వేలాడుతున్న విద్యుత్ వైర్లతో పొంచి ఉన్న ప్రమాదం అనే శీర్షిక తో తెలంగాణ పత్రిక లో బుధవారం నాడు వచ్చిన వార్తకు బోయిన్ పల్లి విద్యుత్ అధికారులు వెంటనే స్పందించి స్తంభాకు కొత్త మీటర్ బాక్స్ ను పెట్టారు.దీంతో విద్యుత్ శాఖ స్పందించిన తీరు పై ఆనందం వ్యక్తం చేస్తూ విద్యుత్ శాఖ అధికారి ఏఈ మౌనిక,సిబ్బంది స్థానిక ప్రజలు ధన్యవాదాలు తెలియజేశారు..

# శ్రీశైలం యాదవ్‌కు శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ నాయకులు

మేడ్చల్ జూన్ 26 (తెలంగాణ పత్రిక):- బిజెపి పార్టీ ఎల్లంపేట్ మున్సిపల్ అధ్యక్షులు శ్రీశైలం యాదవ్ పుట్టిన రోజు సందర్భంగా శాలువా తో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ నాయకులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల్లంపేట మున్సిపల్ అధ్యక్షుడు శ్రీశైలం యాదవ్ ఇలాంటి జన్మదిన



వేడుకలు మరెన్నో జరుపుకోవాలని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాకట ప్రేమ్ దాస్, బీజేవైఎం నాయకులు రాగం అర్జున్, రాఘవరెడ్డి, మున్సిపల్ నాయకులు విష్ణు గౌడ్, శ్రీపాల్ రెడ్డి మహేష్ గౌలికర్, బీజేపీ నాయకులు మహేందర్,గోపి, బిజ్జి విష్ణు కాంత్ భిక్షపతి, షేక్ మున్వర్ తదితరులు పాల్గొన్నారు%ా

## మాదకద్రవ్యాల రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి:- ఏసిపి శంకర్ రెడ్డి

మేడ్చల్ జూన్ 26 (తెలంగాణ పత్రిక):– మాదకద్రవ్యాల రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని మేడ్చల్ ఏసిపి శంకర్ రెడ్డి అన్నారు. గురువారం మేడ్చల్ పట్టణంలోని సెయింట్ ఆన్స్ పాఠశాల విద్యార్థులతో కలిసి అంతర్జాతీయ మాదకద్రవ్యాలపై వ్యతిరేక ప్రచారాన్ని పట్టణంలోని కాలనీలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసిపి శంకర్ రెడ్డి మాట్లాడుతూ.. మాదకద్రవ్యాల వాడకం జీవితాన్ని అందరంలోకి నెట్టడమే కాకుండా జీవితాన్ని చిన్నాభిన్నం చేస్తుందని తెలిపారు. “మాదకద్రవ్యాలకు నో చెబుతూ జీవితానికి ఎస్ చెప్పాలని” సందేశాన్నిచ్చారు. విద్యార్థి దశ నుంచే చిన్నారులు చెడు వ్యసనాలు, డ్రగ్స్ పట్ల అవగాహన కలిగి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏసిపి శంకర్ రెడ్డి, సిఐ సత్యనారాయణ, సబ్ ఇన్స్పెక్టర్లు మన్మధ్, సురేష్ పోలీసు సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## మాదక ద్రవ్యాల నిర్మూలన పై అవగాహన.




గుండాల, తెలంగాణ పత్రిక : మాదకద్రవ్యాల నిర్మూలనలో యువత కీలకపాత్ర పోషించాలని గుండాల ఎస్సై జి. సైదులు అన్నారు. జాతీయ మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవం సందర్భంగా తెలంగాణ ఆదర్శ పాఠశాల గుండాలలో విద్యార్థులకుమాదకద్రవ్యాల నిర్మూలన, సమాజంలో యువత పాత్ర తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదకద్రవ్యాలకు బానిసై తమ జీవితాలను కోల్పోతున్నారని తద్వారా జరిగే నష్టాలను, తీసుకోవాల్సిన జాగ్రత్తలు,విద్యార్థులు చదువుపై కేంద్రీకరించి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఎవరైనా అపరిచిత వ్యక్తులు కనబడనిచో పోలీసు వారికి, సలహా నెంబర్ 1930సమాచార%శీ% ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జి.రాము, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



## మెడిసిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం



వెల్దుర్తిమండల ప్రతినిధి, జూన్, 26 (తెలంగాణ పత్రిక): వెల్దుర్తి మండలం నెల్లూరు గ్రామంలో గురువారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. మెడిసిటీ హాస్పిటల్ మేడ్చల్ వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. హైదరాబాద్ నుండి వచ్చిన ప్రత్యేక వైద్య బృందం బిపి, షుగర్, చెవి, ముక్కు, గొంతు, థైరాయిడ్, గర్భసంచి సంబంధిత వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. సుమారు 150 మందికి పైగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు 45 మందికి ఆపరేషన్లు అవసరం ఉండడంతో మెడిసిటీ హాస్పిటల్స్ సౌజన్యంతో ఉచితంగా ఆపరేషన్ నిర్వహిస్తామని తెలిపారు.ఈ వైద్య శిభిర కార్యక్రమంలో డాక్టర్లు సందీప్, రెహాన్, రోహన్, స్వాతి, సునీల్ , మార్కెటింగ్ ఇంచార్జి వెంకటాద్రి, సురేష్,రాఘవేంద్ర, నాగార్జున,దీక్ష,ఇజాజు,రవిలు పాల్గొనడం జరిగింది.

## భూక్య వీరభద్రను పరామర్శించిన గిరిజన ఉద్యోగ సంఘాలు

తెలంగాణ పత్రిక,జూన్ 26 ఖమ్మం స్టాపర్/ వైరా ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం వైరాలో సుందరయ్య నగర్ లో తన నివాసంలో ,గిరిజన ఉద్యోగ సంఘాల నేతలు ,మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ టేస్టా, రాష్ట్ర అధ్యక్షులు బాదావత్ శంకర్, నాయక్,ఇరిగేషన్ డిఇ తజావత్ వెంకట్రాం నాయక్,ఎక్సైజ్ శాఖ హెచ్, బి, నాయక్ నివాసంలో పరామర్శించిన రోడ్డు ప్రమాదం సంఘటన అడిగి తెలుసుకున్నారు, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పరామర్శించిన వారిలో ట్రైబల్ డిపార్ట్మెంట్ హెచ్ఎం ఎల్ రాములు నాయక్, ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూక్యా బిక్షపతి రాథోడ్ తదితరులు ఉన్నారు

# రోడ్డు ప్రమాదాల నివారణకు పకడ్బందీగా చర్యలు చేపట్టాలి

**- అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ కె.హైమావతి**

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జూన్ 26 (తెలంగాణ పత్రిక):రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు అధికారులు పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కె.హైమావతి సూచించారు. గురువారం ఐడిఓసి సమావేశ మందిరంలో పోలీస్, నేషనల్ హైవే, మరియు సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాజీవ్ రహదారి వెంట సర్వీస్ రోడ్డు లేకపోవడం వలన రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని చెప్పారు. మూలమలుపుల వద్ద రోడ్డు కనిపించకుండ ఆవరించిన మొక్కలు, చెట్ల పొదలను తొలగించాలని, గ్రామీణ ప్రాంతాల్లో రోడ్డు ప్రమాదాలపై అవగాహన సదస్సులను నిర్వహించాలని సూచించారు. రాజీవ్ రహదారి వెంట రోడ్డు ప్రమాదాలు జరిగే 10 ప్రదేశాలను పోలీస్ శాఖ గుర్తించిందని, పోలీస్, నేషనల్ హైవే మరియు సంబంధిత శాఖల అధికారులు జాయింట్ ఇన్స్పెక్షన్ చేసి, ప్రమాదాల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మార్కెట్లు, ఇతర రద్దీ ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అవసరమైన చోట బ్లింకర్ లను, స్పీడ్ ఇండికేటర్ సైన్ బోర్డులు, ఏర్పాటు చేయాలని, రోడ్లపై బస్సులు ఆపకుండా చూడాలని, రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగే సిద్దిపేట, కుకునూరుపల్లి, గజ్వేల్, గౌరారం లాంటి ప్రాంతాలలో జిబ్రా క్రాసింగ్ లను ఏర్పాటు చేసి రోడ్డు దాటడానికి వీలుగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం నిర్వహించిన డ్రగ్ కంట్రోల్ పై నిర్వహించిన సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు జిల్లాలో డి అడిక్షన్ సెంటర్ ను సంప్రదించిన బాధితులు వారికి అందించిన కౌన్సిలింగ్ , చికిత్స మరియు నమోదైన కేసులను




గురించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. స్కూల్ కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, జనసమీకరణ లేని ప్రాంతాల్లో మత్తు పదార్థాలను తీసుకునే అవకాశాలు ఉన్నందున పకడ్బందీ పర్యవేక్షణ ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఈఓ, డిఈ ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, పోలీస్ మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# యువత చెడు మార్గాల పట్ల ఆకర్షితం కాకుండా తల్లిదండ్రులు పర్యవేక్షించాలి

**- అదనపు కలెక్టర్ డి.వేణు**
**- మాదక ద్రవ్యాల నియంత్రణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి**
**- చెడు అలవాట్ల వైపు ఆలోచన వస్తే తల్లిదండ్రులను గుర్తు చేసుకోవాలి**
**- అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవం సందర్భంగా జిల్లా అవగాహన ర్యాలీ**
**- జేండా ఊపి ప్రారంభించిన అదనపు కలెక్టర్ డి.వేణు**

పెద్దపల్లి,ప్రతినిధి జూన్ 26 ( తెలంగాణ పత్రిక )యువత చెడు మార్గాల పట్ల ఆకర్షితం కాకుండా తల్లిదండ్రులు పర్యవేక్షించాలని అదనపు కలెక్టర్ డి.వేణు తెలిపారు.గురువారం జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవం సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు డిసిపి కరుణాకర్ తో కలిసి ఐటిఐ గ్రౌండ్స్ నుంచి నందన గార్డెన్స్ వరకు నిర్వహించిన జిల్లా స్థాయి అవగాహన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ,యువత చెడు అలవాట్ల వైపు






ఆకర్షితులైతే వచ్చే నష్టాలు, కుటుంబంలో మన తల్లిదండ్రులు, మన కుటుంబీకులు పొందే దుఃఖం అధికంగా ఉంటుందని, చెడు అలవాట్లకు మొదటి నుంచి దూరంగా ఉండాలని తెలిపారు. నేటి యువత రేపటి భావి భారత పౌరులని, వీరిలో కొంతమంది డ్రగ్స్ కు ఆకర్షితులైతే దేశ భవిష్యత్తు నాశనం అవుతుందని, దీనిని గుర్తించి డ్రగ్స్ వల్ల కలిగే విపరీత పరిణామాలపై అవగాహన పెంచుకొని దూరంగా ఉండాలని అదనపు కలెక్టర్ సూచించారు.యువత డ్రగ్స్ తో పాటు, గుట్కా, గంజాయి, మాదక ద్రవ్యాలు, సిగరెట్ మొదలగు చెడు అలవాట్లకు సైతం దూరంగా ఉండాలని, చెడు అలవాట్ల వల్ల ఆరోగ్యం దెబ్బతింటుందని, ఆలోచనా విధానం ఆలోచన శక్తి నశిస్తాయని అన్నారు.విద్యార్థులకు చదువుతో పాటు సంస్కారం, క్రమశిక్షణ చాలా కీలకమని, వీటిని ఎట్టి పరిస్థితులలో కోల్పోవద్దని ఆయన పేర్కొన్నారు. తల్లిదండ్రులు పిల్లలు జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకునేందుకు తాము కష్టాలు పడుతూ పిల్లలకు మంచి సౌకర్యాలు కల్పిస్తారని, వాటిని ఎట్టి పరిస్థితుల్లో దుర్వినియోగం చేసుకోవద్దని, మనం చెడు అలవాట్లకు గురైతే తల్లిదండ్రులు పడే క్షోభ వర్ణనాతీతమని, ఇది గుర్తుంచుకొని యువత మెలగాలని అదనపు కలెక్టర్ హితవు పలికారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ, జిల్లా సంక్షేమ అధికారి పి.వేణు గోపాల్ రావు, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ , జిల్లా రవాణా అధికారి రంగారావు, పోలీస్, ఎక్సైజ్ శాఖ అధికారులు, విద్యార్థిని, విద్యార్థులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ మహమ్మారిని సమాజం నుండి తరిమేయాలి..!

**- యువత చెడు అలవాటులకు బానిస కావద్దు..! జీవితాలను నాశనం చేసుకోవద్దు..!!**
**- సిద్దిపేట జిల్లా కలెక్టర్, కె హైమావతి**

హుస్నాబాద్, జూన్ 26 (తెలంగాణ పత్రిక)యువత డ్రగ్స్ బారిన పడకుండా తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని బంగారు భవిష్యత్తును నిర్మించుకోవడం కోసం మంచి ఆలోచన తోటి సమాజంలో మెలగాలని ఆకాంక్షిస్తున్నట్లు సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె హైమావతి అన్నారు గురువారం హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ప్రజా సంఘాలు, పోలీసుల ఆధ్వర్యంలో డ్రగ్స్ నిర్మూలనపై విద్యార్థులు మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె. హైమావతి పాల్గొని విద్యార్థులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ,డ్రగ్స్ వినియోగాన్ని నిర్మూలించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని కలెక్టర్ తెలిపారు. ముఖ్యంగా దేశానికి పట్టుకోమ్మలైన యువత, పిల్లలు డ్రగ్స్



బారిన పడకుండా ఉండాలని సూచించారు. డ్రగ్స్ అక్రమ రవాణా సమాచారాన్ని పోలీసులకు అందించి నిర్మూలించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉందన్నారు. యువత డ్రగ్స్ బారినపడి జీవితాలు నాశనం చేసుకోవద్దన్నారు. డ్రగ్స్ కు ఎవరైనా అలవాటు పడిన వారు ఉంటే వారిని విముక్తి చేయడానికి జిల్లాలోని ప్రభుత్వాసుపత్రిలో డ్రగ్స్ డి ఎడిక్షన్ సెంటర్ ఉందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది అధికారులు ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నేడు హుస్నాబాద్ నియోజకవర్గంలో మంత్రుల పర్యటన..

**- పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేయనున్న మంత్రులు**

అక్కన్నపేట జూన్ 26 (తెలంగాణ పత్రిక)హుస్నాబాద్ నియోజకవర్గంలో శుక్రవారం రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి తుమ్మల నాగేశ్వరరావు దామోదర్ రాజనర్సింహ లు హుస్నాబాద్ లో పర్యటించనున్నారని అనంతరం పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్నారని అక్కన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జంగపల్లి ఐలయ్య అన్నారు గురువారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడుతూహుస్నాబాద్ నియోజకవర్గ పలు అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా ఉదయం 10:00 గంటల వరకు బస్వాపూర్ గ్రామానికి చేరుకోని, బస్వాపూర్ గ్రామం నుండి రాష్ట్ర మంత్రులకు స్వాగతం పలకాలని తెలిపారు ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులకు మరియు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా తెలిపారు అనంతరం హుస్నాబాద్ నియోజవర్గం అభివృద్ధి కార్యక్రమాలలో రాష్ట్ర మంత్రులు పాల్గొనున్నారని11 గంటలకు హుస్నాబాద్ నూతనంగా 1 కోట్ల 50 లక్షలు నూతనంగా నిర్మిస్తున్న మాత శిశు ఆరోగ్యం కేంద్రం ని ప్రారంభించనున్నారు అలాగే 11:30 నిమిషాలకు 82 కోట్లతో 250 పడకల వైద్యశాలను శంకుస్థాపన చేయమన్నారు అలాగే 12 గంటలకు 77 కోట్ల 20 లక్షల రూపాయలతో కొత్తపెల్లి నుండి హుస్నాబాద్ వరకు 4 వరుసల రహదారిని శంకుస్థాపన చేయలన్నారు అనంతరం హుస్నాబాద్ నియోజకవర్గం ప్రజలతో 12. 30 నిమిషాలకు బహిరంగ సభ ఏర్పాటు చేయను ఇంటి బహిరంగ సభలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్న విజయవంతం చేయగలరని కోరారు.ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు బుర్ర ప్రభాకర్ బండి కుమార్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు త్రిమూర్తి , బైరవని



శ్రీనివాస్, మాజీ సర్పంచ్ ముత్యాల సంజీవరెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుల్లు పంద్రాల దాము తిరుపతి నాయక్, రాంబాబు నాయక్, బద్దం రాజిరెడ్డిభాస్కర్ నాయక్ పంగ రాకేష్ మేక రమేష్ బెజ్జంకి సారయ్య వల్లపు పరశురాములు రాజిరెడ్డి, రమణాచారి సంపత్ రెడ్డి, అశోక్ గంగారపు అనిల్ అనుముల నాగరాజ్ తాళ్ల ప్రశాంత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు...





**- విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి...**

**- జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్ పి.నీరజ...**

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జూన్ 26 (తెలంగాణ పత్రిక):ప్రపంచ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్ పి నీరజ ఆదేశాల మేరకు సీనియర్ సివిల్ జడ్జ్ రాధిక జైశ్వాల్ ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని నెహ్రూ నగర్ లో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నీరజ మాట్లాడుతూ మత్తు పదార్థాల వాడకం వల్ల ఏర్పడే అనర్థాలను గురించి, మత్తులో చేస్తున్న తప్పులకు పడేటటువంటి శిక్షణ గురించి విద్యార్థులకు వివరించారు ఈ కార్యక్రమంలో సిరిసిల్ల న్యాయవాద సంఘం అధ్యక్షులు జూపల్లి శ్రీనివాసరావు, లోక్ అదాలకు సభ్యులు చింతోజు భాస్కర్, ఆడేపు వేణు, మానసిక వైద్యులు డాక్టర్ ప్రవీణ్, డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ మల్లేష్ యాదవ్, రిజర్వ్ ఎస్సై సాయికిరణ్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాగుల భాగ్యరేఖ, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి జిల్లా ఆర్టీవో కార్యాలయం పై ఏసీబీ దాడులు.



పెద్దపల్లి,ప్రతినిధి జూన్ 26(తెలంగాణ పత్రిక ):ఆర్టీఏ శాఖలో భారీ స్థాయిలో అవినీతి జరుగుందన్న విశ్వసనీయ సమాచారం మేరకుపెద్దపల్లి జిల్లా కేంద్రంలోనిఆర్టీవో కార్యాలయంలో అవినీతి నిరోధక శాఖ అధికారులు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. వినియోగదారూల నుంచి ప్రత్యేకంగా ఏజెంట్లను ఏర్పాటు చేసుకొని ఆర్టీవో అధికారులు అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారనే పక్క సమాచారంతో గురువారం కరీంనగర్ ఏసీబీ (%ూజదీ%) డీఎస్పీ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం ఒక్కసారి గా పెద్దపల్లి ఆర్టీవో కార్యాలయం పై అటాక్ చేశారు. కార్యాలయంలో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించగా పలువురు ఏజెంట్లను అదుపులోకి తీసుకొని ఆర్టీఏ కార్యాలయంలో విచారిస్తున్న ఏసీబీ అధికారులు. ఏసీబీ అధికారులను చూసి పరారైన మరి కొంతమంది ఆర్టీఏ ఏజెంట్లు అధికారులు జిల్లా కేంద్రంలోని జిల్లా ట్రాన్స్ పోర్ట్ అధికారి, మోటర్ వెహికల్ ఇన్ స్పెక్టర్ కార్యాలయాలను అదుపులోకి తీసుకొని సోదాలు నిర్వహిస్తున్నారు. అధికారులు సోదాలు నిర్వహించడంతో పోలీసులు దరఖాస్తుదారులను నిలిపివేశారు.బయటి వారిని లోనికి, లోపల ఉన్న వారిని బయటికి వెళ్లకుండా తాళాలు వేసి సోదాలు నిర్వహిస్తున్నారు. పలువురు అధికారులను అవినీతిపై విచారించారు.ఈ సందర్భంగా ఆర్టీవో కార్యాలయ ఏజెంట్ లుగా వ్యవహరిస్తున్న ఏజెంట్ల సంఘం అధ్యక్షుడితో పాటుగా ఓ అధికారికి సంబంధించిన ఇద్దరు డ్రైవర్లు, ఏజెంట్లను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్న ఏసీబీ అధికారులు ఏ పనికి ఎంత తీసుకుంటున్నారు? అధికారులకు ఎంత ఇస్తున్నారు? అనే పూర్తి సమాచారాన్ని సేకరిస్తున్నారు. పలువురు అధికారులను అవినీతిపై విచారించారు. ఇంకా పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది

# డ్రగ్స్ రహిత సమాజానికి యువత ఉద్యమించాలి

**- కామారెడ్డి జిల్లా కలెక్టర్**

కామారెడ్డి, జూన్ 26,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) యువత చెడు మార్గాల పట్ల ఆకర్షితం కాకుండా తల్లిదండ్రులు పర్యవేక్షించాలి మాదక ద్రవ్యాల నియంత్రణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి అని కామారెడ్డి జిల్లా కలెక్టర్ సూచించారుచెడు అలవాట్ల వైపు ఆలోచన వస్తే తల్లిదండ్రులను గుర్తు చేసుకోవాలి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ డ్రగ్స్ వాడము, ఇతరులను వాడనీయము. సమాచారం తెలిస్తే 1908 సమాచారం ఇవ్వాలి జిల్లా ఎస్పీరాజేష్ చంద్ర అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ జేండా ఊపి ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ , జిల్లా ఎస్పి చంద్ర మరియు కామారెడ్డి జిల్లా ఉన్నత అధికారులు అందరూ , వివిధ పాఠశాలల, కళాశాలల విద్యార్థిని విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు, పుర ప్రముఖులు ర్యాలీ లో పాల్గొన్నారు.డ్రగ్స్ రహిత సమాజానికి యువత ఉద్యమించాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ హితవు పలికారు.గురువారం జిల్లా సంక్షేమ శాఖ, పోలీస్, మద్య నిషేధ మరియు ఆబ్కారీ శాఖ సమన్వయంతో అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవం సందర్భంగా అదనపు కలెక్టర్ విక్టర్ , జిల్లా జడ్జి వరప్రసాద్ సివిల్ జడ్జి శ్రీమతి నగరాని , అదనపు ఎస్పి నర్సింహా రెడ్డి, అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి జిల్లా మద్య నిషేద ఆబ్కారీ అధికారి బి. హనుమంతరావు, జిల్లా సంక్షేమ అధికారి ప్రమీల , కామారెడ్డ ఆర్డీవో కామారెడ్డి డీఈవో రాజు, కామరేడ్డి తాసిల్దార్ జనార్దన్ జిల్లా పోలీసు యంత్రాంగం జిల్లా సంక్షేమ శాఖ సిబ్బంది ప్రభుత్వ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు, తో కలిసి %జూ×% చర్చి నుం డి కళాభారతి ఆడిటోరియం వరకు ర్యాలి నిర్వహించడం జరిగింది.విద్యార్థులు, అంగన్వాడి టీచర్లు, పోలిస్ సిబ్బంది ఆశా వర్కర్లు, మహిళలు, ఉపాధ్యాయులు అత్యధిక సంఖ్యలో పాల్గొనగా %జూ×% చర్చి నుండి కళాభారతి ఆడిటోరియం వరకు డ్రగ్స్ వ్యతిరేక నినాదాలు చేశారు. అనంతరం



ప్లకార్డులతో నినాదాలు చేస్తూ ఉత్సాహభరితంగా కొనసాగింది.జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ,లి యువత చెడు అలవాట్ల వైపు ఆకర్షితులైతే వచ్చే నష్టాలు, కుటుంబంలో మన తల్లిదండ్రులు, మన కుటుంబీకులు పొందే దుఃఖం అధికంగా ఉంటుందని, చెడు అలవాట్లకు మొదటి నుంచి దూరంగా ఉండాలని తెలిపారు. నేటి యువత రేపటి భావి భారత పౌరులని, వీరిలో కొంతమంది డ్రగ్స్ కు ఆకర్షితులైతే దేశ భవిష్యత్తు నాశనం అవుతుందని, దీనిని గుర్తించి డ్రగ్స్ వల్ల కలిగే విపరీత పరిణామాలపై అవగాహన పెంచుకొని దూరంగా ఉండాలని కలెక్టర్ సూచించారు.యువత డ్రగ్స్ తో పాటు, గుట్కా, గంజాయి, మాదక ద్రవ్యాలు, సిగరెట్ మొదలగు చెడు అలవాట్లకు సైతం దూరంగా ఉండాలని, చెడు అలవాట్ల వల్ల ఆరోగ్యం దెబ్బతింటుందని, ఆలోచనా విధానం ఆలోచన శక్తి నశిస్తాయని అన్నారు.విద్యార్థులకు చదువుతో పాటు సంస్కారం, క్రమశిక్షణ చాలా కీలకమని, వీటిని ఎట్టి పరిస్థితులలో కోల్పోవద్దని ఆయన పేర్కొన్నారు. తల్లిదండ్రులు పిల్లలు జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకునేందుకు తాము కష్టాలు పడుతూ పిల్లలకు మంచి సౌకర్యాలు కల్పిస్తారని, వాటిని ఎట్టి పరిస్థితుల్లో దుర్వినియోగం చేసుకోవద్దని, మనం చెడు అలవాట్లకు గురైతే తల్లిదండ్రులు పడే క్షోభ వర్ణనాతీతమని, ఇది గుర్తుంచుకొని యువత మెలగాలని



అదనపు కలెక్టర్ హితవు పలికారు. జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర మత్తు పదార్థాలు సేవించడం వల్ల మనుషులు విచక్షణ కోల్పోయి అనేక నేరాలు చేస్తున్నారని , అనేక కేసులు మత్తు పదార్థాల వలన నమోదు అవుతున్నాయని తెలిపారు..నేటి యువతరం డ్రగ్స్ వాడడం, ఇతరులను వాడనీయం, అనే నానుడితో ముందుకు పోతూ మత్తు పదార్థాలు సేవించిన వారి వివరాలు తెలిస్తే 1908 సమాచారం అందించాలని , సైబర్ నేరాలు అరికట్టేందుకు (1930) సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా యువతకు పలు సూచనలు సలహాలు అందించారు.ముఖ్య అతిథిగా జిల్లా జడ్జి వరప్రసాద్ మాట్లాడుతూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు ఎవరైనా మత్తు పదార్థాలు సేవిస్తే మా దృష్టికి తీసుకునిరావలని,సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు ,అలాగే టోల్ ఫ్రీ నెంబర్,1908, 1933,1446, లకు కాల్ చేసి సమాచారం ఇవ్వమని పేర్కొన్నారుతదనంతరం గెలుపొందిన విజేతలకు కలెక్టర్ బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో పోలీస్, ఎక్సైజ్ శాఖ అధికారులు,జిల్లా సంక్షేమ శాఖ ఆధికారులు విద్యార్థిని, విద్యార్థులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతీ, యువకులకు ఉపాధి కల్పించడంలో ప్రభుత్వాలు విఫలం

**-ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బ్రామండ్లపెల్లి యుగేందర్..**

చిగురుమామిడి,జోన్26 (తెలంగాణ పత్రిక):ఎంతోమంది యువతీ యువకులు ఉన్నత చదువులు చదువుకొని నిరుద్యోగంతో కొట్టుమిట్టాడుతిన్నారని, వారికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడంలో పాలక ప్రభుత్వాలు విఫలం చెందాయని ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బ్రామండ్లపెల్లి యుగేందర్ ఆరోపించారు.గురువారం రోజున అఖిల భారత యువజన సమాఖ్య. ఏఐవైఎఫ్ చిగురుమామిడి మండలంలోని అన్ని గ్రామాలలో ఏఐవైఎఫ్ శాఖల కమిటీలు వేయడానికి మండలంలోని ఏఐవైఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశం అమరజీవి ముస్కు రాజిరెడ్డి స్మారక భవనంలో ఏఐవైఎఫ్ మండల నాయకుడు చెంచల రవి అధ్యక్షతన జరిగింది.సమావేశమునకు ముఖ్యఅతిథిగా ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బ్రామండ్ల పెల్లి యుగేందర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా యుగంధర్ మాట్లాడుతూ అఖిల భారత యువజన సమాఖ్య నిరంతరం నిరుద్యోగ సమస్యపై,ఉద్యోగ,ఉపాధి అవకాశాల కల్పన కోసం ఉద్యమాలు పోరాటాలు నిర్వహిస్తుందని,కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ఎన్నో హామీలు ఇచ్చి మరిచిపోయిందని,ఏటా కోటి ఉద్యోగాల మాట నీటి మూటల అయ్యాయని, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ కేంద్ర ప్రభుత్వంలో హెూంశాఖ సహాయ మంత్రిగా ఉండి కూడా నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడానికి ఏ ఒక్క పరిశ్రమలు కూడా ఈ ప్రాంతానికి తెచ్చిన పాపాన పోలేదని యుగేందర్ ఆరోపించారు.పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో కూడా నిరుద్యోగాన్ని రూపుమాపడానికి గత ప్రభుత్వం కంటి తుడుపు చర్యలుగా కొన్ని ఉద్యోగాలు కల్పించినప్పటికీ ఇంకా లక్షలాదిమంది నిరుద్యోగులు ఉన్నారని,కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత ఉందని,రాజీవ్ యువ వికాసం పథకం నిరుద్యోగ యువకులందరికీ అందించాలని,అర్హులైన వారికి కాకుండా ఇతరులకు అందిస్తే ఏఐవైఎఫ్ చూస్తూ ఊరుకోదని



ప్రభుత్వంపై పోరాడుతుందని యుగేందర్ హెచ్చరించారు.ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ నాయకులు చెంచల రవి ,పి.వెంకటేష్,లక్కిరెడ్డి సురేందర్ రెడ్డి,చెప్యాల శ్రీనివాస్,పైడిపల్లి శశి కుమార్, సిహెచ్.హరీష్చారి,రాజు,తిరుపతి,శ్రీశైలం,జి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్లలో పారదర్శకతే మా లక్ష్యం...

**- ప్రభుత్వ సలహాదారు షబ్బీర్**

కామారెడ్డి, జూన్ 26,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) ఇందిరమ్మ ఇండ్లలో పారదర్శకత పాటించాలని, అవినీతికి పాల్పడే నాయకులను సస్పెండ్ చేయిస్తామని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్ హెచ్చరించారు. మాచారెడ్డి మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్లను, కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం ఏర్పాటు చేసిన పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో బావ బామ్మర్ది అని ఎవరైనా నిజమైన పేదలకు ఇండ్లు మంజూరు చేయకుండా బంధుప్రీతిని, అవినీతికి పాల్పడే నాయకులు కాంగ్రెస్ పార్టీకి అవసరం లేదన్నారు. ఇండ్లు లేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని భరోసా కల్పించండని ఆయన నాయకులకు హితవు పలికారు. ఇది దొంగల



పార్టీ కాదని నిరుపేదల సంక్షేమం కోరే పార్టీ అని అన్నారు. అడవులను నరికేసి రాత్రికి రాత్రే దోజర్లతోని 10, 20 ఎకరాలను చదును చేసుకుంటే తాను వారికి మద్దతు ఇవ్వదలుచుకోలేదన్నారు. అడవులను నరికివేస్తే భావితరాలకు వర్షాలు ఆక్సిజన్, వాతావరణ సమతుల్యం దొరకవని వివరించారు.తాతల కాలం నుంచి స్వాధీనంలో ఉన్న భూములకు మాత్రం తాను రెవెన్యూ మంత్రితో రెవెన్యూ సదస్సు ఏర్పాటు చేసి చట్టబద్ధంగా హక్కుపత్రాలను ఇచ్చే బాధ్యత తీసుకుంటానని ఆయన స్పష్టం చేశారు. అటవీ శాఖ అధికారుల విధులకు ఆటంకం కలిగించకుండా అడవులను రక్షించడంలో మీరు కూడా భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అమలవుతున్న రాష్ట్ర ప్రభుత్వ పథకాలను విస్తృతంగా ప్రచారం చేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం కోసం ప్రతి కార్యకర్త సైనికుడుల కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# మాదకద్రవ్యాల నియంత్రణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

శంషాబాద్ ప్రతినిధి, జూన్ 26, తెలంగాణ పత్రిక.. డ్రగ్స్ నిర్మూలనకు ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమంలో భాగంగా గురువారం నాడు శంషాబాద్ పట్టణంలో ఆర్ జి ఐ ఏ పోలీసుల ఆధ్వర్యంలో డ్రగ్స్ నిర్మూలన కార్యక్రమాన్ని భారీ ఎత్తున చేపట్టారు. శంషాబాద్ పట్టణంలోని వివిధ కళాశాలల విద్యార్థులు,శంషాబాద్ డిసిపి, అడిషనల్ డిసిపి, ఎసిపి, శంషాబాద్ ఇన్స్పెక్టర్,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెడు అలవాట్లకు మొదటి నుంచే దూరంగా ఉండాలని తెలిపారు. నేటి యువత రేపటి భావి భారత పౌరులని, వీరిలో కొంతమంది డ్రగ్స్ కు ఆకర్షితులైతే దేశ భవిష్యత్తు నాశనం అవుతుందని, దీనిని గుర్తించి డ్రగ్స్ వల్ల కలిగే దుష్ పరిణామాలపై అవగాహన పెంచుకొని దూరంగా ఉండాలని డీసీపీ సూచించారు.యువత డ్రగ్స్ తో పాటు, గుట్కా, గంజాయి,



మాదక ద్రవ్యాలు, సిగరెట్ మొదలగు చెడు అలవాట్లకు సైతం దూరంగా ఉండాలని, చెడు అలవాట్ల వల్ల ఆరోగ్యం దెబ్బతింటుందని, ఆలోచనా విధానం ఆలోచన శక్తి నశిస్తాయని అన్నారు.విద్యార్థులకు చదువుతో పాటు



సంస్కారం, క్రమశిక్షణ చాలా కీలకమని, వీటిని ఎట్టి పరిస్థితులలో కోల్పోవద్దని ఆయన పేర్కొన్నారు..ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

Editor, Printer, Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1, Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar-500001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdi and Dist: Karimnagar-505001, Telangana State. Editor: B.VENKATESHAM, Cell: 8341110 143

# లాలాగూడలోని హాస్పిటల్‌లో కార్డియాక్ క్యాత్ ల్యాబ్ యూనిట్‌ను ప్రారంభం







**- దక్షిణ మధ్య రైల్వే జిఎం అరుణ్ కుమార్ జైన్**

సికింద్రాబాద్/కంటోన్మెంట్/తెలంగాణ పత్రిక జూన్26 :సికింద్రాబాద్ లాలాగూడలోని సెంట్రల్ హాస్పిటల్‌లో కార్డియాక్ క్యాత్ ల్యాబ్ అడ్వాన్స్‌డ్ కార్డియాక్ యూనిట్ ను జిఎం అరుణ కుమార్ జైన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అరుణ్ కుమార్ జైన్ మాట్లాడుతూ ఈ నూతన కార్డియాక్ క్యాత్ ల్యాబ్లో గుండె సంబంధిత యాంజియోగ్రామ్‌లు, యాంజియోప్లాస్టీలు వంటి కీలకమైన ప్రక్రియలను నిర్వహించడానికి వీలు కల్పిస్తూ హృద్రోగులకు సకాలంలో చికిత్సను అందించుటకు ఉపయోగపడుతుందన్నారు. అడ్వాన్స్‌డ్ కార్డియాక్ యూనిట్‌లో ఆధునిక కార్డియాక్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్, కార్డియోథొరాసిక్ ఆపరేషన్ థియేటర్ ఒకే చోట ఉండడం వలన పూర్తిస్థాయి కార్డియాక్ సంరక్షణను అందజేస్తాయి. ఈ అడ్వాన్స్‌డ్ కార్డియాక్ యూనిట్ ప్రారంభంతో లాలా గూడలోని సెంట్రల్ హాస్పిటల్ భారతీయ రైల్వేలలో క్యాత్ ల్యాబ్ కలిగి ఉన్న నాల్గవ ఆసుపత్రిగా నిలిచింది. రైల్వే లబ్ధిదారులకు ముఖ్యంగా గుండె సంబంధిత వ్యాధులలో అత్యవసర చికిత్సను అందించేందుకు ఎంతోగానో ప్రయోజనకారిగా ఉంటుంది.రైల్వే ఉద్యోగులు,వారి కుటుంబాలకు ఆరోగ్య సంరక్షణకు సంబందించిన మౌలిక సదుపాయాలను బలోపేతం చేసే దిశగా ఈ కొత్త సౌకర్యం అని అన్నారు.సకాలంలో గుండె సంబంధిత సంరక్షణ ప్రాణాలను కాపాడుతుందని,ఈ చొరవ దక్షిణ మధ్య రైల్వేకు తన సిబ్బంది శ్రేయస్సు పట్ల ఉన్న నిబద్ధతను ప్రతిబింబిస్తుందని అరుణ్ కుమార్ జైన్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ నిర్మలా రాజారాం, హైదరాబాద్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ లోకేష్ విష్ణోయ్, సెంట్రల్ హాస్పిటల్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ ఐ. శివ నాగ ప్రసాద్,సెంట్రల్ హాస్పిటల్ చీఫ్ స్టాఫ్ సర్జన్ 1 (కార్డియాలజిస్ట్) డాక్టర్ ఎన్వీబీకే సాయి, సెంట్రల్ హాస్పిటల్ చీఫ్ స్టాఫ్ సర్జన్ 2 డాక్టర్ కృష్ణవేణి,వివిధ శాఖలకు చెందిన ప్రధానాధిపతులు,ఇతర సీనియర్ అధికారులు,వైద్యులు,ఆసుపత్రి సిబ్బంది, గుర్తింపు పొందిన ట్రేడ్ యూనియన్ల ప్రతినిధులు,రిటైర్డ్ ఉద్యోగులు తదితరు పాల్గొన్నారు...

## నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ను వెంటనే మూసివేయాలి




**- భారతీయ విద్యార్థి మోర్చా డిమాండ్**
**- అనుమతి లేని పాఠశాలలో విద్యార్థులను చేర్పించకండి**

కామారెడ్డి, జూన్ 26,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి ) కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఢిల్లీ పబ్లిక్ స్కూల్ నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న పాఠశాల ను వెంటనే మూసివేయాలని మండల విద్యా శాఖ అధికారికి వినతిపత్రం అందజేసినట్లు జాతీయ విద్యార్థి మోర్చా జిల్లా నాయకులు ఆర్బాస్ ఖాన్ తెలిపారు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఆర్బాస్ ఖాన్ మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా తోక పేరుతో పాఠశాలకు అనుమతి ఇవ్వదు అని ప్రభుత్వం చెపుతున్న ఇష్టానుసారంగా అనుమతులు తెచ్చుకుంటున్నారు.పిట్లం లో ఏర్పాటు చేసిన ఢిల్లీ పబ్లిక్ పాఠశాల కూడా పబ్లిక్ తోక పేరుతో విద్యార్థులను వారి తల్లిదండ్రులు మోసం చేస్తున్నారు.గవర్నింగ్ బాడీ ఏర్పాటు చేయకుండానే ఇష్టానుసారంగా ఫీజులు,పుస్తకాలు,టై,బెల్టు తో వ్యాపారం చేస్తున్నారు.విద్యార్థులకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించకుండా ఫీజులు వసూలు చేస్తున్నారు.సరైన అర్హత లేని వారి తో విద్యా బోధన చెపిస్తున్నారు.విద్యార్థులకు ఆడుకోవడానికి సరైన ఆట స్థలం లేదు అన్నారు.వెంటనే ఈ పాఠశాల ఓపినింగ్ పరిమిషన్ ని రద్దు చేయాలని మూసివేయాలని అన్నారు.లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆదోళన చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పిట్లం ఇంచార్జి శేఖర్,ప్రసన్న,శివ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన, మీ సేవా కేంద్రాల ద్వారా అందిన కొత్త రేషన్ కార్డుల దరఖాస్తుల విచారణ వేగవంతం చేయాలి

**- రేషన్ షాపులను క్రమం తప్పకుండా తనిఖీలు చేయాలి.**
**- పౌర సరఫరాల శాఖ అధికారులతో సమీక్ష**
**.... పి. ప్రావీణ్య,జిల్లా కలెక్టర్**



సంగారెడ్డి కాంసెన్సీ ( తెలంగాణ పత్రిక)జూన్ 26 కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలో ధాన్య సేకరణ, సిఎంఆర్ డెలివరీ, రేషన్ పంపిణీ, కొత్త రేషన్ కార్డుల దరఖాస్తులు, పాఠశాలలకు గ్యాస్ కనెక్షన్లు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య , జిల్లా సివిల్ సప్లై శాఖ అధికారులతో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ... 2023%–%24 రబీ సీజన్ కింద సిఎంఆర్ (%జవీ=%) కింద బియ్యం పెట్టడం 94 శాతం లక్ష్యం పూర్తయ్యిందని, మిగిలిన 6 శాతం సిఎంఆర్ పూర్తి చేయాలని సివిల్ సప్లై అధికారులు తెలిపారు. తొమ్మిది మిల్లుల నుండి సరఫరా కా వలసిన సిఎంఆర్ తక్షణ మే పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు.. 2024–25 ఖరీఫ్ %a% రబీ సీజన్లలో సిఎంఆర్ డెలివరీ లక్ష్యాలపై ప్రణాళికలు ముందుగానే వ్యూహాత్మక గా రూపొందించుకోవాలని, కలెక్టర్ అధికారులకు సూచించారు.ఇప్పటివరకు రైతుల నుండి మొత్తం 1,47,290 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించామని ఈ సందర్భంగా సివిల్ సప్లై శాఖ అధికారులు కలెక్టర్ కు వివరించారు. ధాన్యం అమ్మిన రైతులకు సకాలంలోనే డబ్బులు వారి వారి బ్యాంకు కలలో జమాయినట్లు అధికారులు వివరించారు అదేవిధంగా ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యం పంపిణీ విధానం ఎలా సాగుతున్నదీ అడిగి తెలుసుకున్నారు. రేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి నాణ్యమైన బియ్యం అందించాలని అన్నారు. ప్రజా పాలన, మీ సేవా కేంద్రాల ద్వారా అందిన కొత్త రేషన్ కార్డుల దరఖాస్తులపై విచారణ తక్షణమే పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. అసలైన లబ్ధిదారులకు ఆలస్యం లేకుండా కార్డులు జారీ చేయడం అత్యవసరం అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా డీటీ సివిల్ సప్లై అధికారులు, రేషన్ షాపులను క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలనీ, నిబంధనలకు విరుద్ధంగా పనిచేస్తున్న షాపులపై తగిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. ప్రజలకు నాణ్యమైన నిత్యావసర వస్తువులు సమయానికి అందేలా పర్యవేక్షణ మరింత మెరుగుపర్చాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజన కార్యక్రమం విజయవంతంగా కొనసాగేందుకు, విద్యాశాఖతో సమన్వయంతో గ్యాస్ కనెక్షన్ల కోసం అవసరమైన డాక్యుమెంటేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. పిల్లలకు భద్రమైన వంటగదులు, అవసరమైన వంట గ్యాస్ కనెక్షన్లతో విద్యాసంస్థలు సమకూర్చుకోవడం కోసం, సివిల్ సప్లై శాఖ తనవంతు బాధ్యతను నిర్వర్తించాలన్నారుఈ సమీక్ష సమావేశంలో జిల్లా సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ అంబదాస్ రాజేశ్వర్ జిల్లా సివిల్ సప్లై అధికారిని, బాల సరోజ, సివిల్ సప్లై మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ నివారణ సమాజం ఏర్పాటులో ప్రతి ఒక్కరు భాగస్వామి కావాలి



**- తహసిల్దార్ సరిత, ఎంపీడీఓహరిసింగ్ -**

కోదాడ : జూన్ 26(తెలంగాణ పత్రిక )డ్రగ్స్ మహమ్మారి మత్తులో పడి జీవితంలో నాశనం చేసుకోవద్దు ఎస్సై అజయ్ కుమార్ డ్రగ్ రహిత సమాజాన్ని నిర్మించడంలో విద్యార్థులు తల్లిదండ్రులు విద్యావంతులు ప్రజలు ప్రతి ఒక్కరు ప్రధాన భూమిక పోషించాలని నడిగూడెం మండల తాహసిల్దార్ సరిత అన్నారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన డ్రగ్స్ నిర్మూలన కొరకు ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమంలో భాగంగా నడిగూడెం మండల కేంద్రంలో గురువారం విద్యార్థులతో నిర్వహించిన ర్యాలీలో పాల్గొని ఆమె మాట్లాడారు.ఎంపీడీఓ హరిసింగ్ మాట్లాడుతూ మన జీవితం మన చేతుల్లో ఉందని విద్యార్థులు చిన్నతనం నుండి క్రమశిక్షణ మంచి విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలు చేరుకోవాలని మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఆయన సూచించారు. ఎస్ఐ అజయ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు డ్రగ్స్ గంజాయి,మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ చదువు పై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. తల్లిదండ్రులు పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ జాగ్రత్త వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గురుకుల ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి, ఏవో దేవప్రసాద్,ఏపీవో రవి చందర్, ఐసిడిఎస్ సూపర్వైజర్ ఉపాధ్యాయులు మీరాజుద్దీన్, మౌలానా అహ్మద్, కత్తి వెంకటేశ్వర్లు,పల్లె దవఖాన వైద్యుడు హరినాథ్, ఉత్తమ్ పద్మావతి యువసేన, కాంగ్రెస్ పార్టీ నాయకులు వేపూరి సుధీర్, పోలీసు సిబ్బంది అంగన్వాడి టీచర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

## చెత్తను రీసైకిల్ చేసి వస్తువులను తయారు చేయడం భేష్..

**- మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్...**






హుజురాబాద్ జూన్ 26 (తెలంగాణ పత్రిక)జమ్మికుంట చెత్త చెత్త కాదు.. చెత్తను రెడ్యూస్ చేయండి.. అంటూ మున్సిపల్ వాహనాలలో ప్రజలకు తెలిసేలా చెప్పడంతో పట్టణంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఆది గమనించి చెత్త నుండి వస్తువులను తయారు చేసి అందరిని ఆకట్టుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం ప్రతి మున్సిపాలిటీ పరిధిలో 100రోజుల ప్రత్యేక కార్యక్రమంలో గురువారం మునిసిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ బాలుర పాఠశాలలోని విద్యార్థిని, విద్యార్థులు చెత్త నుండి వస్తువులను తయారు చేసి అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ చెత్తను ప్రజలు ఆరుబయట వేయకుండా ఉండేందుకు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని, కానీ నేడు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు చెత్తను ఏ విధంగా వాడుకోవచ్చో చేసి చూపించారన్నారు. మార్పు మన నుండి మొదలు కావాలని, ఆ మార్పు అభివృద్ధి ముందుడుగు అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా సుమారు 45 మంది విద్యార్థులు చెత్తతో వస్తువులను తయారు చేయగా మంచి ప్రతిభ కనబర్చిన విద్యార్థులలో ముగ్గురికి బ్యాగులు బహూకరించగా, మిగిలిన వారికి పెన్నులను బహుకరించారు. ఈ మార్పు మనందరిలో రావాలని, చెత్తను రెడ్యూస్ , రియూజ్ , రీసైకిల్, చేయవచ్చని ఆయన సందర్భంగా తెలిపారు. పట్టణంలోని ప్రజలు చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా ఇంటికి వచ్చే వాహనాలకు అందించాలని తెలిపడం జరిగింది. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని పాత వ్యవసాయ మార్కెట్ సమీపంలో చెత్తను రోడ్లపై వేసిన ప్రాంతాన్ని పూర్తిగా శుభ్రం చేసి అక్కడ గార్బేజ్ వల్నరబుల్ పాయింట్ గా ఏర్పాటు చేసి ముగ్గులు వేసి ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శానిటరీ ఇనస్పెక్టర్ మహేష్, సదానందం, శ్రీకాంత్ , శ్రీనివాస్, బాయ్స్ హైస్కూల్ హెడ్ మాస్టర్ సదానందం, పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## కర్నూలు జిల్లాలో రిలయన్స్ భారీ ప్లాంట్..

ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామిక అభివృద్ధికి ఊతమిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కర్నూలు జిల్లా సమీపంలో భారీ పరిశ్రమ ఏర్పాటు చేసేందుకు రిలయన్స్ సంస్థకు అనుమతిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ప్రాజెక్టు ద్వారా రూ.1622 కోట్ల పెట్టుబడితో పాటు, స్థానికులకు ఉపాధి అవకాశాలు కూడా లభించనున్నాయి. వివరాల్లోకి వెళితే, శీతలపానీయాలు, పండ్ల రసాలు, మరియు డ్రింకింగ్ వాటర్ తయారీకి సంబంధించిన పరిశ్రమను స్థాపించేందుకు రిలయన్స్ సంస్థ చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదముద్ర వేసింది. ఈ నెల 19వ తేదీన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి (ఎస్ఐపీబీ) సమావేశంలో ఈ ప్రతిపాదనకు ఆమోదం లభించినట్లు తెలుస్తోంది.

## మండలానికి 1.75కోట్ల నిధులు మంజూరు...

**- వివిధ గ్రామాలకు 19ఓపెన్ జిమ్ లు మంజూరు..**
**- 5గ్రామాల మహిళ సంఘాల భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు...**
**- పంచాయతీరాజ్ శాఖ ఏఈ నిరంజన్ రెడ్డి వెల్లడి..**



చిగురుమామిడి,జూన్26 (తెలంగాణ పత్రిక):కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని పలు గ్రామాలకు 19జిమ్ లను మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు పంచాయతీరాజ్ శాఖ ఏఈ మరియాల నిరంజన్ రెడ్డి,టీఎస్ ఈడబ్ల్యూ ఐడిసి ఏఈ సత్యనారాయణ రావు తెలిపారు.గురువారం ఏఈ నిరంజన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ మండలంలోని కొండాపూర్,గాగిరెడ్డిపల్లె,గునుకులపల్లె,ఓగులాపూర్, సీతారాంపూర్,లంబాడిపల్లె, ఉల్లంపల్లి,ముల్కనూర్ గ్రామాలకు ఓపెన్ జిమ్ లు మంజూరు అయినట్లు చెప్పారు.చిగురుమామిడికి,చిన్న ముల్కనూర్,బొమ్మనపల్లి, నవాబుపేట,రామంచ గ్రామాల్లో మహిళా సంఘాలకు భవనాలను మంజూరు చేస్తూ ఉత్తర్వులు వచ్చినట్లు పేర్కొన్నారు.ఒక్కో ఓపెన్ జిమ్ కు 5లక్షల రూపాయలు మంజూరు చేసినట్లు చేయగా,ఒక్కో మహిళా సంఘం భవనానికి 16లక్షలు మంజూరు చేసినట్లు చెప్పారు. మంజూరైన ఓపెన్ జిమ్ పనులను,మహిళా సంఘం భవనాల పనులను త్వరలోనే ప్రారంభిస్తామని నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు.టీఎస్ ఈడబ్ల్యు ఐడిసి ఏఈ సత్యనారాయణ రావు మాట్లాడుతూ మండలంలోని సుందరగిరి,రేకొండ,చిగురుమామిడి,ఇందుర్తి, నవాబుపేట,బొమ్మనపల్లి, ముల్కనూర్,రామంచ,ముది మాణిక్యం గ్రామాల్లోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు 9జిమ్ లను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని, ఒక్కో ఓపెన్ జిమ్ కు 5లక్షల రూపాయలు మంజూరు చేసినట్టు చెప్పారు.పాఠశాలల్లో త్వరలోనే ఓపెన్ జిమ్ ల నిర్మాణానికి పనులు ప్రారంభిస్తామని ఏఈ తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేసి ఓపెన్ జిమ్ ల నిర్మాణంతోపాటు మహిళా సంఘాలకు నిధులు కేటాయించడం పట్ల ఆయా గ్రామాల ప్రజలు,విద్యార్థులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## చదువుతోపాటు క్రీడలు ఎంతో అవసరం




**- లయన్స్ క్లబ్ స్నేహ గజ్వేల్ అధ్యక్షులు మల్లేశం.**

దుబ్బాక, జూన్26(తెలంగాణ పత్రిక):విద్యార్థులు జీవితంలో నాయకత్వ లక్షణాలు పెంపొందించడానికి, ఉన్నత శిఖరాలకు చేరుకోవడానికి చదువుతో పాటు క్రీడలు కూడా ఎంతో ఉపయోగకరమని లయన్స్ క్లబ్ స్నేహ గజ్వేల్ అధ్యక్షులు మల్లేశం అన్నారు. గురువారం రాయపోల్ మండల కేంద్రంలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు లయన్స్ క్లబ్ స్నేహ గజ్వేల్ ఆధ్వర్యంలో క్రీడా సామాగ్రి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు ఆటలు సమానంగా చూడాలన్నారు. శారీరకంగా మానసికంగా దృఢంగా ఉండాలి, ఆరోగ్య పరిరక్షణకు ప్రతిరోజు వ్యాయామం చేయాలన్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు హనుమంతు రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు క్రీడ సామాగ్రి అందజేసిన లయన్స్ క్లబ్ స్నేహ గజ్వేల్ వారిని ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులు చదువుతోపాటు ఆటల్లో రాణిస్తే మానసికంగా శారీరకంగా దృఢంగా ఉండటంతోపాటు జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకుంటారన్నారు. చదువుకు, ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ప్రాముఖ్యత ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎం. నాగరాజు, లైన్స్ క్లబ్ స్నేహ గజ్వేల్ ఉపాధ్యక్షులు డా. కుమారస్వామి, కోశాధికారి డి.సత్యనారాయణ, జోన్ చైర్మన్ నేతి శ్రీనివాస్, గ్రామ క్రీడాకారులు నరేష్, శ్రీకాంత్, పరశురాములు, నరేష్, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మత్తుకు బానిసై.... భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు

**- తొగుట సిఐ షేక్ లతీఫ్.**

దుబ్బాక, జూన్26(తెలంగాణ పత్రిక):గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల రహిత సమాజ నిర్మాణంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే సంకల్పంలో మనమందరం భాగస్వాములవుదామని తొగుట సిఐ షేక్ లతీఫ్ అన్నారు.గురువారం అంతర్జాతీయ మాదకద్రవ్యాల నివారణ దినోత్సవం సందర్భంగా రాయపోల్ మండల కేంద్రంలో విద్యార్థుల చేత ర్యాలీ నిర్వహించి, మానవహారం నిర్వహించారు. జూన్ 26 న అంతర్జాతీయ డ్రగ్స్ దుర్వినియోగ, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు మాదక ద్రవ్యాల వినియోగం, రవాణా తదనంతర పరిణామాల గురించి అవగాహన కల్పించారు. ప్రస్తుత సమాజంలో యువత డ్రగ్స్ పట్ల ఆకర్షితులవుతూ శారీరకంగా అనారోగ్యానికి గురవుతున్నారు. కొంతమందిలో మానసికంగా మార్పులు జరిగి విచక్షణ కోల్పోయి దొంగతనం, హత్యలు, హత్యాచారం, ఇతరులపై దాడికి దిగటం వంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ జైలు పాలు అవుతున్నారు.అటువంటి వ్యక్తులు కుటుంబానికి సమాజానికి అత్యంత ప్రమాదకరం. కావున రాబోవు తరం చెడు వ్యసనాల బారినపడి సమాజ విగ్రహాలుగా కాకూడదంటే విద్యార్థి దశ నుండే




మాదక ద్రవ్యాల పట్ల అవగాహన కలిగి ఉండటం అవసరమన్నారు. అంతేకాకుండా కల్తీ కల్లు, గంజాయి వంటి వాడకం సమాజంలో విరివిగా ఉన్న నేపథ్యంలో పిల్లలు తమ చుట్టుపక్కల ఉన్న బంధువులు, స్నేహితులు కుటుంబ సభ్యులలో ఎవరికైనా ఇలాంటి చెడు అలవాట్లు ఉంటే, వాటి వలన ఎదుర్కొని పరిణామాలను తెలుపాలని సూచించారు. గ్రామాలలో ఎవరైనా గంజాయి,ఇతర మాదకద్రవ్యాలైన సేవించేవారు ఉంటే వారి సమాచారాన్ని టోల్ ఫ్రీ నెంబర్ 1908 లేదా 100 కు ఫోన్ చేసి తెలిపాలని సమాచారం ఇవ్వాలన్నారు. ఇచ్చిన వ్యక్తుల వివరాలు గోప్యంగా ఉంచబడుతాయన్నారు.మాదకద్రవ్యాల వినియోగానికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో రాయపోల్ ఎస్ఐ రఘుపతి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాజు, కేజీబీవీ, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం ర్యాలీ

తెలంగాణ పత్రిక, జూన్ 26 ఖమ్మం స్టాపర్/ వైరాసమాజాన్ని చైతన్యవంతం చేయడంలో విద్యార్థులు ముందు ఉండాలని, వైరా పోలీస్ ఏసిపి శ్రీ రెహమాన్ విద్యార్థులను కోరారు.అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ భాగంగా ఈరోజు పోలీసు శాఖ ఆధ్వర్యంలో వైరా పట్టణ కేంద్రం లో జరిగిన విద్యార్థుల ర్యాలీ అనంతరం జరిగిన సభలో ఏసిపి మాట్లాడుతూ సమాజాన్ని చైతన్యవంతం చేసే బాధ్యత విద్యార్థులుదేని తెలిపారు.నేటి బాలలే రేపటి పౌరులని తెలుపుతూ, భారతదేశ అభివృద్ధి నేటి బాలల మీదే ఉందని తెలుపుతూ, సమాజానికి నేడు ఉద్యోగాలు, కలెక్టర్లు ,పోలీసులు ,టీచర్లు, సైంటిస్టులు ,మొదలైన వారందరూ నేటి విద్యార్థులు నుంచి తయారవుతారు అని తెలుపుతూ, వివిధ రకాల కారణాల వల్ల విద్యార్థులు చెడు సహవాసాలతో డ్రగ్స్, గంజాయి ,మాదకద్రవ్యాలకు అలవాటు పడుతున్నారని, దీనివలన సమాజం అశాంతికి గురవుతుందని , కూడా వ్యక్తిగతంగా జీవితాన్ని చాలా




నష్టపోతారని తెలుపుతూ, విద్యార్థులు ఈ విషయాల్లో తమ తమ గ్రామాల్లో ప్రచారం చేస్తూ మంచి అలవాట్లు అలవర్చుకోవాలని కోరారు. అదేవిధంగా ఈ విషయంలో తెలంగాణ ప్రభుత్వం మరియు పోలీస్ శాఖ చాలా కఠినంగా ఉన్నారని తెలుపుతూ విద్యార్థులు సమాజాన్ని చైతన్యవంతం చేయాలని కోరారు. అనంతరం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పోలీస్ శాఖ ఏర్పాటు చేసిన వ్యాసరచన పోటీల్లో మొదటి బహుమతి, ద్వితీయ బహుమతి, తృతీయ బహుమతి పొందిన విద్యార్థినిలు పి అప్ప సెకండ్ బైపిసి, ఎం రోజా సెకండ్ ఇయర్ ఎంపీసీ, ఎం అక్షిత ఫస్ట్ బైపిసి విద్యార్థులకు ఏసిపి రెహమాన్ చేతుల మీదుగా పుస్తకాలు బహుమతిగా ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ సీఐ సమత ఎస్ఐ , స్థానిక ఎస్సై శ్రీ రామారావు , కళాశాల అధ్యాపకులు డాక్టర్ కే సురేష్ ,శ్రీకాంత్ ,ఈశ్వరరావు స్థానిక హై స్కూల్ ఉపాధ్యాయులు చంద్రశేఖర్ రెడ్డి , ఫిజికల్ డైరెక్టర్ , ఉపాధ్యాయులు అత్యధిక విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థి కుటుంబానికి ఉపాధ్యాయుల ఆర్థిక చేయూత



గజ్వేల్, జూన్ 26,(తెలంగాణ పత్రిక) గజ్వేల్ నియోజకవర్గం కుకునూరుపల్లి మండలం చిన్న కిష్టాపూర్ గ్రామానికి చెందిన పంగ సత్తయ్య అనే వ్యక్తి కొన్నిరోజుల క్రితం అనారోగ్యంతో మృతిచెందాడు. అతనికి ముగ్గురు పిల్లలు ఉన్నారు. వారంతా చిన్న కిష్టాపూర్ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్నారు. మృతుని కుటుంబం నిరుపేదది కావడంతో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయ బృందం గురువారం 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని మృతుని భార్యకు అందించారు. ఆధారం ఫర్ యు ఫౌండేషన్ ద్వారా 3000 రూపాయల విలువ చేసే స్టేషనరి ని విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండి అశోక్, ఉపాధ్యాయులు ప్రశాంత్ గౌడ్, సుధారాణి, వెంకటేశం, చిన్న కిష్టాపూర్ గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## 29న కరీంనగర్ ఆత్మీయ సన్మాన మహోత్సవానికి తరలిరండి

**- మాదిగ అఫీషియల్ ప్రొఫెషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ పిలుపు**

సిరిసిల్ల టౌన్ జూన్ 26(తెలంగాణ పత్రిక) కరీంనగర్లో ఈనెల 29న జరగనున్న మాదిగల ఆత్మీయ సమ్మేళనంకు రాజన్న సిరిసిల్ల జిల్లానలుమూలల నుండి మాదిగ సామాజిక వర్గం భారీ ఎత్తున తరలిరావాలని కత్తెరపాక దేవదాస్ కన్నం రమేష్ లు పిలుపు ఇచ్చారు. సిరిసిల్లలో గురువారం ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో మాదిగ అఫీషియల్ అండ్ ప్రొఫెషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ మోఫా నాయకులు అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు కత్తెరపాక దేవదాస్ కోర్ కమిటీ సభ్యులు కన్నం రమేష్ లు మాట్లాడారు. కరీంనగర్ ఏ ఎం ఆర్ ఉన్నతి కన్వెన్షన్ లో 29వ తేదీ ఉదయం ఆత్మీయ సన్మాన మహోత్సవ కార్యక్రమం ఉంటుందన్నారు.




ఇందులో రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టిన అట్లూరి లక్ష్మణ్ కుమార్ అలాగే శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, తోట లక్ష్మీకాంతరావు, వేముల వీరేశం, మందుల సామేల్, కాలె యాదయ్య, కొనింటి మాణిక్ రావు, శ్రీ విజేయుడు తదితరులకు ఆత్మీయ సన్మాన మహోత్సవ కార్యక్రమం జరుగుతుందన్నారు. జాతికి సేవలు అందించిన ప్రముఖులకు ఆత్మీయ సత్కారం చేస్తున్న సందర్భంగా గ్రామము, మండలం నుంచి భారీగా తరలిరావాలని కోరారు. ఇందులో దేవదాస్, రమేష్ తో పాటు మోఫా ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు చిలుక దేవ శంకర్, గౌరవ ఎగ్జిక్యూటివ్ కమిటీ కమిటీ సభ్యులు జేరిపోతుల సంజీవ్, బి టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు కుమ్మరి మల్లేశం, లెక్చరర్ సుంకపాక నాంపల్లి, బి టి ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కర్రోళ్ల రాజలింగం, మోస కోర్ కమిటీ సభ్యులు జేరిపోతుల మహేందర్, ఉపాధ్యాయులు రోమాల లక్ష్మీరాజం, దళిత సంఘ సీనియర్ నాయకులు పారుసంది జలపతి, కొమ్ము రమేష్, ఆకునూరి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## శంషాబాద్‌లో రైతు సంబురాలు



శంషాబాద్ ప్రతినిధి జూన్ 26 తెలంగాణ పత్రిక.. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ పట్టణంలో రైతు సంబరాల కార్యక్రమం పెద్ద ఎత్తున జరుపుకున్నారు. ఈ సందర్భంగా శంషాబాద్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని రైతులకు 9000 కోట్లు రూపాయలు రైతుల అకౌంట్లో వేసిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో రైతులకు మరింత లబ్ధి చేకూర్చే విధంగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. తెలంగాణ వ్యాప్తంగా రైతులు సంతోషంగా సంబరాలు చేసుకోవడం ఎంతో సంతోషకరమని అన్నారు . ఈ కార్యక్రమంలో శంషాబాద్ కాంటెస్ట్ జడ్పీటీసీ గడ్డం విజయ శేఖర్ యాదవ్,రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు జలెపల్లి నరేంద్ర,మాజీ ఎంపిటిసి గౌతమ్ అశోక్ , సులోచన, గణేష్ నాయక్, బొబ్బిలి శేఖర్ కౌన్సిలర్ తాజ్ బాబా, కారుకొండ రమేష్ , నరసింహ ముదిరాజ్ రవీందర్,నాయక్ రవి నాయక్,మిట్టు ,శేఖర్ గుప్తా, నేరటి నరసింహ భాస్కర్ రెడ్డి సర్పంచ్ రాముల నాయక్, జగన్నాథం,రఘు బిర్లా కృష్ణ,లింగం గౌడ్, మల్లేష్ యాదవ్,ఉమా మహేశ్వర్, శ్రీనివాస్ యాదవ్,శేఖర్ యాదవ్, శ్రీరాములు, రాకేష్ యూత్ కాంగ్రెస్ నాయకులు సంజు,పాండు యాదవ్, ప్రభాకర్,ఇంద్రసేన, శ్రీనాథ్, ఇమ్రాన్, శివ యాదవ్ ఎన్ఎస్ యు ఐ నాయకులు వర్ధన్ జగదీష్, అభిషేక్,ప్రసాద్, ప్రభు చారి,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు ఎరువులు నరికట్టాలి...

**- అఖిల భారత రైతు కూలీ సంఘం డీమాండ్**
**- జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ గుజ్జు దేవేందర్ డిమాండ్**

డోర్నకల్ జూన్ 26(తెలంగాణ పత్రిక)అఖిల భారత రైతు కూలీ సంఘం డోర్నకల్ మండల కార్యవర్గం ఆధ్వర్యంలో నకిలీ విత్తనాలు ఎరువులు అరికట్టాలని రైతులందరికీ నాణ్యమైన ఎరువులు విత్తనాలు అందుబాటులో ఉంచాలని రైతుల రుణాలు మాఫీ చేసి కొత్త రుణాలు అందించాలని ఈరోజు డోర్నకల్ మండల కేంద్రంలో కళాకారులతో భారీ ర్యాలీ నిర్వహించి తాహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా అనంతరం తహసిల్దారు గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి అఖిల భారత రైతు కూలీ సంఘం మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ గుజ్జు దేవేందర్ మాట్లాడుతూ దేశంలో వ్యవసాయ రంగం రోజురోజుకు సంక్షోభంలో కూరుకుపోతున్నదని అన్నదాతల ఆదాయం తగ్గుతూ అప్పులు పెరిగి దిక్కుతోచక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఇప్పటివరకు దేశవ్యాప్తంగా రైతుల ఆత్మహత్యలు నాలుగు లక్షలకు చేరుకొని ఇంకా కొనసాగుతున్నాయని మోడీ పాలనలో 2014 నుండి 2024వరకు గడిచిన 10 సంవత్సరాలలో రెండు లక్షల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని వారన్నారు వ్యవసాయ కుటుంబాల సగటు ఆదాయం నెలకు 10,218 కాగా అందులో వ్యవసాయ పంటల నుండి 3,798 వస్తున్నది అంటే రోజురోజుకు ఐదుగురు కుటుంబ సభ్యులకు సగటున 27 రూపాయలు మాత్రమే ఆదాయం వస్తుందని 2019లో జరిగిన 77 వ జాతీయ నమూనా సర్వే నివేదిక పేర్కొన్నదని వారన్నారు నేటికీ పదివేల ఆదాయం కూడా రాని కుటుంబాలు 87% ఉన్నాయని ఐదు ఎకరాల లోపు వ్యవసాయ కుటుంబాలకు అన్ని విధాలుగా ప్రపంచ బ్యాంకు ప్రామాణికత ప్రకారం రోజురోజుకు 2.15 డాలర్లు అంటే నెలకు పదివేల లోపు ఉన్న వారంతా దరిద్రరేఖకు దిగువ ఉన్నవారే అనగా రైతాంగంలో 87% మంది దారిద్రంలో మగుతున్నారని ఈదుస్థితికి ప్రభుత్వ విదానాలే ప్రధాన కారణమని వ్యవసాయ రంగం పట్ల




పక్షపాతం వివక్షత కొనసాగుతుందని వారన్నారు రైతాంగానికి వ్యవసాయ రంగం లాభసాటిగా లేనందున వ్యవసాయం విడిచి తక్కువ వేతనాలకు పరిశ్రమలకు వెళుతున్నారని ప్రపంచ బ్యాంకు ప్రపంచ వాణిజ్య సంస్థల విధానాలు కార్పొరేట్ల బహు ళజాతి కంపెనీల ప్రాబల్యం దోపిడిని పెంచేశయని ఆ విధానాలు వ్యవసాయాన్ని బలిపెట్టి కార్పొరేట్లకు ఆదాయం పెంచే విధానాలను పాలకవర్గాలు అనుసరిస్తున్నాయని రైతులకు సుదీర్ఘకాలంగా మద్దతు ధర లభించడం లేదని పెరుగుతున్న ఉత్పత్తి ఖర్చులకు వచ్చే ఆదాయానికి పొంతన ఉండటం లేదని ఉత్పత్తి ఖర్చులకు తగ్గట్టుగా వ్యవసాయ ఉత్పత్తులకు ధరలు పెరగడం లేదని ఎమ్మెస్ స్వామినాథన్ సిఫార్సుల ప్రకారం సి2 పం 50గా కాకుండా భూమి కవులు వ్యవసాయ అభివృద్ధికి చేసిన పెట్టుబడిని మినయించి ధర నిర్ణయిస్తుందని బిజెపి పాలిత రాష్ట్రాలతో సహా అన్ని రాష్ట్రాలు ప్రతిపాదించిన ధరలను పక్కనపెట్టి మోడీ ప్రభుత్వం ధరలను నిర్ణయిస్తుందని ఇదీ రైతులకు గిట్టుబాటు ధరగా ఉండడం లేదని ఉత్పత్తి ఖర్చులు అంచనా వేసే విధానం లోపభూయిష్టంగా ఉందని కనీస మద్దతు ధర ఎం ఎస్ పి కి చట్టబద్ధత పై తప్పుడు వాదన లు వినిపిస్తున్నది రైతుల ఆదాయాన్ని దెబ్బతీస్తున్నది ఎంఎస్పీకి గ్యారెంటీ చట్టం తెస్తే దేశ ఆర్థిక వ్యవస్థ నాశనం అవుతుందని వాదించేవారు గత పది సంవత్సరాలలో కార్పొరేట్లకు మాఫీ చేసిన 14.63 లక్షల కోట్ల గురించి ఎందుకు మాట్లాడాలని వారన్నారు 2019 నుండి కార్పొరేట్లకు ఏడాదికి ఇస్తున్న పన్ను రాయితీ 1.5 లక్షల కోట్లను ఎందుకు దాటవేస్తున్నారని వారు ప్రశ్నించారు అడ్డగోలుగా పన్నులు పేంచి ధరలు పెంచితే దానిపై ఎందుకు నోరు మెదపరని వారు ప్రశ్నించారు దేశ జిడిపి కి 16% అంటే 70 లక్షల కోట్లు అందించే అన్నదాతలకు దానిలో కనీసం నాలుగోవంతు కూడా వ్యవసాయ రంగానికి బడ్జెట్ కేటాయింపులు చేయడం లేదని దేశ వ్యవసాయ రంగాన్ని కాపాడు కొనుటకు పాలకవర్గాల కార్పొరేట్ల అనుకూల విధానాలను తిప్పి సమయం ఆసన్న మైనదని దేశవ్యాప్తంగా బలమైన రైతాంగ ఉద్యమాన్ని నిర్మించాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ ఏఐకేఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కామ్రేడ్ యాస వెంకటనారాయణ జిల్లా నాయకులు కామ్రేడ్ కర్ణ చిలుకా రెడ్డి నున్న ఉపేందర్ నాకు బండి భాస్కర్, గుండు నాగయ్య మాలోత్ వీరన్న వెంకటేష్ భాస్కర్ మైలవరపు పెద్ద భాస్కర్ ,నాగు, బండి, శంకర్రావు, శాతరాజు, పల్లి మల్లయ్య, యాస భాస్కరరావు, తురకరా మల్లయ్య నాయిని, ఈరన్న ,లాలు, అఖిల, ముత్తయ్య, గురవయ్య, యేసు నవీను, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్ల పై తిరిగే కేజీ వీల్స్ ట్రాక్టర్ల వాడకం నిషేధం




**- కేజీ వీల్స్ వాహనం వినియోగిస్తే మొదటిసారి 5 వేలు, 2వ సారి 10 వేలు, 3వ సారి 20 వేల రూపాయల జరిమానా**

**- కేజీ వీల్స్ వాడకం నిషేధం పై పత్రిక ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

పెద్దపల్లి, ప్రతినిధి జూన్ 26 ( తెలంగాణ పత్రిక ) రోడ్ల పై తిరిగే ట్రాక్టర్లు కేజీ వీల్స్ వాడకం నిషేదించామని, ఎవరు కూడా కేజీ వీల్స్ తో ట్రాక్టర్ల ను రోడ్లపై నడపరాదనిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కేజీ వీల్స్ ట్రాక్టర్లతో రోడ్డు పై నడపడం వల్ల రోడ్లు శాశ్వతంగా పాడవుతున్నాయని, గుంతలు అధికంగా ఏర్పడటం వల్ల ప్రమాదాలు సైతం జరుగుతున్నాయని కలెక్టర్ తెలిపారు. రోడ్ల పై కేజీ వీల్స్ వాడకాన్ని పూర్తి స్థాయిలో నిషేధించామని కలెక్టర్ తెలిపారు. రోడ్ల పై కేజీ వీల్స్ ట్రాక్టర్ తో ప్రయాణిస్తూ దొరికితే మొదటిసారి 5000 రూపాయలు, రెండవసారి 10000 రూపాయలు జరిమానా విధించడం జరుగుతుందని, మూడవసారి దొరికిన వారికి 20 వేల రూపాయల జరిమానా విధించడంతో పాటు సంబంధిత చట్టాల ప్రకారం కేసులు నమోదు చేయడం జరుగుతుందని, దీనిపై సంబంధిత మండలాల తహసీల్దార్,ఎంపీడీవో, ఎం ఏ ఓ, ఎస్ .హెచ్ .ఓ. అధికారులు అప్రమత్తంగా ఉంటూ రోడ్లపైకి వచ్చిన కేజీ వీల్స్ ను వెంటనే జరిమానా విధిస్తూ, సంబంధిత చట్టం కింద కేసులు నమోదు చేయాలని, కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు

## జెండాలు వేరైనా ఎజెండా ఒక్కటే



**- పాఠశాల ఆవరణలో పాఠ్యపుస్తకాలు విక్రయిస్తే సహించేది లేదు.**

**- ఫీజు నియంత్రణ చట్టాన్ని పటిష్టంగా అమలు పరచాలి.**

**- పాఠశాలలో పుస్తకాలు అమ్మితే భౌతిక దాడులకీ దిగుతం.**

**- ప్రైవేట్ పాఠశాలలకు కొమ్ముకాస్తున్న విద్యా శాఖ అధికారులు.**

హుజురాబాద్ జూన్ 26 (తెలంగాణ పత్రికహుజురాబాద్ పట్టణ కేంద్రంలో విద్యార్థి యువజన సంఘాల రౌండ్ టేబుల్ సమావేశంనిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా విద్యార్థి యువజన సంఘాల నాయకులు మాట్లాడుతూ విద్యను వ్యాపారం చేస్తూ పాఠశాలల ఆవరణలో అధిక ధరలకు పాఠ్య పుస్తకాలు విక్రయిస్తున్నారని నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ పాఠశాలలు తమ ఇష్టానుసారంగా వసూలు చేస్తుంటే విద్యాశాఖ అధికారులు ప్రైవేట్ పాఠశాలలకు కొమ్ముకాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు పాఠశాలల ఆవరణలో పాఠ్యపుస్తకాలు భౌతిక దాడులకు కూడా వెనుకాడబోమని హెచ్చరించారు ప్రైవేట్ విద్యా సంస్థల ఆగడాలు మితిమీరుతున్నాయని పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ విద్యాశాఖ అధికారులు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు పాఠశాలల యాజమాన్యం మరియు విద్యాశాఖ అధికారులు తీరు మార్చుకోకపోతే అఖిలపక్ష విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి యువజన సంఘాల నాయకులు టేకుల శ్రావణ్, కొలుగూరి సూర్యకిరణ్, పర్లపల్లి నాగరాజు, కర్ర శ్రీధర్, రెడ్డి పంజాల రేవంత్, గండు ప్రశాంత్ యాదవ్, ఆలేటి శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

## స్టేజి డ్యాన్సర్ ను పెళ్లి చేసుకున్నాడని కొట్టి చంపారు

కుటుంబ సభ్యుల ఇష్టానికి వ్యతిరేకంగా ప్రేమ వివాహం చేసుకున్న ఓ యువకుడు, రెండేళ్ల తర్వాత భార్యతో కలిసి ఇంటికి రాగా దారుణ హత్యకు గురయ్యాడు. కన్నతల్లి, తోబుట్టువులే కర్రలు, రాడ్లతో దాడి చేసి అతడిని హతమార్చిన ఘటన తీవ్ర కలకలం రేపింది. ఈ దాడిలో మృతుడి భార్యకు కూడా తీవ్ర గాయాలయ్యాయి. ఈ విషాద ఘటన బుధవారం రాత్రి చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, 30 ఏళ్ల అమిత్, 2022లో ఆర్కెస్ట్రా డ్యాన్సర్ అయిన అనితను వివాహం చేసుకున్నాడు. ఈ పెళ్లిని అమిత్ కుటుంబ సభ్యులు, ముఖ్యంగా తల్లి మీరా దేవి, తోబుట్టువులు తీవ్రంగా వ్యతిరేకించారు. దీంతో ఆ జంట ఢిల్లీకి వెళ్లి నివాసం ఉంటున్నారు.రెండు సంవత్సరాల

# ఆషాఢమాసం ప్రారంభం - ఆషాఢమాసం విశిష్టత




ఆషాఢమాసాన్ని శూన్యమాసం అన్నారు. అందువల్ల వివాహాది శుభకార్యాలు చేయరు. కానీ ఈ మాసంలో అనేక పర్వదినాలు ఉన్నాయి. ఆషాఢ శుద్ధ ఏకాదశి విష్ణు ఆరాధనకు అత్యంత ముఖ్యమైన తిథి. దీనికి తొలి ఏకాదశి అని పేరు. ఇక్కడి నుంచి ఇక ప్రతి వారానికి , ప్రతి 15 రోజులకొకసారైనా ఏదో ఒక పండుగ , వ్రతం , పూజ ఉంటుంది. తొలి ఏకాదశి నుంచి చాతుర్మాస్య వ్రతం ప్రారంభిస్తారు.దక్షిణాయనం ప్రారంభమయ్యేది ఈ మాసంలోనే. ఆషాడమాసంలో అందరు గోరింటాకు తప్పక పెట్టుకోవాలని ఆయుర్వేద శాస్త్రజ్ఞులు చెప్తారు.

### ఆషాఢ పూర్ణిమే గురు పూర్ణిమ...

. వ్యక్తికి జ్ఞానజ్యోతిని చూపినవాడు గురువైతే , లోకానికి జ్ఞానరాశిని అందించిన మహానుభావుడు వేదవ్యాసుడు. గురు పూర్ణిమ రోజున వేదవ్యాస మహర్షిని తమ గురువులలో చూసి వారిని ఆరాధిస్తారు.తెలంగాణలో గ్రామదేవతలకు ప్రతి ఇంటి నుంచి వైభవంగా నివేదన(బోనం) తీసుకెళ్ళి అర్పించి బోనాలు మొదలయ్యేది ఆషాఢంలోనే. సమస్త జగత్తుకు పరిపాలకుడైన పూరి జగన్నాధుడి రథ యాత్ర జరిగేది కూడా ఈ మాసంలోనే.అమ్మలుగన్న అమ్మ , ముగ్గురమ్మ మూలపుటమ్మ జగజ్జననీ సకల జీవులకు ఆహారం అందించిన శాకంబరీ దేవిగా దేశమంతటా దర్శనమిచ్చేది ఆషాఢంలోనే. ఈ మాసంలో శాకంబరీ నవరాత్రులు కూడా చేస్తారు. వైఖానస సంహిత ప్రకారం ఈ మాసంలో సప్తమాతృకలు , మహిషాసుర మర్దిని , దుర్గా దేవిని , భైరవ , వరహా , నారసింహుల యొక్క ఆరాధన తప్పక చేయాలి.కొత్తగా పెళ్ళైన వధువును పుట్టింటికి తీసుకువెళ్ళేది ఆషాఢ మాసంలోనే. ఆషాఢమాసంలో కొత్తగా పెళ్ళైన దంపతులను దూరంగా ఉంచుతారు. అమ్మాయిని పుట్టింటికి తీసుకువెళతారు. ఆషాఢమాసంలో స్త్రీ నెలతప్పితే , 9 నెలల తరువాత అంటే వేసవి కాలంలో(మార్చి నుంచి మే మధ్య కాలంలో) ప్రసవం జరుగుతుంది. సాధారణంగానే మన దేశంలో ఉష్ణోగ్రతలు అధికంగా ఉంటాయి. వేసవిలో మరింత విజృంభిస్తాయి. అప్పుడే పుట్టిన శిశువుకు ఈ వేడివాతావరణం బాగా ఇబ్బంది కలిగిస్తుంది. శిశువు ఆరోగ్యం మీద ప్రభావం చూపిస్తుంది. తల్లి ఆరోగ్యం కూడా దెబ్బతింటుంది. ఇది తల్లీబిడ్డల ఆరోగ్యానికి ఏ మాత్రం శ్రేయస్కరం కాదు. అందుకే ఆషాఢమాసంలో కొత్త దంపతులను దూరంగా ఉంచుతారు. మాతశిశు సంక్షేమమే దేశ సంక్షేమానికి తొలి మెట్టు అన్నది మన పూర్వీకులు ఆలోచన. అందుకే ఈ సంప్రదాయం.ఆషాఢమాసంలో తొలకరి మొదలై వర్షాలు పడతాయి. ఇంట్లో అందరు వ్యవసాయ పనుల మీద పొలానికి వెళ్ళినా , కొత్తగా పెళ్ళైన జంట కలిసి గడపటానికి ఇష్టపడతారు. వ్యవసాయ కుటుంబాల్లో అందరు కలిసి పని చేయకపోతే , చాలా ఇబ్బందులు పడవలసి వస్తుంది. అందుకే కొత్త కోడలిని పుట్టింటికి పంపేస్తారు. కొత్త అల్లుడు అత్తవారింటి గడప తొక్కకూడదన్న సంప్రదాయం కూడా ఇందుకే వచ్చింది.శూన్యమాసం అంటే భయాలను కలిగించేందుకు వచ్చింది కాదు , శాస్త్రీయ కారణాల వల్ల ఆషాడాన్ని శూన్యమాసంగా నిర్ణయించారు పెద్దలు.



**వ్యాస కర్త : మూగ దీక్షిత**

# రైతులకు విత్తనాల, ఎరువుల కొరత లేకుండా చూడాలి

**- రైతులకు సరిపడా ఎరువులు అందించకపోతే ఆందోళన తప్పదు.**

**- బిఆర్ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధులు, సుద్దాల చంద్రయ్య, మల్లికార్జున్ రెడ్డి**

హుస్నాబాద్, జూన్ 26 (తెలంగాణ పత్రిక)హుస్నాబాద్ నియోజకవర్గంలోని రైతులకు అధికారులు సరిపడా విత్తనాలు మరియు ఎరువులను అందుబాటులో ఉంచాలని లేకపోతే రైతుల పక్షాన టిఆర్ఎస్ పార్టీ తరఫున ఆందోళన తప్పదని బిఆర్ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధులు ఐలేని మల్లికార్జున్ రెడ్డి, సుద్దాల చంద్రయ్యలు అన్నారు. గురువారం హుస్నాబాద్ పట్టణంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వారు మాట్లాడుతూఖరీఫ్ సీజన్ లో రైతులకు ఎలాంటి ఎరువుల కోరుత లేకుండా చూడాలని, ఇప్పటికే దుక్కులు దున్నుకొని రైతులు వర్షాల కోసం ఎదురు చూస్తున్నారని, మరోపక్క వరినాట్లు కుడా వేయడానికి రైతులు సిద్ధంగా ఉన్నారని అన్నారు. అందుకోసమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గతం లో పరిపాలన చేసినప్పుడు ఎరువుల కోసం ఎదురుచూపులు చుసిన దాఖలు ఉన్నాయని గుర్తు చేశారు. ఎరువుల దుకాణల ముందు ఉదయం ను%శీ%డే క్యూ లైనుల్లు కట్టి రైతులు అలసిపోయిన పరిస్థితి రాకుండా చూడాలని లేకుంటే బి ఆర్ యస్ పార్టీ రైతుల పక్షాన పోరాటం చేస్తామని తెలిపారు అదేవిధంగా ఎరువుల దుకాణల లో ఎరువులు బ్లాక్ చేయకుండా చూడాలని వ్యవసాయ శాఖ అధికారులను కోరారు. రైతులకు నకిలీ విత్తనాలు అమ్మి మోసం చేసే వారి పై చర్యలు తీసుకొవాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు ప్రతి సీజన్ లో ఎరువుల దుకాణలను వ్యవసాయ శాఖ అధికారులు తనిఖీ చేపట్టి లైషన్స్ లేని దుకాణలను మూసి వేయించాలని కోరారు ఈ విలేకరుల సమావేశం లో బి ఆర్ యస్ పార్టీ అధికార ప్రతినిధులు సూద్దాల చంద్రయ్య, అయిలేని



మల్లికార్జున రెడ్డి, బి ఆర్ యస్ వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూరం పల్లి పర్శరాములు, పార్టీ నాయకులు పాకాల శ్యామ్ సుందర్ గౌడ్, భూక్యా రాజు నాయక్ ,పట్టణ బి ఆర్ యస్ యూత్ అధ్యక్షులు మేకల వికాస్ యాదవ్, జెరిపోతుల లక్ష్మన్ తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లు కోల్పోయిన బాధితులను కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకుంటుంది

**- ఇండ్లు కోల్పోయిన బాధితులకు పక్కా ఇల్లు కట్టిస్తాం- ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ**

**-బాధితులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది**

తెలంగాణ పత్రిక చారకొండనాగర్కర్నూల్ జిల్లా చారకొండ మండల లోని సిరిసినగండ్ల శ్రీ సీతారామచంద్రస్వామి సన్నిధిలో అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పర్యటించారు. గత కొద్ది రోజుల కిందట సీతారామచంద్రస్వామి దేవా లయ భూముల్లో అక్రమ ఇండ్ల నిర్మాణ కోర్టు ఆదేశాల మేరకు 33 ఇండ్ల ను కూల్చివేత విషయం తెలిసిందే . ఆ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆ బాధితులను గురువారం రోజున ఉదయం 10 గంటలకి వారిని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాటి పురోహితులు 2011లో పెట్టిన కేసు కు 2014లో హైకోర్టు తీర్పు ఇచ్చింది. దాదాపు 12 సంవత్సరాలు గత ప్రభుత్వ గాని మాజీ ఎమ్మెల్యేలు గానీ దాని గురించి పట్టించుకోలేదు. వాళ్లు చర్యలు తీసుకోకుండా ఇక్కడున్న ప్రజలను వ్యాపారస్తులను రెచ్చగొట్టి ఈ పొలాలు మావే అనే స్థాయికి తీసుకొచ్చిన అప్పటి బిఆర్ఎస్ నాయకులు చేసిన పొరపాటు వల్లనే ఈరోజు దేవాలయ శాఖ ఎండోమెంట్ వాళ్లు ఈ ఇండ్లను కూల్చి వేసుకునే ఈ పరిస్థితి వచ్చిందని ఆయన అన్నారు. ఈ శిరసనగండ్ల సీతారామచంద్ర స్వామికి వెయ్యికాలపైగా భూమి ఉంది అది ఎప్పటికీ ఎవరి పేరున కాదు, ఎవరికి హక్కు ఉండదు, అని తెలిసిన ప్రజలను మోసం చేసి, మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చి ఈరోజు పేద ప్రజలు ఇల్లు కూల్చుకునే పరిస్థితి తీసుకొచ్చిన గత బిఆర్ఎస్ నాయకులు. వాళ్లని మీరు ఎప్పటికీ క్షమించద్దు వాళ్ళని నమ్మొద్దు వాళ్ళ మాయమాటల్ని లొంగొద్దని ఆయన అన్నారు. పది నెలలు కిందనే కూల్చివేయాలని హైకోర్టు ఆర్డర్ వేసింది . అది ఆపడానికి 10



నెలలుగా ప్రయత్నించాను, కానీ దేవాలయ భూములను ఆపడానికి కోర్టు ఆర్డర్ ను దిక్కరించడానికి ఏ ప్రభుత్వాలకు ఉండదు. కోర్టు ఆర్డర్ ప్రకారం కూల్చి వేయకపోతే పోలీస్, రెవిన్యూ, ఎండోమెంట్ వాళ్ళ జాబులను తొలగించాల్సి ఉండేది. అందుకే అక్రమంగా కట్టుకున్న ఇళ్లను తొలగించాల్సి వచ్చింది. గత పాలకులు నమ్మించి లేదా ప్రజలను మోసం చేసి ఈరోజు ఉండడానికి గూడు లేకుండా, నడిరోడ్డు మీద చెట్ల కింద ఉండాల్సిన పరిస్థితి తీసుకొచ్చింది బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే ఇక్కడున్న టిఆర్ఎస్ నాయకులు మాత్రమే . ఆ తీసుకొచ్చిన ఘనత మాత్రం గత బిఆర్ఎస్ కల్వకుర్తి, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యేలు మాత్రమే వారి స్వభా లాభానికి అమాయక ప్రజలను మోసం చేశారు. కానీ ఆ ఇండ్లను కూల్చివేసిన దాంట్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి, ఎమ్మెల్యేకి ఎలాంటి సంబంధం లేదు. నిజం మణించవలసిందిగా, నమ్మాల్సిందిగా బాధితులను కోరారు. కొంతమంది వ్యక్తులు నీచంగా అక్రమ రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. ఇల్లు కోల్పోయిన బాధితులందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇళ్ల స్థలాలను ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లునీ నిర్మిస్తాం. అలాగే రాజీవ్ యువ వికాసంలో ప్రాధాన్యత కల్పిస్తాం అని ఆయన అన్నారు. ఆర్డీ ఇళ్ల స్థలాలను గుర్తించే పనిలో ఎమ్మార్వో సునిత, ఎంపీడీవో లు చర్యలు చేపట్టారు. అతి తొందరలో ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇల్లు నిర్మించే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటుంది అని హామీ ఇచ్చారు. బతకడానికి జీవనోపాధికి కల్పించడానికి ఎండోమెంట్ వాళ్లతో మాట్లాడి తొలగించిన స్థలాలలో దసరా లోపు షాపులు నిర్మించే ప్రయత్నం చేసి ఆ షాపులను ఇల్లు కోల్పోయిన వారికి అద్దెకి ఇచ్చి పగటిబందిగా అగ్రిమెంట్లు రాసి గుడికి ఆదాయం వచ్చేలా, బాధితులకు జీవనోపాధి కల్పించేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని అన్నారు . ఇండ్లు కోల్పోయిన బాధితులకు ప్రభుత్వ పథకాలలో పాధ్యానత ఎక్కువ కల్పిస్తూ బాధితులను ఆదుకుంటామని ఆయన అన్నారు. తప్పుడు సమాచారం చేస్తున్న బిఆర్ఎస్ నాయకులకు స్థానిక ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పొల్యూషన్ కమిటీ మెంబర్ , నాగర్ కర్నూల్ జిల్లా జడ్పీ మాజీ వై స్ చైర్మన్ ఠాగూర్ బాలాజీ సింగ్, ఎమ్మార్వో ,ఎంపీడీవో, ఆర్ ఐ, మరియు సంబంధిత అధికారులు ,బ్లాక్ కాంగ్రెస్లో అధ్యక్షులు గుండె వెంకటయ్య గౌడ్, కాయితి విజయ్ కుమార్ రెడ్డి, మండల అధ్యక్షులు బలరాం గౌడ్, నరసింహారెడ్డి గ్రామ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బాధితులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అభివృద్ధి కి మేము ఎప్పుడూ ముందుటం...

**- బిజెపి రాష్ట్ర నాయకులు ప్రతాప రామకృష్ణ**

వేములవాడ, జూన్,26, తెలంగాణ పత్రిక.వేములవాడ గుడి రోడ్డు జ్ఞాపకాలకు చిరునామా అని గుర్తు చేశారు ఏ ప్రభుత్వంలో లేని విధంగా ఒక్కొక్కరికి ఒక్కొక్క రకమైన ఎస్టిమేషన్ బిజెపి రాష్ట్ర నాయకులు ప్రతాప రామకృష్ణ. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ.దేవస్థాన అభివృద్ధి పనుల చేయకుండా రాజన్న భక్తులకు కనీస వసతులు లేక ఇబ్బంది పడుతున్నారని.మొదటగా భక్తులకు కావలసిన కనీస వసతులు ఏర్పాటు చేయాలని అన్నారు.రోడ్డు వెడల్పు పనులు మొదలుపెట్టి చిరు వ్యాపారం చేసుకుంటూ జీవనోపాధి సాధించే వ్యాపారస్తులను ఇబ్బంది పెట్టడం సరైన పద్ధతి కాదు అని ధ్వజమెత్తారు. సరైన పద్ధతిలో నష్టపరిహారం ఇవ్వకపోవడం ఏంటి అని అన్నారు.ఒక్కొక్కరికి ఒక్కొక్క రకమైన వాల్యుయేషన్ వేయడం సరైన పద్ధతి కాదు అని అన్నారు.అభివృద్ధిలో భాగంగా నష్టపోతున్న బాధితులకి నష్టపరిహారం సరిగా ఇవ్వకపోవడం వెనకాల గల కారణాలు ప్రభుత్వం చెప్పాలి అని ప్రశ్నించారు. ఇంత తొందరగా కూల్చివేసి ఏమి సాధిస్తారు అని బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.కనీస సమయం ఇవ్వకుండా సర్వం కోల్పోతున్న బాధితులను హఠాత్తుగా కాలి చేపిచ్చి నిర్మాణాలను ఆగమేఘాలమీద కూల్చివేస్తున్నారు. కూల్చి వేసిన కూడా, సరైన పద్ధతిలో నష్టపరిహారం ఇవ్వకుండా, వారితో కనీస చర్చలు చేయకుండా ప్రభుత్వం ఇలా అర్ధాంతరంగా కూల్చివేయడం సరైన పద్ధతి కాదు అని మండిపడ్డారు. నష్టపరిహారానికి బడ్జెట్ లేకపోతే ప్రభుత్వంతో




చర్చించి సరైన పద్ధతిలో వారికి నష్టం పరిహారం అందే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ బిజెపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బయ్యారం మండలానికి గోదావరి జలాలను అందించాలి

**- వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో తాసిల్దార్ ఎంపీడీవో కార్యాలయం ముందు పికటింగ్ నిర్వహించారు.**
**- బయ్యారం చెరువు కాల్వల తక్షణ రిపేరుతోపాటు శాశ్వత నిర్మాణం చేపట్టాలి.**
**- బయ్యారం చెరువుకు సీతారాం ప్రాజెక్టు ద్వారా గోదావరి నీటిని ఇవ్వాలి.**
**- చెరువు కాల్వలను తక్షణమే మరమ్మతుల పనులు చేపట్టాలి.**
**- మున్నేరు నీటిని ముందుగా బయ్యారం గార్ల చెరువు ఇవ్వాలి.**
**- బయ్యారం చెరువుకు గోదావరి నీరు అందించాలని వామపక్షాల పిలుపుతో ప్రజా ఉద్యమం.**

డోర్నకల్ జూన్ 26(తెలంగాణ పత్రిక)బయ్యారం చెరువు అభివృద్ధిపై ప్రభుత్వం నిస్సహాయంగా వ్యవహరిస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తూ వామపక్ష పార్టీలు బహిరంగ పోరాటానికి దిగాయి. సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య, సిపిఎం జిల్లా నాయకులు మండ రాజన్న, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఎస్.కె మదార్, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు ములుకూరి జగ్గన్న, సిపిఐ మండల కార్యదర్శి సారిక శ్రీను లు వామపక్ష పార్టీ ల ఆధ్వర్యంలో 26 జూన్ 2025న బయ్యారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట పికటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ... చెరువు కాలువలు పూర్తిగా శిథిలమైపోయిన విషయం, గోదావరి నీటి అనుసంధానం వాయిదా పడుతున్న అంశాన్ని ప్రస్తావిస్తూ, అధికారుల నిర్లక్ష్యాన్ని తీవ్రంగా విమర్శించారు. సీతారామ ప్రాజెక్టు నుండి బయ్యారానికి నీరు ఇవ్వాలని, మున్నేరు నీటిని ముందుగా బయ్యారం, గార్ల చెరువులకు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

### రైతుల కన్నీరు తుడవని పాలకులు %-% బయ్యారం చెరువుకు నీరు కావాలి

పై నాయకులు మాట్లాడుతూ...రైతన్న జీవితానికి ఆధారమైన బయ్యారం చెరువును పాలకులు అసహ్యంగా చూస్తున్నారని, గతంలో ఒకసారి నిండితే రెండు పంటలు పండిన చెరువు, ఇప్పుడేమో రెండు సార్లు నిండినా పంటకు గ్యారంటీ లేకుండా పోయిందని వారు అన్నారు. కాలువలు శిథిలమై, నీరు పొలాలకే కాకుండా చెరువుకు చేరకముందే వృథాగా పోతున్నాయని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఎన్నికల ముందు హామీలు ఇచ్చినప్పటికీ, నేటికి అమలు కాకుండా ఉన్నాయని అన్నారు. సకాలంలో మరమ్మతులు జరగకపోవడం వల్ల రైతులు నష్టపోతున్నారని వాపోయారు. గోదావరి నీటిని బయ్యారానికి ఇవ్వకపోవడం రైతాంగాన్ని తీవ్ర నిరాశకు గురిచేస్తుందని అన్నారు.

### పాలకుల తీరుపై మండిపడుతున్న వామపక్ష నేతలు

బయ్యారం చెరువు విషయంలో ప్రభుత్వాలు మారినా వైఖరి మారడం లేదని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ సిపిఎం, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్, సిపిఐ పార్టీలు మండిపడ్డాయి. “రోళ్లపాడు చెరువుకు స్వయంగా కేసీఆర్ శంకుస్థాపన చేసి పదేళ్లు దాటినా, బయ్యారం చెరువు మాత్రం ఇప్పటికీ నిధులెదురు చూస్తోంది” అని నాయకులు విమర్శించారు. తాజాగా 162 కోట్లు కేటాయించి బయ్యారం చెరువు నుండి నీటిని మున్నేరు ప్రాజెక్టుకు తరలించేందుకు పరిపాలనా అనుమతులు మంజూరు చేయడం ప్రభుత్వ అసలైన దృష్టిని బట్టబయలు చేస్తోందని పేర్కొన్నారు. బయ్యారం చెరువుకు నీరు ఇవ్వడం కాకుండా దాన్ని ఖాళీ చేసి ఇతర ప్రాంతాలకు తరలించడం అన్యాయం అని ప్రభుత్వంపై ప్రజల్లో విపరీతమైన అసహనం నెలకొందని అన్నారు.

### గోదావరి నీరు మాత్రం ఎప్పుడొస్తుందో? బయ్యారం ప్రజలకు ప్రశ్నే మిగిలింది

సీతారామ ప్రాజెక్టు ద్వారా ఇల్లందు నియోజకవర్గం సస్యశ్యామలమవుతుందని గత ప్రభుత్వాల హామీలు ఇప్పుడు ప్రజల దృష్టిలో కేవలం మాటలే అయ్యాయి. బయ్యారం చెరువు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌గా అభివృద్ధి చేస్తామన్న ప్రకటనలు వాస్తవం కాలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. బయ్యారంలోని మైదాన, ఏజెన్సీ గ్రామాల్లో వర్షాధార వ్యవసాయం అనుసరించాల్సిన దుస్థితి నెలకొంది. సీతారామ ప్రాజెక్టు ద్వారా నీటిని పైపుల ద్వారా బయ్యారం వరకు తీసుకొచ్చేలా ప్రణాళికలు ఉండగా, ప్రస్తుతం రివర్స్ డిజైన్ చేసి మెట్ట ప్రాంతాలకు తరలించడం మండల రైతన్న నిరాశ పరిచింది అని అన్నారు.




### ప్రజా ప్రతినిధుల మౌనం... ప్రజల ఆవేదన

నియోజకవర్గ ప్రజాప్రతినిధులు తమ మౌనంతో ప్రభుత్వాలను ప్రోత్సహిస్తున్నారని వామపక్ష నాయకులు ధ్వజమెత్తారు. పాలక పక్షాల్లో వున్న నేతలు టికెట్ల ఆశతో అధికారాలను వ్యతిరేకించకుండా ఉండటం వల్లే బయ్యారం మండలానికి న్యాయం జరగట్లేదని వారు ఆరోపించారు. బయ్యారం, గార్ల ప్రాంతాలకు సీతారామ ప్రాజెక్టు ద్వారా నీటి లాభాలు దక్కకపోవడంలో వారి పాత్ర ఉందని విరుచుకుపడ్డారు. ప్రజలు తిరగబడి పోరాటం చేయకపోతే, ఈ నీటి దోపిడీ కొనసాగుతుందని హెచ్చరించారు. తక్షణమే నీటి పంపకంపై సమీక్ష చేసి గోదావరి జలాలు బయ్యారం గార్ల మండలాలకు అందేలా చర్యలు చేపట్టాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

### కాలం గడుస్తోంది... ఇకనైనా చెరువు పునరుద్ధరణ చేయండి

13వ శతాబ్దంలో నిర్మించబడిన బయ్యారం పెద్ద చెరువు ప్రాచీన వారసత్వం మాత్రమే కాదు, 25వేలకు పైగా ఎకరాలకు జీవనాధారం కూడా. ఇదే చెరువును కాల చక్రంలో ప్రభుత్వాల నిర్లక్ష్యానికి బలిచేస్తుండటం బాధాకరమని వారు అన్నారు. మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టుగా గుర్తింపు వచ్చినప్పటికీ నేటికీ రూపాయి నిధి విడుదల కాలేదని విమర్శించారు. కాలువల శాశ్వత నిర్మాణం, నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచే పనులు చేపట్టాలని కోరారు. వర్షాధార వ్యవసాయాన్ని నీటి ఆధార వ్యవసాయంగా మార్చాలంటే గోదావరి నీరు అత్యవసరం అని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో వామపక్షా పార్టీల నాయకులు బిల్లా కంటి సూర్యం, నంబూరి మధు, కళింగ రెడ్డి, భానోతు దేవేందర్, రామగిరి బిక్షం, తుడుం వీరభద్రం, యాకోబ్, మోహన్, యాకయ్య, నాగేశ్వరరావు, జాన్మియ, స్వామి, శేషు, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లను అందజేస్తాం



తుర్కపల్లి, జూన్ 26 (తెలంగాణ పత్రిక) అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లను అందజేస్తామని తాసిల్దార్ దేశ్య నాయక్ అన్నారు . తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో గతంలో 22 ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రాలను అందజేసినట్లు గురువారం 123 ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలను పంపిణీ చేసినట్లు తెలిపారు. రెండో విడతలో 82 ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను అందజేయనున్నట్లు తెలిపారు. వాసాలమర్రి గ్రామంలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లను ఇస్తామని, రానివారు అధైర్యపడవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ రఘు రామారావు, పంచాయతీ కార్యదర్శులు బైండ్ల మధు, శ్రీనివాస్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు దొమ్మాట బాబు, కారోబర్ పలుగుల ప్రశాంతి, లబ్ధిదారులు పాల్గొన్నారు

## డ్రగ్స్ నిర్మూలనకై విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించిన ఎస్సై



**-ఎస్సై చలికంటి నరేష్**

జూన్ 26 (తెలంగాణ పత్రిక)గరిడేపల్లి మండల కేంద్రంలో డ్రగ్స్ నిర్మూలన అవగాహన పోస్టర్ను ఆవిష్కరించి విద్యార్థులు అవగాహన కల్పించి మన చుట్టూ ఉన్న సమాజంలో కామ మన స్నేహితులలో ఎవరైనా మాదకద్రవ్యాలకు అలవాటు పడినవారు ఉంటే అలాంటి వారి సమాచారాన్ని పోలీసు వారికి అందియాలని తెలిపారు. డ్రగ్స్ నిర్మూలనకై పాటుపడతామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమం నందు ఎంపీడీవో స్థానిక అధికారులు విద్యార్థులు ఉపాధ్యాయులు పౌరులు సిబ్బంది ఉన్నారు

## 24 గ్రామపంచాయతీ భవనాల నిర్మాణానికి అనువైన స్థలాలు ఎంపిక చేయాలి..



**- గ్రామ పంచాయతీ లకు సోంత భవనాల నిర్మాణం పై సమీక్షించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి , ప్రతినిధి జూన్ 26 ( తెలంగాణ పత్రిక ) జిల్లాలోని 24 గ్రామపంచాయతీల భవనాల నిర్మాణానికి అనువైన స్థలాలు ఎంపిక చేయాలనిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీకృత జిల్లా కలెక్టరెట్ లో గ్రామ పంచాయతీ లకు సోంత భవనాల నిర్మాణం పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ,పెద్దపల్లి జిల్లాలో 24 గ్రామాల్లో సొంత గ్రామ పంచాయతీ భవనాలు నిర్మించాల్సి ఉందని, ఈ గ్రామాలలో జీపి భవనాల నిర్మాణానికి అనువైన భూములు ఎంపిక చేసి నివేదిక రేపటి వరకు అందించాలని కలెక్టర్ సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. ఆయా గ్రామాలలో ఉన్న గ్రామపంచాయితీ పరిధిలోనీ ప్రభుత్వ భూము లను ఎంపిక చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో డివిజనల్ పంచాయతీ అధికారి వేణుగోపాల్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ వినియోగదారులకు జాగ్రత్తలు పాటించాలి

**- ఎస్. ఈ. శ్రావన్ కుమార్.**

కామారెడ్డి టౌన్ ,జూన్ 26,( తెలంగాణ పత్రిక )విద్యుత్ వినియోగదారులు, ముఖ్యంగా రైతులు విద్యుత్ ప్రమాదాల పట్ల అత్యంత జాగ్రత్త వహించాలని శ్రావణ్ కుమార్ సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్– కామారెడ్డి స్పష్టం చేశారు . రైతులు , వినియోగదారులు సొంతంగా విద్యుత్ కు సంబంధించిన పనులు ఎట్టి పరిస్థితిల్లో చేయకూడదని వివరించారు . కంటికి కనపడని విద్యుత్ పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు . ప్రతి వైర్లలో కరెంట్ ప్రసారం అవుతుందన్న అవగాహనతో మెలగాలని అన్నారు .. తెగిపడిన, వేలాడుతున్న, వదులుగా మరియు తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ తీగలను తాకరాదు, ప్రమాదకరంగా ఉన్నటువంటివి గమనించిన వెంటనే సంబందిత విద్యుత్ సిబ్బందికి టోల్ ఫ్రీ న%శీ%.1912 ద్వారా తెలియచేయగలరు.ఇండ్లలో బట్టలు ఆరవేసే జి.ఐ దండెము/ వైర్ల వలన విద్యుత్ వైర్ల లో ఇన్సులేషన్ సరిగ్గా లేకపోవడం వలన దండెములకు విద్యుత్ సరఫరా అయ్యి షాక్ గురయ్యే ప్రమాదం ఉందని, కనుక ప్లాస్టిక్ దండెములను ఉపయోగించాలని , తద్వారా విద్యుత్ ప్రసారం కాకుండా విద్యుత్ ప్రమాదాలను నియంత్రించవచన్నారు.అలాగే ఇంటి ముందు రేకులకు కూడా విద్యుత్ సరఫరా అయ్యే ప్రమాదం ఉందని వివరించారు. కనుక స్థంభం నుండి విద్యుత్ సరఫరా అయ్యే వైర్లను ఎట్టి పరిస్థితుల్లో దండెంలకు, రేకులకు తగలకుండా జాగ్రత్త వహించాలని తెలిపారు.పశువుల యాజమానులు మేతకు తీసుకువెళ్ళినప్పుడు కరెంట్ ట్రాన్స్ఫర్మర్లు , స్థంబాలు దగ్గరికి వెళ్లకుండా కాపరి వాళ్ళు జాగ్రత్త వహించాలని కోరారు . ఒక వేళా కరెంట్ వైర్లు కింద పడి ఉంటె కాపరి వాళ్ళు గమనించి పశువులను వాటిని తాకకుండా అప్రమత్తం చేయాలనీ కోరుతున్నామన్నారు . ఇంటి వైరింగ్ కు సరైన ఎర్తింగ్ చేయండి నాణ్యమైన ప్లగ్గులు సెల్ ఫోన్ చార్జర్లను ఉపయోగించండి.సెల్ ఫోన్ ఛార్జింగ్ పెట్టి తడి చేతులతో తాకి మాట్లాడం వలన షాక్ కు గురై చనిపోతున్నారు. దయచేసి చార్జింగ్ బంద్ చేసి మాట్లాడవలసిందిగా వినియోగదారులను కోరడమైనది... ఎవరికైనా పొరపాటున కరెంట్ షాక్ సంభవిస్తే దగ్గరలోని వ్యక్తులు షాక్ కు గురైన వ్యక్తిని రక్షించాలన్న ఆతృతతో ప్రమాదం సంభవించిన వ్యక్తిని ముట్టుకోరాదు. షాక్ కు గురైన వ్యక్తిని వేరు చేయడానికి విద్యుత్ ప్రవహించని (కర్ర, ప్లాస్టిక్ లాంటి) వస్తువులను వాడడమే సరియైన పరిష్కారం.వినియోగదారుల



గృహాలలోని నాణ్యమైన వైరింగ్ లేకపోవడం వల్ల , నాసిరకం విద్యుత్ పరికరాలు వాడటం వలన, రైతులు స్విచ్ బోర్డు/మోటార్ స్టార్టర్ ల దగ్గర భద్రత ప్రమాణాలు (ఎర్తింగ్) పాటించక పోవడం వలన విద్యుత్ ప్రమాదాలు తరచుగా జరుగుతున్నాయని అన్నారు ...ముఖ్యంగా రైతు సోదరులు తమ వ్యవసాయ అవసరాల నిమిత్తం నాణ్యతలేని వ్యవసాయ పంపు సెట్లను వినియోగించినప్పుడు కరెంటు మోటార్లు, ఫుట్ వాల్వులు, సర్వీసు వైర్లకు ఇన్సులేషన్ విద్యుత్ ప్రసారం జరిగి ప్రమాదాలు జరుగుతున్నాయి. కావున, కరెంటు మోటార్లను కాని, పైపులను కాని, ఫుట్ వాల్వులను కాని ఏమరపాటుతో తాకకూడదు. వ్యవ సాయ పంపుసెట్లను మరియు స్టార్టర్లను విధిగా ఎర్త్ చేయవలెను. విద్యుత్ ప్రమాదాలు ఎర్త్ చేయబడని పరికరాల వల్లే జరుగుతాయి. ఎర్త్ చేయబడని మోటార్లు, స్టార్టర్లు, జి.ఐ. పైపులు మరియు ఫుట్ వాల్వ్ తాకడం అత్యంత ప్రమాదకరం. ఎర్తింగ్ అనేది చాలా సులభంగా చేసుకోవచ్చు ... రైతులు, వినియోగదారులు స్వయంగా చిన్న మరియు పెద్ద కరెంట్ పనులను సొంతంగా చేసుకొని నిండు ప్రాణాలు కోల్పుతున్నారని, చాల బాధాకరమని , అర్హత కలిగిన ఎలెక్ట్రిషియన్ తో పనులు చేసుకోగలని విజ్ఞప్తి చేస్తున్నారు. విద్యుత్ కంచె ల వలన రైతులకు ప్రమాదాలు సంభవిస్తున్నాయి . కావున రైతులు అప్రమతంగా ఉండాలని , ఎవరైనా విద్యుత్ కంచెలు ఏర్పాటు చేస్తే సంబంధిత పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయాలని కోరుతున్నాము విద్యుత్ కంచె ఏర్పాటు చేయడం చట్ట రీత్యా నేరం అని ఆయా రైతులకు తెలుపగలరు. విద్యుత్ సిబ్బంది చేయదగిన పనులు అనగా, ట్రాన్స్ ఫార్మర్ల వద్ద అధికారంగా ఫ్యూజులు మార్చడం, రిపేరుచేయడం, ఎబి స్విచ్లు ఆపరేట్ చేయడం కాలిన తీగలను సరిచేయడం ప్రమాదకరం...వ్యవసాయ మోటార్లకు మరియు గృహాలలో నాణ్యత గల,అతుకులు లేని సర్వీసు వైరును మాత్రమే ఉప యోగించండి.గ్రామీణ వినియోగదారులు తమ పరిధిలోని క్షేత్ర స్థాయి విద్యుత్ సిబ్బంది లైన్మెన్, లైన్ ఇన్స్పెక్టర్, సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ సబ్ ఇంజనీర్ , సెక్షన్ ఆఫీసర్ ర్లను సంప్రదించి వారి సేవలను పొందండి..ఎటువంటి విద్యుత్ సమస్య తలెత్తిన టోల్ ఫ్రీ నెంబర్ 1912 కు సంప్రదించాలని కోరారు.

# శిదిలం అయిన ప్రకృతి వనం....

**- గడ్డిపోదలలో నిండిపోయిన వనం**
**- శిథిల వ్యవస్థకు చేరుకున్న ఇనుప గేట్లు**
**- అసాంఘీక కార్యకలాపాలకు అడ్డాగా మారిన వైనం**

అశ్వారావుపేట టౌన్ జూన్ 26 (తెలంగాణ పత్రిక)ఆహ్లాదాన్ని పంచుతూ పచ్చదనం పొదరిల్లు గా ఉండాల్సిన పల్లె ప్రకృతి వనం దట్టమైన పిచ్చి మొక్కలతో అడవి నీ తలపించేలగా మారింది.అశ్వారావుపేట మండల పరిధిలో వినాయకపురం గ్రామ సమీపంలో లో పల్లె ప్రకృతి వనం పరిస్థితి ఇది.

### గతమెంతో ఘనకీర్తి....

ఐదేళ్ల క్రితం సుమారు 1హెక్టారు విస్తీర్ణం లో ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతి వనం పలు రకాల పూల మొక్కలు వివిధ వృక్షజాతుల మొక్కలు నాటారు వాకింగ్ ట్రాక్ కూడా వేశారు. పిల్లలకు ఆహ్లాదాన్ని ఇచ్చేలా ఏర్పాటు చేశారు.

### నిర్వహణ లోపం...

ఇంతవరకూ బాగానే ఉన్నా గత కొంతకాలంగా ఆలనా పాలనా లేకపోవడంతో గడ్డి చెట్లు పెరిగిపోయాయి. పోదల్లా తయారయ్యాయి. ఈ ప్రదేశం అసాంఘిక కార్యక్రమాలకు



అడ్డాగా మారింది. చుట్టూ పెన్సింగ్ గేట్లు మొత్తం శిదిలం అయ్యిన పరిస్థితి మళ్ళీ పూర్వవైభవం రావాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## మాదకద్రవ్యాలపై నిర్మూలన పై అవగాహనా.




కోరుట్ల( తెలంగాణ పత్రిక)జూన్ 26.పి. ఎం. శ్రీ . జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల కోరుట్లలో మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమము జరిగినది. మాదకద్రవ్యాల వినియోగం వలన కలుగు అనర్ధములు చర్చించి విద్యార్థులకు అవగాహన కలిగించారు. ఇందులో భాగంగా విద్యార్థిని విద్యార్థులు యాంటీ డ్రగ్ ప్రతిజ్ఞ చేశారు. పాఠశాల గోడలపై వాల్ పెయింటింగ్ పిల్లలు వేసి పలువురిచే అభినందనలు పొందారు. తర్వాత విద్యార్థినీ విద్యార్థులు పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం పాఠశాల ప్రహారీ కమిటీ ఆధ్వర్యంలో జరిగింది. ప్రహరీ కమిటీ బాధ్యులు బచ్చువాలా గంగా మోహన్ , బి. సుమలత మరియు నూర్జహాన్ పాల్గొన్నట్లు ప్రధానోపాధ్యాయులు సి. హెచ్ . కృష్ణ మోహన్ రావు తెలిపారు.

# ట్రాక్టర్ పంచాయితీ పల్లెల భారం మోయలేం

నార్సింగి జూన్ 26 తెలంగాణ పత్రిక మెదక్ జిల్లా నార్సింగి మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో పచ్చదనానికి పరిశుభ్రతకు నిలయంగా గ్రామాలను తీర్చిదిద్దడానికి గత బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పట్లో చేపట్టిన కార్యక్రమాలు సత్ఫలితాలను ఇవ్వగా ప్రస్తుతం కాంగ్రెస్ ప్రజా పాలనలో చెత్త సేకరణ వ్యవస్థ ఏకంగా కుప్పకూలింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కావస్తున్నా గ్రామాల్లో చాలా వరకు సమస్యలు పేరుకు పోయాయి. ఇటీవల పంచాయతీ రాజ్ శాఖ ఉన్నతాధికారుల మాట తీరుతో నొచ్చుకున్న పంచాయతీ కార్యదర్శులు ఆర్థికపరమైన విధులను బహిష్కరిస్తున్నట్లు పేర్కొంటూ ట్రాక్టర్ల తాళం చెవులు మండలాభివృద్ధి అధికారులకు ఆనంద్ కు అప్పగించారు. నార్సింగి మండల పరిధిలో తొమ్మిది గ్రామ పంచాయతీలు ఉండగా ప్రతి గ్రామాన్ని సుందరంగా తీర్చిదిద్దాలనే సత్సంకల్పంతో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పల్లె ప్రగతి కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రతి గ్రామ పంచాయతీకి ఒక ట్రాక్టర్ ట్యాంకర్ ను సైతం ఏర్పాటు చేసారు.ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయకుండా ఇంటింటి నుంచి చెత్త సేకరణ జరిపి ట్రాక్టర్ ద్వారా చెత్తను సెగ్రిగేషన్ షెడ్డుకు తీసుకువెళ్లి తడి పొడి చెత్తను వేరు చేయడంతో పాటు కంపోస్టు ఎరువు తయారీకి రూపకల్పన చేసి అమలు చేసి మంచి ఫలితాలను రాబట్టింది.ప్రభుత్వ విధానంతో గ్రామాలలో చెత్త సమస్య పరిష్కారమవడం తో పాటు ఇండ్ల వద్దనే చెత్తను సేకరిస్తుండడం తో ప్రజలు రోడ్ల పై చెత్త వేసేవారు కాదు.ఇటీవల పంచాయతీ కార్యదర్శులు ఆర్థిక పరమైన విధుల నిర్వహణ తమ వల్ల కావడం లేదని వాటిని బహిష్కరిస్తున్నట్లు పేర్కొంటూ ట్రాక్టర్ల తాళం చేతులు ఎంపిడిఓ కు అందజేశారు.అప్పటి వరకు ప్రతి రోజూ లేదా రోజు తప్పించి రోజు తమ ఇళ్ల దగ్గరకు వచ్చి చెత్త సేకరణ చేసే ట్రాక్టర్ రావడం లేదని ఆయా గ్రామాల వారు వాపోతున్నారు.వానాకాలం కావడం చెత్త నిలువ ఉండడం తో రోగాలు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రజలు ఆందోళన చెందుతున్నారు. వివిధ గ్రామాలలో చెత్త సేకరణ నిలిచిపోగా వ్యవస్థ పునరుద్ధరణకు అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం.ఇదే పరిస్థితి మరో వారం పది రోజులు కొనసాగితే గ్రామాలు కంపు కొడతాయని గ్రామాల ప్రజలు రోగాల బారిన పడడం ఖాయమని ఆయా గ్రామాల వారు వాపోతున్నారు.గత ప్రభుత్వం గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు చేపట్టగా ప్రస్తుత ప్రభుత్వ హయాం లో చెత్త సేకరణ వ్యవస్థ కుప్పకూలమేంటటని పలువురు ప్రశ్నిస్తున్నారు.ఇప్పటికైనా సర్కారు సంభందిత అధికారులు వెంటనే చర్యలు చేపట్టి బిల్లులు విడుదల చేసి తిరిగి గ్రామాల్లో చెత్త సేకరణ వ్యవస్థ పునరుద్దరించాలని డిమాండ్ చేస్తున్నారు.

**అధికారుల వివరణ..**

గ్రామ పంచాయితీ లలో తగు నిధులు లేకపోవడం తో ట్రాక్టర్ల నిర్వహణ భారం అవుతుందని పంచాయితీ కార్యదర్శులు



పంచాయితీ ట్రాక్టర్ల తాళం చెవులు నాకు అప్పగించారు. మండల కేంద్రం తో పాటు పలు గ్రామాల లో చెత్త సేకరణ చేస్తున్నాం.కొన్ని గ్రామాలలో చెత్త సేకరణ నిలిచిపోయిన విషయం వాస్తవమే.చెత్త సేకరణ విషయమై గురువారం పంచాయితీ కార్యదర్శుల తో సభ నిర్వహించి తగు సూచనలు చేసాను.అన్ని గ్రామాలలో చెత్త సేకరణ వెంటనే పునరుద్ధరించాలని ఆదేశాలు జారీ చేసాను.అన్ని గ్రామాలలో చెత్త సేకరణ మొదలు పెడతాము.

## ఎస్బిఐ బ్యాంకు 70 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంలో



( తెలంగాణ పత్రిక) జూన్ 26దాశివపేటస్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియ %ాజుడీ% సదాశివపేట(06620) బ్రాంచ్.. 70 సంవత్సరాలు పూర్తి చేసుకున్నందున... రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది.ఇందులో పాలు గ్రామాల రైతులు...అలాగే సదాశివపేట %ాదీ×% కస్టమర్ లు మరియు... బ్యాంకు స్టాఫ్ మరియు బ్యాంకు మేనేజర్ : పెద్దగొళ్ళ నవీన్ కుమార్ మరియు %ాదీ× ఎ=% మేనేజర్ దుర్గ ప్రసాద్ గారు పాల్గొనటం జరిగింది

# మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణ నిర్మూలనకై.. విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కార్యక్రమం..

**- ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా సీనియర్ సివిల్ జడ్జ్ సౌజన్య, జిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్ ఐపిఎస్,**

సంగారెడ్డి కాంసెప్సీ (తెలుగు పత్రిక) జూన్ 26ఈ రోజు తేది: జూన్ 26, యాంటీ డ్రగ్ డే ను పురస్కరించుకొని, సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ఆడిటోరియం నందు జిల్లా వెల్ఫేర్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఆధ్వర్యంలో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులకు మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణ నిర్మూలనకై.. అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్, మాట్లాడుతూ.. యాంటీ డ్రగ్ డే వారోత్సవాలలో భాగంగానే కాకుండా మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణాను నియంత్రిస్తూ సంవత్సరం పొడవునా అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని, ఎస్పీ గారు అన్నారు. మాదకద్రవ్యాల దుర్వినియోగం వలన కలిగే చెడు పరిణామాలను గుర్తించాలని, గంజాయి, డ్రగ్ బారినపడి యువత జీవితాలు కోల్పోతున్నారని, అన్నారు. యువత మంచి లక్ష్యాలను పెట్టుకొని వాటిని సాకారం చేసే దిశగా అడుగులు వేయాలే కానీ డ్రగ్ బానిసలుగా మారకూడదన్నారు. యువత భవిష్యత్తుకి అవరోధంగా నిలుస్తున్నా గంజాయి, డ్రగ్ వంటి మాదకద్రవ్యాలను సమాజం నుండి సమూలంగా నిర్మూలించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు.జిల్లాలో గంజాయి, డ్రగ్స్ నిర్మూలనకు ఏర్పాటు చేసిన, ఎస్-న్యాబ్ ద్వారా సత్:ఫలితాలను అందుకోవడం జరుగుతుందని, సంవత్సరం పొడవున జిల్లా వ్యాప్తంగా స్కూల్స్ కళాశాలలో యాంటీ డ్రగ్స్ అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు.జిల్లాలో ఎక్కడైనా గంజాయి వంటి ఇతర మాదకద్రవ్యాలను విక్రయించినా, అక్రమ రవాణా చేసినా, వినియోగించినట్లు గుర్తించినట్లైతే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1908 లేదా జిల్లా ఎస్-న్యాబ్ 8712656777 నంబర్కు ఫోన్ చేసి సమాచారం అందించవలసిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చందర శేఖర్, ఎక్సైజ్ ఎస్పీ నవీన్ చంద్ర, డిఇఓ వెంకటేశ్వర్లు, డియం%ఉ%హెచ్.ఓ డా..గాయత్రి వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు సిబ్బంది, విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.







## విద్యుత్ షాక్ తో రెండు గొర్రెలు మృతి



**- బాధితులను ఆదుకోవాలంటున్న గ్రామస్తులు..**

చిగురుమామిడి,జూన్26 (తెలంగాణ పత్రిక):కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ముదిమాణిక్యం గ్రామానికి చెందిన పెద్ది నాగరాజు,పెద్ది అనిల్ అనే గొర్రెలు గురువారం మధ్యాహ్నం కురిసిన వర్షానికి విద్యుత్ ఘాతంతో మృతి చెందినట్లు బాధిత కుటుంబ సభ్యులు రోధిస్తూ తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయ పొలంలో మేస్తుండగా కరెంటు ట్రాన్స్ఫార్మర్ కొంచెం దూరంలో ఉండగానే కరెంట్ షాక్ తో మృతి చెందినట్లు తెలిపారు.దాదాపు 30వేల రూపాయల విలువ చేసేగొర్రెలను కోల్పోయామని రోదిస్తూ ఆవేదన వ్యక్తం చేశారు.బాధితులను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# ప్రభుత్వం భూమికి రక్షణ కరువాయే..?

**- ఎకరాలకు ఎకరాలు ప్రభుత్వ భూమి కబ్జాకు గురి**

**- చోద్యం చూస్తున్న అధికారులు**

**- ఆక్రమనకు గురైన ప్రభుత్వ భూమిని రెవిన్యూ అధికారులు స్వాధీన పరుచుకోవాలి**

**- భూమిని ఆక్రమించిన వారిపై తక్షణమే చట్టరిత్యా చర్యలు తీసుకోవాలి**

**- ప్రభుత్వ భూమిని పరిశీలించిన సీపీఐ, బి ఎస్ పీ పార్టీల నాయకులు**

చర్ల జూన్ 26(తెలంగాణ పత్రిక)చర్ల మండలంలో ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూముల్లో సీపీఐ, బీ ఎస్ పీ పార్టీల నాయకులు గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర నాయకులు కల్లూరి వెంకటేశ్వర్లు, బీఎస్పీ చర్ల మండల అధ్యక్షులు కొండా చరణ్ లు మాట్లాడుతూ చర్ల మండలంలో విజయ కాలనీ గ్రామంలోని అపోస్తోలిక్ చర్చి పరిసర ప్రాంతంలో ఉన్న సర్వే నెంబర్ 117 లోని 3 ఎకరాల ప్రభుత్వ భూమిని కొందరు కొన్ని పార్టీలను అడ్డం పెట్టుకొని ఆక్రమణకు పాల్పడ్డారని ఇది అత్యంత దారుణమన్నారు. పేదల పేరు చెప్పి ప్రభుత్వ భూములను ఆక్రమించి అమ్ముకోవడం ఇటీవల కాలంలో కొంతమంది పార్టీ నాయకులకు చర్లలో పరిపాటిగా మారిందని విమర్శించారు. ఎకరాలకు ఎకరాలు ప్రభుత్వ భూములను ఆక్రమిస్తుంటే ఆ ప్రభుత్వ భూములను కాపాడాల్సిన బాధ్యత ఉన్న రెవిన్యూ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం, చోద్యం చూస్తూ కాలయాపన చేయడం సరైంది కాదని అన్నారు. ఈ విధంగా వ్యవహరించడం చర్ల మండల రెవిన్యూ అధికారుల కే సాధ్యమవుతుందని విమర్శించారు. పేదల పేరు చెప్పి గుడిసెలు వేయడం అనంతరం గుట్టు సప్పుడు కాకుండా ఆ భూములను అమ్ముకోవడం చర్ల మండలంలో జరుగుతుందన్నారు. మీడియాలో, పత్రికల్లో విస్తృతంగా ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తున్నారని వార్తలు వస్తున్నప్పటికీ రెవిన్యూ అధికారులు ఎందుకు పట్టించుకోవడంలేదని ప్రశ్నించారు. నిరుపేదలకు గిరిజనులకు దక్కవలసినటువంటి ప్రభుత్వ భూమిని పార్టీల అండదండలతోటి నాయకులు కబ్జాలు చేస్తూ, సొమ్ము చేసుకుంటున్నారని అన్నారు. తక్షణమే చర్ల మండల కేంద్రంలోని విజయ కాలనీ గ్రామ పరిసర ప్రాంతంలో ఉన్న సర్వే నెంబర్ 117 లో ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూమిని రెవిన్యూ అధికారులు స్వాధీన పరచుకోవాలని, ప్రభుత్వం భూమిలో అక్రమంగా నిర్మించిన ఇళ్లను తొలగించాలని, ప్రభుత్వ భూమిని ఆక్రమించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల ప్రభుత్వ భూముల రక్షణకై ప్రభుత్వ భూములను ఆక్రమించి అమ్ముకుంటున్న వారిని శిక్షించాలని, భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ, బీఎస్పీ ఆధ్వర్యంలో ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు అడ్డగర్ల తాతాజీ, బహుజన్ సమాజ్ పార్టీ చర్ల మండలం ప్రధాన కార్యదర్శి సామల ప్రవీణ్, బీ ఎస్ పి మండల కార్యదర్శి చెన్న మోహన్, మండల ఈసీ మెంబర్ గుర్రాల విజయ్, మండల కోశాధికారి కొండ కౌశిక్ తదితరులు పాల్గొన్నారు.





## ఆమిర్ ఖాన్ 'దంగల్' చూడకుండానే నిషేధించా

భారతీయ సినీ చరిత్రలో రికార్డు స్థాయి వసూళ్లతో సంచలన విజయం సాధించిన చిత్రాల్లో ఆమిర్ ఖాన్ నటించిన 'దంగల్' ఒకటి. ఈ సినిమా మన దేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా సినీ ప్రేమికులను ఆకట్టుకున్నప్పటికీ, దాయాది దేశం పాకిస్థాన్‌లో మాత్రం విడుదలకు నోచుకోలేదు. ఈ విషయంపై పాకిస్థాన్ పంజాబ్ ప్రావిన్స్ సీనియర్ మంత్రి, మాజీ సమాచార శాఖ మంత్రి మరియం ఔరంగజేబ్ తాజాగా స్పందించారు. అప్పట్లో ఆ సినిమాను నిషేధించడం పట్ల తీవ్ర పశ్చాత్తాపాన్ని వ్యక్తం చేశారు.సినిమా చూడకుండానే నిషేధించాక పాడ్‌కాస్ట్‌లో మాట్లాడుతూ మరియం ఔరంగజేబ్ కీలక వ్యాఖ్యలు చేశారు.

## డ్రగ్ రహిత సంగారెడ్డి జిల్లా యే లక్ష్యంగా జిల్లా వ్యాప్తంగా యాంటీ డ్రగ్ డే ర్యాలీలు

**- మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణకు వ్యతిరేఖంగా నినాదాలు చేస్తూ అధిక సంఖ్యలో పాల్గొన్న విద్యార్థిని, విద్యార్థులు..**

సంగారెడ్డి కాంసెప్సీ ( తెలంగాణ పత్రిక ) జూన్ 26- యాంటీ డ్రగ్ డే ర్యాలీలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఐ.ఏ.ఎస్ - జిల్లా ప్రజలు, యువత ప్రతి ఒక్కరు భాగస్వామ్యులై భావితరాలకు డ్రగ్ రహిత సమాజాన్ని అందిద్దాం..: జిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ ఈ రోజు తేది: జూన్ 26, యాంటీ డ్రగ్ డే: మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా నిర్మూలనే లక్ష్యంగా జిల్లా కలెక్టరేట్ నుండి ఐబి కార్యాలయం వరకు నిర్వహించిన ర్యాలీలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా వివిధ విద్యాసంస్థలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులచేత ర్యాలీలు నిర్వహించి, ప్రతి ఒక్కరూ యాంటీ డ్రగ్ సోల్జర్ గా ఉండాలని ప్రతిజ్ఞ చేయించడం జరిగిందని జిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ గారు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. మాదకద్రవ్యాల దుర్వినియోగం వలన కలిగే చెడు పరిణామాలను గుర్తించాలని, గంజాయి, డ్రగ్ బారినపడి యువత అందమైన జీవితాలు కోల్పోతున్నారని, అన్నారు. యువత మంచి లక్ష్యాలను పెట్టుకొని వాటిని సాకారం చేసే దిశగా అడుగులు వేయాలే కానీ డ్రగ్ బానిసలుగా మారకూడదని అన్నారు. ఈ అవగాహన కార్యక్రమాలను కేవలం యాంటీ డ్రగ్ డే వారోత్సవాలలో భాగంగా కాకుండా సంగారెడ్డి జిల్లా డ్రగ్ ఫ్రీ జిల్లాగా మార్చేవరకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, భావితరాలకు డ్రగ్ ఫ్రీ సమాజాన్ని అందించాలని అన్నారు. జిల్లాలో ఎక్కడైనా గంజాయి వంటి ఇతర మాదు ద్రవ్యాలను విక్రయించినా, అక్రమ రవాణా చేసినా, వినియోగించినట్లు గుర్తించినట్లైతే వెంటనే జిల్లా ఎస్-న్యాబ్ 8712656777 నంబర్కు ఫోన్ చేసి సమాచారం అందించవలసిందిగా సూచించారు. ఈ ర్యాలీలో పాల్గొన్న అన్ని విద్యాసంస్థల యాజమాన్యాలకు, విద్యార్థిని, విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఐఏఎస్. గారు మాట్లాడుతూ.. సంగారెడ్డి జిల్లాను డ్రగ్ ఫ్రీ జిల్లా గా మార్చడంలో కృషి చేస్తున్న సంగారెడ్డి జిల్లా పోలీసు శాఖ, ఎక్సైజ్ శాఖలకు అభినందనలు తెలియజేశారు. ఈ రోజు యాంటీ డ్రగ్ డే సందర్భంగా ర్యాలీకి హాజరైయన వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు %అశీ^శీ ంఽఱటవ్రొ ఎవం^శీ శ్రీఱఅవ% నినాదంతో ప్రతిజ్ఞ చేస్తూ.. మీ చుట్టూ ప్రక్కల ఉన్న వారికి అవగాహన కల్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చందర శేఖర్, ఎక్సైజ్ ఎస్పీ నవీన్ చంద్ర, అదనపు ఎస్పీ ఎ. సంజీవ రావ్, డిఇఓ వెంకటేశ్వర్లు, వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు సిబ్బంది, విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యార్థిని విద్యార్థులు, పట్టణ

# నాగుల్ గావ్ పంచాయతీ పైన విచారణ వేగవంతం చేయాలి



కామారెడ్డి టౌన్ ,జూన్ 26,(తెలంగాణ పత్రిక ) కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ ఆధ్వర్యంలో గత సంవత్సరం నిర్వహించిన రికార్డుల తనిఖీల్లో బాగంగా పూర్తి రిపోర్ట్ తయారు చేసి డిసెంబర్ నెలలో 11వ తారీఖు న కామారెడ్డి జిల్లా కలెక్టర్ కి అందజేష్ చేయడం జరిగిందని కార్యం తెలిపారు పూర్తి సాక్ష్యాలతో రిపోర్ట్ తయారు ఫిర్యాదు చేసి దాదాపు 5 నెలలు గడుస్తున్నా ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం అలాగే ఈ ఫిర్యాదు పైన విచారణ నత్త నడకన సాగడంతో కౌన్సిల్ ఫర్ సిటిజెన్ రైట్స్ సౌత్ జోన్ ఇంచార్జ కరీముద్దీన్ ఆధ్వర్యంలో మంగళవారం రోజున సభ్యులు అందరూ కలిసి కలెక్టర్ గారిని కలవడం జరిగింది. వీలైనంత మటుకు ఇట్టి ఫిర్యాదు విషయంలో తొందరగా విచారణ చేపట్టి లోపాలను సరిదిద్దాలని కౌన్సిల్ ఫర్ సిటిజెన్ రైట్స్ సభ్యులు కోరారు. కలెక్టర్ తో సహా జిల్లా పంచాయతీ అధికారి ని కలిసి ఇట్టి విషయంలో త్వరగా విచారణ చేపట్టాలని కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ కామారెడ్డి శాఖ వారు కోరారు.కరీమోద్దీన్ మాట్లాడుతూ అన్ని సాక్ష్యలతో ఫిర్యాదు చేసి దాదాపు 6 నెలలు కావస్తున్న ఇంకా విచారణ దశలో ఉంది అని డి యల్ పి ఓ చెప్పడం పట్ల అసహనం వ్యక్తం చేసారు. ప్రజల కోసం పోరాడే స్వచ్ఛంద సంస్థ అన్ని సాక్ష్యలతో ఫిర్యాదు చేసిన ఇంతలా ఆలస్యం అవుతే సామాన్య జనాల పరిస్థితి ఎలా అని మీడియా ముఖంగా తెలియజేసారు. దేశానికి గ్రామలే పట్టుకొమ్మలు కానీ గ్రామ స్థాయిలోనే ఎక్కువగా అవినీతి జరుగుతుంది అని అక్కడే అవినీతిని కట్టడి చేస్తే అభివృద్ధి తొందరగా అవుతుంది అని అభిప్రాయం వ్యక్తం చేసారు. ఇట్టి ఫిర్యాదు విషయంలో ఆలస్యం చేస్తే పంచాయతీ రాజ్ కమీషనర్ కి, పంచాయతీ రాజ్ మంత్రి వర్యులకి త్వరలోనే పిర్యాదు చేస్తాం అని పత్రిక విలేకర్లకు తెలియ జేశారు.అలాగే కౌన్సిల్ ఫర్ సిటిజెన్ రైట్స్ సంస్థ అధ్యర్యంలో ఎన్నో రకాల కార్యక్రమాలు చేసాం అని అలాగే ముందుకు సాగుతాం అని మా సంస్థ ద్వారా పోరాటం చేయడానికి పెద్ద ఎత్తున సభ్యులు వస్తున్నారని కొత్తగా వచ్చిన సభ్యులకి ఐడి కార్డు లను అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో సౌత్ జోన్ ఇంచార్జ్ కరీముద్దీన్ , జిల్లా ఇన్చార్జ శ్రావణ్ కుమార్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ భాస్కరరావు, సిసిఆర్ సభ్యులు వసంత్ జాదవ్, రామకృష్ణ, సాయన్న, రాజు, బాలరాజు పాల్గొనడం జరిగింది.

# కోదాడ సహకార సంఘాన్ని సందర్శించిన టెస్కాబ్ అధికారులు.



కోదాడ బీ జూన్ 26 ( తెలంగాణ పత్రిక ) వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాలతో పాటు వాణిజ్య బ్యాంకులకు దీటుగా అన్ని రకాల రుణాలు మంజూరు చేసి సహకార సంఘాలు అభివృద్ధిలో ముందుండాలని టెస్కాబ్ అధికారులు విజయ శంకర్, సంపత్ కుమార్ లు తెలిపారు. గురువారం కోదాడ పట్టణంలో అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించి ఆదర్శంగా నిలుస్తున్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని శిక్షణలో భాగంగా ఉమ్మడి జిల్లాలో పనిచేస్తున్న పిఎసిఎస్ ఉద్యోగులతో కలిసి సందర్శించారు. అనంతరం చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు.వ్యవసాయ రుణాలు మాత్రమే కాకుండా ఎంఎస్ఎంఇ పారిశ్రామిక, గృహభివృద్ధి, వర్తకులకు అప్పులు, క్యాష్ క్రెడిట్ లు, విద్య రుణాలు, వ్యవసాయేతర అప్పులు, మల్టీపర్పస్ రుణాలు బ్యాంకు ద్వారా మంజూరు చేస్తే సంఘాలు అభివృద్ధి బాటలో నడుస్తాయని తెలిపారు. రైతులు, పాలకవర్గ సభ్యులు, సిబ్బంది అందరి సమిష్టి కృషితోనే సంఘాలు అభివృద్ధి బాటలో నడుస్తాయన్నారు. అనంతరం కోదాడ సంఘం నిర్మించిన గోదాములను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ కొండా సైదయ్య, చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ బుడిగం నరేష్, ఏజిఎం పి వెంకటేశ్వర్లు, మేనేజర్ అశోక్, ఫీల్డ్ ఆఫీసర్ రామకృష్ణ, సొసైటీ డైరెక్టర్లు గుండా పునేని ప్రభాకర్ రావు, పార్వతి, సీఈఓ మంద వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్?పార్టీకి సీడీసీ చైర్మన్? పదవికి రాజీనామా



కామారెడ్డి , జూన్ 26,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. పార్టీ సభ్యత్వానికి సదాశివనగర్ గాయత్రి షుగర్స్ షుగర్ కేన్ డెవలప్?మెంట్? కౌన్సిల్(సీడీసీ) చైర్మన్ ఇర్షాదొద్దీన్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేశాడు. ఈ మేరకు టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ , డీసీసీ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్ రావుకు లేఖ రాశారు. ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు పీఏల పెత్తనం, వారు ప్రవర్తించే తీరుతోనే రాజీనామా చేస్తున్నట్లు పేర్కొన్నాడు. గత బీఆర్ఎస్ ఎమ్మెల్యే ఎన్ని ఇబ్బందులకు గురిచేసినా ఎమ్మెల్యేగా మదన్ మోహన్ గెలుపు కోసం కష్టపడ్డానని తెలిపాడు అడుగడుగునా అవమానమే..కొంతకాలంగా పార్టీకి పూర్తి విధేయులైన వారిని అడుగడుగునా అవమానపరుస్తూ విస్మరిస్తూ, పార్టీద్రోహులకు కీలకబాధ్యతలు అప్పగించడం తనను తీవ్రంగా బాధించిందన్నారు. ఇక్కడ మొత్తం ఎమ్మెల్యే పీఏలు రాజ్యమే నడుస్తోందని ఆవేదన వ్యక్తం చేశాడు. సొంత పార్టీ నేత షబ్బీర్ అలీని ఎవరైనా కలిస్తే.. తమ దగ్గరికి రావద్దని అంటున్నారని వాపోయాడు. అంతేకాకుండా తమ వాట్సాప్ గ్రూపులో నుండి ఎవరినీ లెక్కచేయకుండా తొలగిస్తున్నారని పేర్కొన్నాడు.మత్స్యకారులకు వృత్తి నైపుణ్య పరీక్షలుఎల్లారెడ్డి నియోజకవర్గంలో కష్టపడ్డ ఏ నాయకునికి ఎలాంటి గౌరవం లేదని, ఏ కార్యక్రమం జరిగినా మండల ప్రెసిడెంట్లకు గాని వివిధ హోదాలో ఉన్న నాయకులకు గాని ఎలాంటి సమాచారం ఉండదని పేర్కొన్నాడు. వివిధ మండలాల్లో ఉన్న అధికారులకు పీఏలు ఫోన్లు చేసి ఏ నాయకుడు ఉన్న ఎలాంటి సమాచారం ఇవ్వడం లేదని ఈ కారణంగా కార్యకర్తలు నిరాశాన్నిస్ పూగల ఉన్నాయి ఎన్నో సంవత్సరాలుగా పార్టీ జెండాను మోస్తూ ఉన్న తమను గుర్తించకపోవడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు

# అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- జూన్ 26. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా, వరంగల్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జి. అంజన్ రావు , అలాగే మహబూబాబాద్ డిపి ఈ ఓ, బి. కిరణ్ ల ఆదేశాల మేరకు, గూడూరులోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, అరబిందో పాఠశాలలో మాదకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు మాదకద్రవ్యాలపై, వాటి వాడకం వల్ల జరిగే నష్టాలపై అలాగే జరిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులచే మాదకద్రవ్యాల నిరోధకంపై ప్రతిజ్ఞను చేయించారని గూడూరు ఎక్సైజ్ సి ఐ, ఎన్. బిక్షపతి తెలిపారు. ఈ కార్యక్రమం లో గూడూరు ఎక్సైజ్ సీఐ, ఎన్. బిక్షపతి, గూడూరు ఎక్సైజ్ ఎస్సై ఎస్. రాజేశ్వరి, ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు టి. శ్రీధర్ సింగ్, సిహెచ్. చిట్టిబాబు, జే. గీత, జి. అనురాధ, జి. సతీష్, ఎస్. కృష్ణ, జె. మహేందర్, అరవింద్, సిహెచ్. శ్రీనివాస్, అరబిందో పాఠశాల ప్రిన్సిపల్ పింగిలి శ్రీనివాస్, గూడూరు ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది పి. బుచ్చయ్య హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్స్ సుధాకర్, గద్దర్, భాగ్యలక్ష్మి, ప్రభుత్వ జూనియర్ కళాశాల, అరబిందో పాఠశాలల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# చత్రపతి సాహూ మహారాజ్ తోనే అంబేద్కర్ ఉన్నత చదువులు

**- భారతీయ బౌద్ధ మహా సభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్ వాంకిడి**



(తెలంగాణ పత్రిక):-చత్రపతి సాహు మహారాజ్ ప్రోత్సాహంతోనే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విదేశాల్లో ఉన్నత చదువు లు చదివా గలగారని భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్ అన్నారు.అసమానత,అస్పృశ్యత రాజ్యం ఏలుతున్న రోజుల్లోనే ఆయన రాజ్యమైన కొల్హాపూర్ సంస్థానంలో కులం కు సంబంధం లేకుండా మొట్టమొదటిసారి నిమ్న కులాలకు రిజర్వేషన్ వ్యవస్థను ఏర్పాటు చేసిన గొప్పఛత్రపతి సాహు మహారాజ్ ఆయన ఆయన అన్నారు. గురువారం వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్ లో నిర్వహించిన రాజశి ఛత్రపతి సాహు మహారాజ్ 151 జయంతి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. భారత రాచరిక రాష్ట్రమైన కొల్హాపూర్ మొదటి మహారాజుగా వెలగొందిన సాహు మహారాజ్ గొప్ప ప్రజాస్వామ్య వాదిగా, సంఘ సంస్కర్తగా మన్ననలు పొందిన యాదవ రాజు. నిమ్న కులం , మతం సంబంధం లేకుండా తన రాజ్యంలో రిజర్వేషన్లను ఏర్పాటు చేసి అణగారిన ప్రజలకు విద్యా అందించాడని ఆయన అన్నారు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విదేశీ విద్యకు సంపూర్ణ సహకారం అందించి ప్రోత్సహించారని, విదేశాల నుండి తిరిగి వచ్చిన తర్వాత తన సంస్థనంలోనే అంబేద్కర్ గారిని నియమించి ఇద్దరు కలిసి అంటరానితనం రూపుమాపడానికి అనేక కార్యక్రమాలను నిర్వహించారని అన్నారు. సాహు మహారాజ్ విప్లవాత్మకమైన ఆలోచనలు విధానం నిమ్న జాతులకు ఎంతగానో ఉపయోగం పడ్డాయని,1917 నుండి1921 సంవత్సరాల మధ్య అంబేద్కర్ తో కలిసి నిరుపేదలకై అనేక కార్యక్రమాలను నిర్వహించారని, అనంతరం1922 సంవత్సరంలో సాహు మహారాజ్ వీరమరణం పొందారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వాంకిడి మండల భారతీయ బౌద్ధమహా సభ, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు దుర్గం దుర్గాజి, కార్యదర్శి విజయ్ ఉప్రే, గౌరవ అధ్యక్షులు జై రామ్ ఉప్రే, సమతా సైనిక దళ్ జిల్లా బాధ్యులు దుర్గం సందీప్, అంబేద్కర్ యువజన సంఘం ఉప అధ్యక్షులు దుర్గం సునీల్, శ్యామ్ రావు దొండుజి దుర్గే,బౌద్ధ సమాజ అధ్యక్షులు శ్యామ్ రావు లహుజి దుర్గే, రాజేశ్వర్ ఉప్రే, నాయకులు ఒంద్రే గోపీనాథ్,విలాస్ ,దుర్గం హంసరాజ్, శ్యామ్ రావు డిలాజి దుర్గే, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రోషన్, దుర్గం పెంటు,ఉపాసకులు పాండుజి జాడే, ప్రతాప్, అరుణ్, రాజేంద్రప్రసాద్, నాగ సేన్, ఇంద్రజిత్, రమేష్, దుర్గం మనోజ్, దుర్గం చింటూ, తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల దుర్వినియోగం, నష్టాల గురించి పాఠశాల విద్యార్థులకు అవగాహన కలిగించిన ఆసిఫాబాద్ షీ టీమ్



తెలంగాణ పత్రిక (కొమురం ం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి): కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఆదేశాల మేరకు షీ టీం ఆసిఫాబాద్ సిబ్బంది డ్రగ్ అవేర్నెస్ పైన ఆసిఫాబాద్ లోని సెయింట్ మేరీ పాఠశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పలు లఘు చిత్రాలతో పిల్లలను ఆకర్షిస్తూ వాళ్లకి డ్రగ్ అవేర్నెస్ అలాగే ఎన్.డి.పి.ఎస్ ఆక్ట్ పైన అవగాహన కల్పించడం జరిగింది. ఎవరైనా మత్తు పదార్థాలు సేవించినట్లయితే వారికి పడే శిక్షల పైన చట్టాల గురించి మరియు నూతన చట్టాల గురించి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, షీ టీం సిబ్బంది స్వప్న, రజిని, దినేష్ పాల్గొన్నారు . మహిళలు, విద్యార్థినిలు ఆకతాయిల వేధింపులకు గురైతే డయల్ 100కు గానీ షీటీ మ్ నంబర్ 8712670564 కు గానీ ఫోన్ చేసి లేదా వాట్సాప్ మెస్సేజ్ ద్వారా సమాచారం ఇవ్వాలని వివరిం

# టీవీ వ్యాధి పై అవగాహన సదస్సు...



తెలంగాణ పత్రిక జూన్ 26 ఏన్కూరు ఏన్కూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టీబీ అలర్ట్ ఇండియా సారథ్యంలో డాక్టర్ మౌనిక సమక్షంలో ఎన్కూర్ మండలంలోని వైద్య సిబ్బందికి చిన్నపిల్లల్లో టీబీ వ్యాధిని ఎలా గుర్తించాలి అనే దానిపై శిక్షణ కల్పించడం జరిగింది ఈ సందర్భంగా డాక్టర్ మౌనిక మాట్లాడుతూ టీబి వ్యాధి అనేది పెద్దవాళ్లలోనే కాదు పిల్లలలో కూడా వస్తుందని పిల్లల్లో కూడా లక్షణాలను గుర్తించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి లేదా జిల్లా క్షయ నిర్మూలన కార్యాలయానికి పంపించాలని చిన్నపిల్లలలో టీబీ వ్యాధిని గుర్తించడానికి సహకారాన్ని అందిస్తున్న టీబీ అలర్ట్ ఇండియా వారికి ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో టిబి అలెర్ట్ ఇండియా జిల్లా కోఆర్డినేటర్ ప్రభాకర్ డిపిఎం వెంకట్ ,సత్తుపల్లి డివిజన్ హెచ్ ఇ వో వేనుగోపాల్ , పిహెచ్ఎన్ పుణ్యవతి , పి హెచ్ సి టీబీ నోడల్ అధికారి పద్మ, ఆశ ఫెసిలిటర్ పుష్ప రాణి ,టీబీ చికిత్స మండలంలోని పల్లె దవఖాన నర్సింగ్ ఆఫీసర్, ఏఎన్ఎమ్స్ , హెల్త్ అసిస్టెంట్ మరియు ఐసిడిస్ సూపర్వైజర్స్ , తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం గురించి ప్రజలలో అవగాహన కల్పించాలి

**- సమాచార హక్కు చట్టం జాతీయ అధ్యక్షులు, చంటి ముదిరాజ్**

**- సిద్దిపేట జిల్లా కార్యదర్శిగా మహేందర్ ఎన్నిక**




హుస్నాబాద్, జూన్ 26 (తెలంగాణ పత్రిక)సిద్దిపేట జిల్లా సమాచార హక్కుచట్ట సాధన కమిటీ కార్యదర్శిగా హుస్నాబాద్ మండలము,మీర్జాపూర్ గ్రామానికి చెందిన వేల్పుల మహేందర్ నియమించినట్లు సమాచార హక్కు చట్టం జాతీయ అధ్యక్షుడు చంటి ముదిరాజు హైదరాబాద్ లో జరిగిన రాష్ట్రస్థాయి కార్యవర్గ సమావేశంలో ప్రకటించారు.అదే సమాచార హక్కు చట్టం గురించి ప్రజలలో అవగాహన కల్పించాలని సమాచార హక్కు చట్టం గురించి ప్రతి పౌరుడికి తెలియజేయాలనీ ప్రతి పౌరుడు కోరిన సమాచారాన్ని ప్రభుత్వము 30 రోజుల్లోపు ఇవ్వాలని చెప్పారు.సిద్దిపేట జిల్లా సెక్రెటరీగా మహేందర్ మాట్లాడుతూ ప్రభుత్వ వ్యవస్థలో పారదర్శకత పెంచడం కోసం, ప్రజల్లో జవాబుదారి విధానాన్ని మెరుగుపరచడం మరియు ఇది రాజ్యాంగం కల్పించిన హక్కు దీనినీ నిరాకరించే అధికారం ప్రభుత్వ వ్యవస్థలో అధికారులకు గాని ఏ శాఖ కు కానీ లేదు అన్నారు.సమాచార హక్కు చట్టం ద్వారా ప్రజలలో అవగాహన కల్పించడం కోసం కృషి చేస్తానని తెలిపారు

# తెలంగాణ ఏసీబీ వలలో మరో అవినీతి చేప..

ప్రభుత్వ కార్యాలయాల్లో పనులు జరగాలంటే కొందరు అధికారులు లంచం ఇస్తేనే ఫైలు కదిలేలా చేస్తారనే ఆరోపణలు తరచూ వినిపిస్తూనే ఉంటాయి. తాజాగా సూర్యాపేట జిల్లాలో ఇలాంటి ఘటనే వెలుగుచూసింది. ఒక పని చేసి పెట్టడానికి ఏకంగా రూ.15,000 లంచం డిమాండ్ చేసి, ఆ తర్వాత బేరసారాలతో రూ.8,000కు తగ్గించిన పంచాయతీ కార్యదర్శిపై అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు కేసు నమోదు చేశారు. సూర్యాపేట జిల్లా పెన్పహాడ్ మండలం నాగులపాటి అన్నారం గ్రామ పంచాయతీ కార్యదర్శి అనంతుల సతీష్ కుమార్ ఏసీబీ వలకు చిక్కాడు. బొగ్గు ఉత్పత్తి చేసుకునేందుకు ఒక వ్యక్తికి గ్రామ పంచాయతీ నుంచి నిరభ్యంతర పత్రం (ఎన్ఓసీ) అవసరమైంది. ఈ ఎన్ఓసీ ఉంటేనే సూర్యాపేట జిల్లా అటవీ శాఖ నుంచి తదుపరి అనుమతులు లభిస్తాయి. ఈ క్రమంలో సదరు వ్యక్తి పంచాయతీ కార్యదర్శి సతీష్ కుమార్‌ను సంప్రదించారు.అయితే, ఎన్ఓసీ జారీ చేసేందుకు

# జూలై9న హమాలి వర్కర్స్ సార్వత్రిక సమ్మె..

### - హమాలి వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు పిల్లి రవి యాదవ్..



వీణవంక ప్రతినిధి, జూన్ 26( తెలంగాణ పత్రిక)జులై 9తేదీన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె విజయవంతం కోసం హమాలి వర్కర్స్ యూనియన్ సంపూర్ణ మద్దతు తీసుకున్నట్లు గురువారం వీణవంక మండలం చల్లూరు లో సమ్మె బుక్లెట్స్ ఆవిష్కరణ చేశారు.హమాలి వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు పిల్లి రవి యాదవ్ మాట్లాడుతూ... హమాలి వర్కర్స్ కి వెల్ఫర్ బోర్డు ఏర్పాటు చేయాలని అనేక పోరాటాలు చేస్తుంటే కేంద్ర ప్రభుత్వం పట్టించుకోలేదు.శతాబ్ద కాలంగా కార్మికవర్గం అనేక త్యాగాలు,పోరాటాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్స్ లుగా తీసుకొచ్చి వాటి అమలుకు కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తోంది.దిన్ని నిరశిస్తూ జులై 9తేదీన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె చేయాలని జాతీయ కార్మిక సంఘాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ సంఘాలు స్వతంత్ర ఫెడరేషన్లు పిలుపు ఇచ్చాయి.కోడ్స్ అమలు జరిగితే కార్మిక సంఘాల ఏర్పాటు కష్టతరం అవుతుంది.కార్మికుల సమష్టి బేరసారాల శక్తి నిర్వీర్యం చేయబడుతుంది.ఉద్యోగ భద్రత,ఉపాధి భద్రత కోల్పోతారు.కార్మిక శాఖ కూడా నిర్వీర్యం చేయబడుతుంది.అందుకని 4 లేబర్ కోడ్స్ వెంటనే రద్దు చేయాలి.కనీస వేతనం రూ 26000 ఇవ్వాలి.ఔట్ సోర్సింగ్ , ఫిక్స్డ్ టర్మ్ ఎంప్లాయిమెంట్, అప్రెంటిస్,ట్రైనులు వంటి రూపాలతో వివిధ పథకాల కింద పని చేస్తున్న కార్మికులు ఎవరిని క్యాసువలైజ్ చేయరాదు.కాంట్రాక్ట్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలి.కనీస పెన్షన్ రూ. 9000 ఇవ్వాలని,సామాజిక భద్రత కల్పించాలని కోరారు.పాత పెన్షన్ పథకాన్ని పునరుద్ధరించాలి. ఎన్పీఎస్, యుపిఎస్ విధానం రద్దు చేయాలి.బోనస్,ప్రావిడెంట్ ఫండ్ చెల్లింపు,అర్హత పై సీలింగ్ లను తొలగించాలి.గ్రాట్యుటీ మొత్తాన్ని పెంచాలి.యూనియన్ రిజిస్ట్రేషన్ 45 రోజుల్లో పూర్తి చేయాలి. విద్యుత్ సవరణ బిల్లు రద్దు చేయాలి.ప్రభుత్వ రంగ సంస్థలు రైల్వే,విమాన సేవలు,బ్యాంక్స్,ఇన్సూరెన్సు,బొగ్గు గనులు ప్రైవేటీకరణ విరమించుకోవాలి.పని హక్కు ప్రాథమిక హక్కుగా గుర్తించాలి.ఖాళీ పోస్టులను భర్తీ చేయాలి.ఉచిత విద్య వైద్యం , నీరు అందరికీ పారిశుధ్యం అందుబాటులోకి తేవాలి.అందరికీ గృహ నిర్మాణ వసతి కల్పించడం తదితర అంశాలపై ఈ సమ్మె నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలియచేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు హమాలి యూనియన్ నాయకులు గుంపుల సంపత్, ఎండి కమ్రుద్దీన్, ఏ.సదయ్య, కుమార్,సల్ మోహన్, గుంపుల సంపత్,బండ రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# లా సెట్ లో ఉత్తమ ర్యాంకర్లకు ఘన సన్మానం



### - శాలువాతో సన్మానించిన టిపిటిఎల్ఏ ప్రెసిడెంట్...

హుజురాబాద్ జూన్ 26 (తెలంగాణ పత్రిక)జమ్మికుంట బుధవారం ప్రకటించిన టీజీ లా సెట్ -2025 ఉస్మానియా యూనివర్సిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎంట్రన్స్ ఫలితాలలో జమ్మికుంట ప్రాంతానికి చెందిన గార్డియన్ స్కూల్ ప్రిన్సిపాల్ మహమ్మద్ అంకుష్, స్రవంతి కాలేజ్ లెక్చరర్ అన్నెబోయిన రాజేందర్ లు ఉత్తమ ర్యాంక్ లు సాధించినందుకు గాను గురువారం టిపిటిఎల్ఏ ప్రెసిడెంట్ ఎంఏ రహమాన్ వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రహమాన్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఉత్తమ లాయర్లుగా ఎదిగి పేద మధ్యతరగతి ప్రజలకి సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్వప్న, మమత, శ్రీవాణి, శ్రీలత, రేణుక, అనూష, మాలతి పాల్గొన్నారు.

# ఘోర రోడ్డు ప్రమాదం ఎస్సై, కానిస్టేబుల్ మృతి.





కోదాడ:జూన్26( తెలంగాణ పత్రిక) కోదాడ దుర్గాపురం స్టేజి వద్ద ఘోర రోడ్డు ప్రమాదంలో అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు ఎస్సైఅశోక్ మృతి. గురువారం గంజాయి కేసుకు సంబంధించి నిందితుల కోసం కానిస్టేబుల్ లతో కారులో హైదరాబాద్ వెళు తుండగా కోదాడ సమీపంలోని నేషనల్ హైవే దుర్గాపురం స్టేజి వద్ద తెల్లవారుజామున ఆగి ఉన్న లారీ ని కారు వెనుక నుంచి ఢీకొనడంతో ఎస్సై అశోక్, కానిస్టేబుల్ ఖైస్టన్ జీవన్ అక్కడికక్కడే మృతి చెందగా వారితోపాటు గాయాలతో ఉన్న కానిస్టేబుల్ లను స్థానిక పోలీసులు కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కానిస్టేబుల్ స్వామి, డ్రైవర్ రమేష్ ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిపారు.



# అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం







### - పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఆధ్వర్యంలో ర్యాలీ, అవగాహనా కార్యక్రమం

కరీంనగర్ టౌన్,జూన్ 26(తెలంగాణ పత్రిక) అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని (ప్రపంచ మాదకద్రవ్యాల దినోత్సవం)పురస్కరించుకుని, కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఆధ్వర్యంలో ఈరోజు 2 కిలోమీటర్ల మేర ర్యాలీని నిర్వహించారు. మాదకద్రవ్యాల వినియోగానికి వ్యతిరేకంగా ప్రజల్లో అవగాహన కల్పించడమే ఈ ర్యాలీ ముఖ్య ఉద్దేశ్యం మని,ఈ ర్యాలీని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి జెండా ఊపి ప్రారంభించగా, కలెక్టరేట్ నుండి ప్రారంభమై, ప్రతిమ మల్టీప్లెక్స్ జంక్షన్ నుండి తెలంగాణ చౌక్ మీదుగా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లోని పరేడ్ గ్రౌండ్ వద్ద ముగిసింది. ఈ ర్యాలీలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, మున్సిపల్ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా ఉన్నత అధికారులు, వివిధ కళాశాల విద్యార్థులు,ఎన్‌సిసి క్యాడెట్లు, పోలీసులు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.ర్యాలీ అనంతరం, కమిషనరేట్ కేంద్రంలోని అగ్ర కన్వెన్షన్ సెంటర్ నందు "సే నో టు డ్రగ్ - సే ఎస్ టు లైఫ్" అనే నినాదంతో ఒక అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ, ముఖ్యంగా యువత, విద్యార్థులలో మాదకద్రవ్య దుర్వినియోగానికి వ్యతిరేకంగా సందేశాన్ని వ్యాప్తి చేయడానికి, పోరాడటానికి ప్రభావవంతమైన అవగాహన కార్యక్రమాలు, ప్రజాభాగస్వామ్య కార్యకలాపాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. జూన్ 20, 2025 నుండి జూన్ 26, 2025 వరకు అవగాహన వారం నిర్వహిస్తున్నందున, కరీంనగర్ కమిషనరేట్‌లోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో అవగాహన ప్రచారం కార్యక్రమాలను చేపట్టామన్నారు.ప్రతి సంవత్సరం జూన్ 26న ప్రపంచవ్యాప్తంగా మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని జరుపుకుంటారు. రాష్ట్రాన్ని మాదకద్రవ్య రహితంగా మార్చాలనే ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా, హైదరాబాద్‌లోని టిజిఎన్ బి డైరెక్టర్ రాష్ట్రవ్యాప్తంగా పలు సూచనలు చేశారు. ఈ సంవత్సరం ప్రపంచ మాదకద్రవ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని, టి జి ఎ ఎన్ బి విద్యా శాఖ, వికలాంగులు, సీనియర్ సిటిజన్లు %c% ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల సాధికారత విభాగం తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ సహకారంతో "నషా ముక్త్ భారత్ అభియాన్ " కింద రాష్ట్రవ్యాప్త కార్యాచరణ ప్రణాళికను ప్రారంభించింది.కమీషనర్ తమ ప్రసంగంలో, విద్యార్థి దశలో వివిధ కారణాల వల్ల ఒత్తిడికి లోనై, చెడు స్నేహాల వలన మాదక ద్రవ్యాల వినియోగం వల్ల మానసికంగా మరియు శారీరకంగా తీవ్రంగా నష్టపోతారని, కొన్ని సందర్భాల్లో జీవితాలను సైతం కోల్పోతారని తెలిపారు. దీని నిర్మూలనకు విద్యార్థి దశలోనే మాదక ద్రవ్యాల దుష్పరిణామాలపై అవగాహనా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.ఈ సందర్భంగా, మాదకద్రవ్యాల అక్రమ రవాణా, దుర్వినియోగంపై జరుగుతున్న పోరాటంలో భాగస్వామ్యులై, డ్రగ్ రహిత సమాజ నిర్మాణం కోసం పాటుపడతామని పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం తో పాటు ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు, అధికారులంతా ప్రతిజ్ఞ చేసారు.ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్, అడిషనల్ డీసీపీ వెంకటరమణ, రూరల్ ఏసీపీ ఏఎస్పీ శుభం ప్రకాష్ ఐపీఎస్, డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి పర్వీన్, ఏసీపీలు వెంకటస్వామి (టౌన్), విజయ్ కుమార్ (సీసీఆర్బి), ఇన్స్పెక్టర్లు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు తీపి కబురు



తెలంగాణ పత్రికా ప్రతినిధి ఖమ్మం జిల్లా జూన్ 26: - పెండింగ్ లో ఉన్న 180.38 కోట్ల మెడికల్ రీయింబర్స్మెంట్ బిల్లులు ఒకేసారి క్లియర్. 26,519 మంది ఊరట గత ప్రభుత్వంలోని పెండింగ్ బిల్లులను సైతం క్లియర్ చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రజా ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతున్న ఉద్యోగ సంఘాలు,పెన్షనర్లు ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు ప్రభుత్వం తీపి కబురు అందించింది. ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు సంబంధించిన మెడికల్ రియంబర్స్మెంట్ పెండింగ్ బిల్లుల మొత్తం 180.38 కోట్లు నిధులను డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క మల్లు ఒకేసారి విడుదల చేశారు. తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఒకవైపు, లెక్కకు మించిన సంక్షేమ పథకాలు మరోవైపు ఉన్నప్పటికీ ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్ల మెడికల్ రీయంబర్స్మెంట్ బిల్లులకు ప్రాధాన్యత ఇస్తూ డిప్యూటీ సీఎం వాటిని క్లియర్ చేశారు. గత ప్రభుత్వం కాలం లో 04- 03- 2023 నుంచి 20-06-2025 వరకు పెండింగ్లో ఉన్న బిల్లులను క్లియర్ చేసింది. ప్రభుత్వ నిర్ణయంతో 26,519 మంది ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు ఊరట కలిగింది.

# బి ఎస్ పీ పార్టీ ఆధ్వర్యంలో ఛత్రపతి సాహు మహారాజ్ 151వ జయంతి వేడుక

### - బహుజనులకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించిన మహనీయులు సాహు



చర్ల జూన్ 26 (తెలంగాణ పత్రిక)చర్ల మండల కేంద్రంలోని బీ ఎస్ పీ పార్టీ కార్యాలయంలో మహనీయులు ఛత్రపతి సాహు మహారాజ్ 151 వ జయంతి వేడుకలు గురువారం చర్ల మండల ప్రధాన కార్యదర్శి సామల ప్రవీణ్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ చర్ల మండల అధ్యక్షులు కొండా చరణ్ పాల్గొని, సాహు మహారాజ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం కొండా చరణ్ మాట్లాడుతూ స్వరాజ్యబీజం పడకముందే రాజ్యాంగ రచన కాకముందే దేశ చరిత్రలో బలహీన వర్గాలకు అన్ని రంగాల్లో రిజర్వేషన్లు కల్పించిన మొట్టమొదటి పరిపాలకుడు కొల్హాపూర్ సంస్థాన అధిపతి మహనీయులు ఛత్రపతి సాహు మహరాజ్ అన్నారు. ఆయన 1874 జూన్ 26 రోజున జన్మించారని 20 ఏళ్లకే కొల్హాపూర్ రాజ్యాన్ని కి రాజయ్యారని, స్వతహాగా సాహు మహారాజ్ రాజవంశీయులు కాదని, ఆనంద్ భాయ్ అనే రాణి దత్తత తీసుకున్నారని, సాహు మహారాజు అసలు పేరు యశ్వంతరావని, ఆయనది కుంభీ మరాఠా కులమన్నారు. పూలే తర్వాత సామాజిక ఉద్యమాలను అత్యంత సమర్థవంతంగా నడిపిన నాయకుడు సాహు మహారాజని, దళిత బహుజనులను అగ్రవర్ణాల పెత్తనం నుండి విముక్తి చేయడానికి ఎంతో కృషి చేశాడని కొనియాడారు. కుల వివక్షత నిర్మూలన కొరకు స్వయంగా తన సంస్థానంలో దళిత బహుజనులకు 50 శాతం రిజర్వేషన్లు ఇచ్చి ఉద్యోగాలు కల్పించారని, దళితులతో హోటళ్లు పెట్టించడం, హాస్టలను ఏర్పాటు చేయడం, అనగారిన పేద విద్యార్థులకు స్కాలర్షిప్ లు ఏర్పాటు చేయడం, అనేక మంచి పనులు చేశారని కొనియాడారు. అందులో భాగంగానే మహనీయులు బాబా సాహెబ్ అంబేద్కర్ పై చదువుకు కూడా సాహు మహారాజ్ సహకరించారని అన్నారు. అలాగే బాబాసాహెబ్ అంబేద్కర్ నడిపేటువంటి మూక్ నాయక్ అనేటువంటి పత్రిక కూడా సాహు మహారాజ్ ఆర్థిక సహాయం అందించారని, సాహు మహారాజ్ జీవించినంత కాలం కుల నిర్మూలన కోసం పనిచేశారని, సమాజంలో నెలకొన్న అంటరాన్ని తొలగించే దానికి ఎంతో కృషి చేశారని, నేటికీ కుల వివక్షత సమాజంలో నెలకొని ఉందని, కాబట్టి మహత్ములు ఛత్రపతి సాహు మహారాజ్ ఆశయాలు సాధించడం అంటే కుల వివక్షత నిర్మూలనకై పనిచేయడమని దళిత బహుజనుల ఆత్మగౌరవం కోసం పనిచేయడమని సమానత్వం కోసం పనిచేయడమని అన్నారు. ఈ సందర్భంగా మహనీయులు ఛత్రపతి సాహు మహారాజ్ స్ఫూర్తితో దళిత బహుజనులు ఆత్మగౌరవంతో రాజ్యాధికార సాధనకై బీఎస్పీ ఆధ్వర్యంలో ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి చెన్నం మోహన్, పార్టీ మండల కోశాధికారి కొండా కౌశిక్, పార్టీ మండల ఈసీ మెంబర్ గుర్రాల విజయ్ కుమార్, పార్టీ చర్ల సెక్టార్ కార్యదర్శి అయినవోలు శ్రీను, చర్ల సెక్టార్ కార్యదర్శి నక్కా సాంబయ్య, బివిఎఫ్(బహుజన్ వాలంటీర్ ఫోర్స్) మండల నాయకులు ములకాల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# విలేఖరిపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

### - మంగపేట మండల ఉద్యమకారుల సంఘం

మంగపేట,జూన్, 26 (తెలంగాణ పత్రిక)తాడ్వాయి మండల కాంగ్రెస్ నేతలు చల్లగుండ శ్రీకాంత్ రెడ్డి ఆంధ్రజ్యోతి విలేకరిని ఇందిరమ్మ ఇండ్ల అవకతవకల ప్రజాభిప్రాయాన్ని తెలిపే వార్తలు పంపినందుకు భౌతిక దాడి చేసి నానా దుర్భాషలాడుతూ హత్యా ప్రయత్నం చేసిన దురదృష్ట సంఘటన తీవ్ర స్థాయిలో ఖండిస్తూ ఇట్టి చర్య పై చట్టపరమైన చర్యలు ద్వారా ఇట్టి చర్యలు పునరావృతం కాకుండా ఉండునట్లు తగు చర్యలు తీసుకోవాల్సిందిగా పత్రిక ముఖంగా తెలియజేస్తున్నాం ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం మండల, అధ్యక్షులు,గాదె శ్రీనివాస చారి, పప్పు వెంకటరెడ్డి ,చిలకమర్రి రాజేందర్, ఈదునూరి రవీందర్, గుడిసేవ నాగేశ్వరరావు చీకుర్తి సుధాకర్ కర్రి శ్రీనివాస్ మల్లికంటి శంకర్ గుండు సరోజన, కాటూరి సుగుణ ,ఎస్ డి హుస్సేన్ ,మేడ బంగారయ్య, రాంగాని నరేందర్ ,లోడింగ్ లింగయ్య, సంగటి కిరీటం, యాకూబ్ పాషా, ఎస్కే అఫ్జల్, పూజారి శ్రీనివాస్ ,చిన్న పెళ్లి వెంకన్న ,పాసికంటి యాదగిరి ,గూడా వాసుదేవ మూర్తి ,గుండు ప్రసాద్ ,గుండు మధుకర్ ,తదితరులు పాల్గొన్నారు



# ప్రజలు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**- వైద్యాధికారి సింధూరం**



కథలాపూర్ తెలంగాణ పత్రిక జూన్ 26 మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కథలాపూర్ మండల వైద్యాధికారి సింధుజ పేర్కొన్నారు గురువారం జగిత్యాల జిల్లా కథలాపూర్ మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో ప్రజలకు మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలను వివరించారు విద్యార్థులు, యువత మత్తు పదార్థాలకు అలవాటు పడకుండా తల్లిదండ్రులు జాగ్రత్త తీసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ శ్రీధర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు

# అప్పుల బాధతో యువకుడు మృతి

**- జల్సాలకు అలవాటు పడి లోన్ ఆప్స్ లో అప్పుచేసి ఇబ్బందులకు గురి..**



హుజురాబాద్ జూన్ 26 (తెలంగాణ పత్రిక)ఇల్లందకుంట మండలం శ్రీరాములపల్లి గ్రామానికి చెందిన గుత్తికొండ అఖిలేష్, తండ్రి గుత్తికొండ రాజయ్య 22స,, బీటెక్ పూర్తి చేసి ప్రస్తుతం ఇంట్లోనే ఉంటున్నాడు. తన తల్లితండ్రుల వివరాల ప్రకారం తమ కొడుకు కాలేజ్ కి సరిగా వెళ్లకుండా జల్సాలకు అలువాటుపడి గతం లో తన స్నేహితుల దగ్గర ఇష్టం వచ్చినట్లు డబ్బులు తీసుకున్నాడు. డబ్బులు తన తల్లితండ్రులే తీర్చినారు. కాగా మళ్లీ వారి మాట వినకుండా అలాగే స్నేహితుల దగ్గర డబ్బులు తీసుకోవడం, లోన్ ఆప్స్ లో కూడా డబ్బులు తీసుకున్నాడు. ఆ డబ్బులు తిరిగి చెల్లించడానికి మార్గం లేక ఇంట్లో వారిని డబ్బులు అడగలేక తీవ్ర ఒత్తిడి కి గురై తేది 26-06-2025 ఉదయం 5:00 గంటలకి ఇంట్లోని దూలానికి చీరతో ఉరివేసుకొని మరణించినాడు అని తన తండ్రి గుత్తికొండ రాజయ్య ఇల్లందకుంట పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయడం జరిగింది.

# ఉచిత టోల్గేట్ కోసం పోస్ట్ కార్డు ఉద్యమం





(తెలంగాణ పత్రిక) నేరేడుచర్ల జూన్ 26 స్థానిక చిల్లేపల్లి లోని జాతీయ రహదారి టోల్గేట్ 20 కిలోమీటర్ల పరిధిలోని గ్రామాల వాహనదారులకు ఉచిత టోల్గేట్ సౌకర్యాన్ని కల్పించాలని కోరుతూ స్థానిక ఎమ్మెల్యే తెలంగాణ భారీ నీటిపారుదల పౌరసరఫరాల శాఖ నల్లమాద ఉత్తంకుమార్ రెడ్డి విన్నపిస్తూ పోస్ట్ కార్డు ఉద్యమాన్ని నేరేడుచర్ల సామాజిక కార్యకర్తలు సుంకర సుంకర కుమార్ , యారవ సురేష్ పోస్ట్ కార్డు ద్వారా ఉద్యమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి నితిన్ గడ్కరి టోల్గేట్ల విషయంలో పార్లమెంటు సాక్షిగా 20 కిలోమీటర్ల పరిధిలోని ప్రతి వాహనదారునికి ఉచిత టోల్గేట్ సౌకర్యం కల్పిస్తున్నామని ప్రకటించారని. కొన్నిచోట్ల ఉచిత ప్రయాణానికి అనుమతులు లభించినప్పటికీ చిల్లేపల్లి టోల్గేట్ యాజమాన్యం మాత్రం దానికి నిరాకరించడంతో నేరేడుచర్ల పట్టణ మరియు మండల 20 కిలోమీటర్ల పరిధిలోని వాహనదారులతో రెండు పర్యాయాలు ధర్నాలు, రాస్తారోకోలు, విన్నపాలు సమర్పించినప్పటికీ ఎవరు పట్టించుకోవడంలేదని నేరేడుచర్ల పరిధిలోని వాహనదారులు నిత్యం ఏదో ఒక అవసరం కోసం మిర్యాలగూడ కు వెళుతూ వస్తూ ఉంటూరని , పెట్రోల్ బారానికి తోడు అదనంగా 85 రూపాయల టోల్గేట్ రుసుము చెల్లించాల్సి వస్తుందన్న ఆవేదనలో వాహనదారులు ఉన్నారని ఈ విషయాన్ని మంత్రి గారి దృష్టికి తీసుకువెళ్తే కేంద్రం దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారమయ్యేలా చూడాలన్న ఉద్దేశంతో వాహనదారుల బాధలు తెలియపరిచేందుకే పోస్ట్ కార్డు ఉద్యమాన్ని మంత్రి ఉత్తం చొరచూపి వెంటనే సమస్య పరిష్కరించేలా చర్యలు చూపాలని కోరారు.

# అవగాహన ద్వారానే టీబి నిర్మూలన





**-రాజగోపాలపేట పిహెచ్ సి హెచ్ఈఓ స్వామి**

నంగునూరు, జూన్ 26 (తెలంగాణ పత్రిక): అవగాహన ద్వారానే టిబి వ్యాధిని నివారించవచ్చని రాజగోపాల్ పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెచ్ ఇ ఓ స్వామి అన్నారు. గురువారం సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం పాలమాకుల గ్రామంలో టీబీ ముక్తి భారత్ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రెండు వారాల మించి దగ్గు ఉన్నట్లయితే టీబి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. మధుమేహం, హైపర్ టెన్షన్ పేషెంట్లకు ప్రభుత్వమే ఉచితంగా మందులు సరఫరా చేస్తుందని తెలిపారు. రెండు వారాలకు మించి దగ్గు ఉన్నట్లయితే వెంటనే స్థానిక ఆరోగ్య ఉప కేంద్రంలో వైద్య సిబ్బందిని సంప్రదించాలన్నారు. ఈ సందర్భంగా పలువురికి బిపి షుగర్ పరీక్షలు చేశారు. అనుమానిత కేసులను గుర్తించి వారికి ఎక్స్ రే, తెమడా పరీక్షల కోసం 102 వాహనంలో సిద్దిపేట జిజిహెచ్ కు తరలించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ ఓ శ్రీనివాస్, టీబి యూనిట్ సూపర్వైజర్ రాజు, హెల్త్ అసిస్టెంట్లు మహేందర్, లింగం గౌడ్, ఏఎన్ఎం జ్యోతి, ఆశ వర్కర్లు మన్నెమ్మ ,బాల్ లక్ష్మి, కవిత, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా యువత ముందుకు రావాలి



సంగారెడ్డి జూన్ 26 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి టీ. మాణిక్యం. సంగారెడ్డి లో మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా యువత ముందుకు రావాలని సంగారెడ్డి పట్టణ సిఐ రమేష్ అన్నారు. మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవం సందర్భంగా సంగారెడ్డి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో గురువారం అవగాహన సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ డ్రగ్స్ సేవించి జీవితాలు నాశనం చేసుకోదు అని తెలిపారు. డ్రగ్స్ మమ్మరని తరిమికొట్టాలంటే యువతతోటే సాధ్యమవుతుందని ఆయన తెలిపారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవం జరుపుకునే ముందు విద్యార్థులు గాని వారి యొక్క తల్లిదండ్రులు గాని అవగాహన సదస్సులో పాల్గొని డ్రస్సు రైతా దేశంగా మారాలని ఆయన సూచించారు. కొత్త మన యువకులు సిగరెట్లు గుట్కాలు పాండ్లు మసాలాలు సేవిస్తుంటారు అలాంటప్పుడు వారి జీవితాలకు నాశనం అవుతాయని ఆయన తెలిపారు. ఈ మధ్యన మహిళలు కూడా స్మోకింగ్ సేవించే విధానాలు చూసినట్టు కనిపిస్తున్నాయి కాబట్టి వారు కూడా జాగ్రత్తగా ఉండి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని యువత ముందుకు రావాలని ఆయన తెలిపారు. ప్రతి విద్యార్థి ముందడుగు వేస్తే ప్రతి ఇంట్లో అన్ని సక్రమంగా జరిగిపోయేలా ఉంటాయని ఆయన తెలిపారు.

# అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు

**- ఏసీబీ అధికారుల దాడులతో ప్రభుత్వాధికారుల గుండెల్లో గుబుల్**

**- ప్రజల నుంచి లంచాలు డిమాండ్ చేస్తున్న అక్రమార్కుల ఆట కట్టిస్తున్న ఏసీబీ**

**- పెద్దపల్లి ఆర్టీవో కార్యాలయంలో ఏసీబీ ఆకస్మిక తనిఖీలు**

**- రికార్డు లో నమోదు కాని రూ.60,450 రూపాయలు లభించినట్లు వెల్లడి**

**విచారణ అనంతరం చర్యలు**



పెద్దపల్లి ప్రతినిధి జూన్ 26 ( తెలంగాణ పత్రిక ) అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు తప్పదని ఎసిబి కరీంనగర్ డీఎస్పీ విజయ్ కుమార్ హెచ్చరించారు. గురువారం రాష్ట్రంలో జరుగుతున్న ఆకస్మిక తనిఖీలలో బాగంగా పెద్దపల్లి ఆర్టివో కార్యాలయం ను తనిఖీ చేసినట్లు ఆయన తెలిపారు. పలుమార్లు పెద్దపల్లి ఆర్టివో కార్యాలయం అధికారులు అవినీతి కి పాల్పడుతున్నారని వచ్చిన పిర్యాదు మేరకు సాధారణ తనిఖీలు చేసినట్లు చెప్పారు. ఈ తనిఖీ లో కార్యాలయం రికార్డు లో లేని రూ.60,450 లు ఏసీబీ అధికారులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ తనిఖీ లలో పెద్దపల్లి ఆర్టీఓ రంగారావు తోపాటు ఎంవిఐ లు శివ స్వప్న, మక్సుద్, ఎఎంవిఐ మధు లతోపాటు 12 మంది సిబ్బంది, ఆరుగురు ఎజెంట్ లు, ఇద్దరు డ్రైవర్ల ను అదుపులో తీసుకొని విచారణ చేస్తున్నట్లు ఏసిబి డిఎస్పి తెలిపారు. పూర్తి దర్యాప్తు అనంతరం వివరాలు వెల్లడిస్తామని ఏసిబి అధికారులు వివరించారు. ఏసిబి డిఎస్పి ఆయన వెంట ఏసిబి అధికారులు ఉన్నారు.

# తిరుమలగిరి రవాణా శాఖ కార్యాలయం పై అవినీతి నిరోధక శాఖ దాడులు








**- సోదాలు నిర్వహించిన ఏసీబీ డిఎస్పి శ్రీధర్..**

సికింద్రాబాద్/కంటోన్మెంట్ జూన్26 తెలంగాణ పత్రిక : సికింద్రాబాద్ తిరుమలగిరి రవాణా శాఖ కార్యాలయం పై అవినీతి నిరోధక శాఖ అధికారులు ఆకస్మిక సోదాలు నిర్వహించారు. గురువారం ఉదయం నుండే ఏసీబీ అధికారులు పలు బృందాలుగా విడిపోయి తిరుమలగిరి ఆర్టిఏ కార్యాలయానికి చేరుకుని ఏజెంట్లు చేస్తున్న దందాను పసిగట్టి వారిని అదుపులోకి తీసుకున్నారు. తిరుమలగిరి ఆర్టిఏ కార్యాలయం వద్ద ఏజెంట్లు ఆగడాలు రోజు రోజుకు పెరిగిపోతున్న నేపథ్యంలో ఏసిబి అధికారులు సుమోటగా తీసుకొని,ఆకస్మిక సోదాలు నిర్వహిస్తున్నట్టు అవినీతి నిరోధక శాఖ డిఎస్పి శ్రీధర్ వెల్లడించారు.ఏజెంట్ల పై ఏసీబీ అధికారులు పక్కా నిఘా ఉంచి ఏసీబీ బృందాలు ఇద్దరు జూనియర్ అసిస్టెంట్లు తో పాటు ఇరవై మంది ఏజెంట్లను అదుపులోకి తీసుకొని ప్రశ్నించారు. ఏజెంట్ల నుండి 50 పైగా ఆర్ సి బుక్స్, పలు వాహన ధ్రువీకరణ డాక్యుమెంట్లు,సెల్ ఫోన్లు, కొంత డబ్బు దొరికాయని అవినీతి నిరోధక శాఖ డీఎస్పీ శ్రీధర్ తెలిపారు..

# క్లిష్టమైన శస్త్ర చికిత్సలను చేయడంలో పెద్దపల్లి ప్రభుత్వ హాస్పత్రి ముందంజ





**- 24/ 7 ప్రజలకి సేవాలకి అందుబాటులో వైద్య బృందం**

**- ఎల్లవేళలా ప్రజలకు వారధిలా సూపరిండెంట్ కె శ్రీధర్**

**- వైద్య బృందానికి అభినందనలు తెలిపిన**

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి, ప్రతినిధి జూన్ 26 ( తెలంగాణ పత్రిక క్లిష్టమైన శస్త్ర చికిత్సలను విజయవంతంగా జిల్లా ఆసుపత్రిలో నిర్వహించినందుకు గాను వైద్య బృందాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అభినందిస్తూ గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ముత్తారం మండలానికి చెందిన నెలలు నిండిన ఒక గర్భిణీ మహిళ పురుటి నొప్పులతో మంథని ప్రభుత్వ ఆసుపత్రి కి వెళ్లడం జరిగిందని అక్కడున్న వైద్య బృందం మహిళకు ప్లేటిలెట్స్ చాలా తక్కువగా ఉన్నాయని పెద్దపల్లి మాత శిశు ఆసుపత్రికి వెళ్లాలని సూచించారు వెను వేంటేనే సదరు మహిళ జూన్ 25న రాత్రి 11.30 మాతా శిశు ఆసుపత్రి, పెద్దపల్లి లో అడ్మిట్ అయ్యారని తెలిపారు.పేషెంట్ కు రొటీన్ బ్లడ్ టెస్టు చేసినప్పుడు ప్లేటిలెట్స్ కౌంట్ చాలా తక్కువగా 58,000 వున్నాయని, ఈ ప్లేటిలెట్స్ సాధారణ కౌంట్ 1.5 లక్షల నుండి 4.5 లక్షల వరకు ఉండాలి. ఈ పేషెంట్ ను డాక్టర్ అనసూయ సమగ్రంగా పరిశీలించి ప్లేటిలెట్స్ తక్కువగా ఉండడం వల్ల కలిగే రిస్క్ ల గురుంచి కౌన్సిలింగ్ నిర్వహించి జూన్ 26న ఉదయం 7 గంటల 15 నిమిషాలకు శస్త్ర చికిత్స నిర్వహించి డెలివరీ చేశామని తల్లి, బిడ్డ ఇద్దరు సురక్షితంగా వున్నారని తెలిపారు. అనంతరం పేషెంటకు ప్లేటిలెట్స్ ఎక్కించడం జరిగిందని ఇంత క్లిష్ట మైన సర్జరీ ని విజయవంతంగా నిర్వహించిన వైద్యుల బృందం డా. అనసూయ, డా. రామం, మెడికల్ సూపరింటెండెంట్ డా. శ్రీధర్ థియేటర్ సిబ్బందిని జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. క్లిష్టమైన శస్త్ర చికిత్సలను పెద్దపల్లి మాత శిశు ఆసుపత్రిలో సమర్ధవంతంగా నిర్వహిస్తున్నారని, డెలివరీ కోసం వచ్చిన పేషెంట్ కు అడ్మిషన్ నుంచి నాణ్యమైన వైద్యం, ఆహ్లాదకరమైన వాతావరణం, కావలిసిన మందులు, అవసరమైన అన్ని రకాల పరీక్షలు, వీటితో పాటు అదనంగా టిఫ్ఫా స్కాన్ సేవలు, 2 డి ఎకో సేవలు , నవ జాత శిశు ప్రత్యేక సేవలు పెద్దపల్లి మాత శిశు ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నాయని, పెద్దపల్లి జిల్లా ప్రజలు ఈ సేవలు వినియోగించు కోగలరని కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు

# వాయవ్య బంగాళాఖాతంలో అల్పపీడనం...

వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. దీని ప్రభావంతో రాష్ట్రంలో రానున్న నాలుగు రోజుల పాటు విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) వెల్లడించింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.వాయవ్య బంగాళాఖాతం, దానిని ఆనుకుని ఉన్న ఒడిశా-పశ్చిమ బెంగాల్ తీరప్రాంతాల్లో గురువారం (జూన్ 26) అల్పపీడనం ఏర్పడినట్లు ఏపీఎస్డీఎంఏ తెలియజేసింది. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామ రాజు, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీ సత్యసాయి, వైఎస్ఆర్ కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.